

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

బుధవారం 04, నవంబర్ 2026 16 పేజీలు





జమ్మికుంట, హుజురాబాద్, ప్రభాతవార్త: ఈ అనంతకోటి విశ్వంలో యుగయుగాలుగా.. ఎక్కడైతే గోమాత సంరక్షించబడుతుందో.. అక్కడ సమస్త జీవకోటికి ప్రాణధారంగా ఆవులు మనుగుడ కొనసాగిస్తాయని, యజ్ఞ యాగాదుల వల్ల సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని నీటితో సృష్టిలోని 84లక్షల జీవరాసులకు అనేక విధాలుగా ఆహారం లభిస్తుందని, అది లభించాలంటే భూమి సారవంతం కావాలి.. అది గోమాత వల్లనే భూ సంరక్షణ జరుగుతుందని అందుకే నేటి సమకాలిన ఆధునిక సమాజంలో ఎంత ఉరుకుల, పరుగుల జీవితమైన అధ్యాత్మిక సంపదతో తులతూగాలంటే గోమాతను కాపాడుకోవల్సిన బాధ్యత మనందరిపై ఉందని ప్రముఖ ప్రవచన చక్రవర్తి శ్రీశ్రీ డాక్టర్ చాగంటి కోటేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. సోమవారం రాత్రి కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర (బొమ్మలగుడి) ఆలయ ప్రాంగణంలో అశేషంగా తరలివచ్చిన వేలాది మంది భక్తులకు అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గోమాత వైభవ కార్యక్రమం కన్నుల పండుగగా భక్తి శ్రద్ధల మధ్య వైభవోపేతంగా జరిగింది.

అధ్యాత్మిక ప్రవచన కర్త..
చాగంటి కోటేశ్వర్ రావు
గోవును పూజిస్తే.. ముక్కోటి దేవతలను ప్రసన్నం చేసుకున్నట్టే..
గోశాలలు ఏర్పాటు చేయండి..
వాటి సేవలో పునితులు కండి..
చాగంటి పిలుపు

2లో

సమస్త జీవకోటికి.. ప్రాణధారం గోవు సంరక్షణే..

పైలాన్ పంచాయితీ..
చందర్‌కు కొత్త అస్త్రం

హైడ్రామాతో బీఆర్ఎస్‌కు కొత్త ఊపు
కోరుకంటి అరెస్టుతో క్యాడర్‌లో చర్చ
కాంగ్రెస్‌కు ప్రజా సమర్థన నిరూపించుకోవాల్సిన పరిస్థితి

2లో

గోదావరిఖని, ప్రభాత వార్త: రామగుండం రాజకీయాల్లో గాంధీనగర్ సెంటర్ పైలాన్ కూల్చివేత వ్యవహారం కొత్త రాజకీయ సమీకరణాలకు వేదికగా మారుతోంది. ఒక నిర్మాణం తొలగింపుతో మొదలైన వివాదం ఇప్పుడు అధికార, ప్రతిపక్షాల మధ్య ఆధిపత్య పోరుగా రూపుదిద్దుకుంది. మంగళవారం చోటుచేసుకున్న హైడ్రామా, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రత్యక్షంగా రంగంలోకి దిగడం, అధికారులను అడ్డుకోవడం, పోలీసుల అరెస్టులతో ఈ వ్యవహారం స్థానికంగా రాజకీయ వేడిని పెంచింది. అధికారం కోల్పోయిన తర్వాత రాజకీయంగా కొంత స్తబ్దత ఎదుర్కొంటున్న బీఆర్ఎస్‌కు ఈ ఘటన గొంతెత్తే అవకాశాన్ని కల్పించగా, అధికారంలో ఉన్న కాంగ్రెస్‌కు మాత్రం తమ నిర్ణయాన్ని సమర్థించుకోవాల్సిన పరిస్థితిని తీసుకొచ్చింది.



ఖాదీ సంస్థ దుకాణాల అద్దె వ్యవహారంపై వివాదం

అద్దె దుకాణదారుడి ఆత్మహత్యాయత్నం..!..
సంస్థ ప్రతిష్టకు భంగం కలిగించే చర్యలు సహించం..!
ఖాదీ గ్రామోద్యోగ సంస్థ మెంబర్ సెక్రటరీ సాంబయ్య



16లో

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త: మెట్‌పల్లి ఖాదీ గ్రామోద్యోగ ప్రతిష్ఠాన్ సంస్థకు చెందిన దుకాణాల అద్దె వ్యవహారంపై మంగళవారం వివాదం నెలకొంది..! ఈ నేపథ్యంలో మంగళవారం సంస్థ అద్దెదారులతో నిర్వహించిన సమావేశంలో దుకాణదారుడు మ్యాడం గోవర్ధన్ ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకునేందుకు ప్రయత్నించడం కలకలం రేపింది. ఈ ఘటనను ఖాదీ గ్రామోద్యోగ ప్రతిష్ఠాన్ సంస్థ తీవ్రంగా ఖండించింది.

కొనుగోలు కేంద్రాలు ప్రారంభం..

రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు
జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష... 2026 ఖరీఫ్ ధాన్యం సేకరణకు ముందస్తు ఏర్పాట్లపై సమీక్ష



2లో

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:
రైతులకు మద్దతు ధరతో పాటు సన్నరకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందేలా కొనుగోళ్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఖరీఫ్ సీజన్ 2026 ధాన్యం కొనుగోళ్ల సన్నద్ధతపై సమీక్ష సమావేశం నిర్వహించారు. బహిరంగ మార్కెట్లో ధరలు తగ్గినప్పుడు రైతులు నష్టపోకుండా ప్రభుత్వ కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ లెక్కల ప్రకారం జిల్లాలో 4 లక్షల 69 వేల మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం, 26 వేల మెట్రిక్ టన్నుల దొడ్డురకం ధాన్యం దిగుబడి వచ్చినట్లు తెలిపారు.

పైలాన్ పంచాయితీ..

చందర్‌కు కొత్త అస్త్రం

హైడ్రామాతో బీఆర్ఎస్‌కు కొత్త ఊపు

కోరుకంటి అరెస్టుతో క్యాడర్‌లో చర్చ

కాంగ్రెస్‌కు ప్రజా సమర్థన నిరూపించుకోవాల్సిన పరిస్థితి

గోదావరిఖని, ప్రభాత వార్త: రామగుండం రాజకీయాల్లో గాంధీనగర్ సెంటర్ పైలాన్ కూల్చివేత వ్యవహారం కొత్త రాజకీయ సమీకరణాలకు వేదికగా మారుతోంది. ఒక నిర్మాణం తొలగింపుతో మొదలైన వివాదం ఇప్పుడు అధికార, ప్రతిపక్షాల మధ్య ఆధిపత్య పోరుగా రూపుదిద్దుకుంది. మంగళవారం చోటుచేసుకున్న హైడ్రామా, మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ప్రత్యక్షంగా రంగంలోకి దిగడం, అధికారులను అడ్డుకోవడం, పోలీసుల అరెస్టులతో ఈ వ్యవహారం స్థానికంగా రాజకీయ వేడిని పెంచింది. అధికారం కోల్పోయిన తర్వాత రాజకీయంగా కొంత స్తబ్దత ఎదుర్కొంటున్న బీఆర్ఎస్‌కు ఈ ఘటన గొంతెత్తే అవకాశాన్ని కల్పించగా, అధికారంలో ఉన్న కాంగ్రెస్‌కు మాత్రం తమ నిర్ణయాన్ని సమర్థించుకోవాల్సిన పరిస్థితిని తీసుకొచ్చింది.

ప్రతిపక్షానికి దొరికిన పోరాట అంశం!

గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ఏర్పాటు చేసిన పైలాన్ తొలగింపు ఆ పార్టీకి రాజకీయంగా సున్నితమైన అంశంగా మారింది. గత ప్రభుత్వ అభివృద్ధి ఆనవాళ్లను చెరిపివేసే ప్రయత్నం జరుగుతోందనే వాదనను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్‌కు ఈ ఉదంతం అవకాశం కల్పించింది. ముఖ్యంగా కోరుకంటి చందర్ స్వయంగా అర్ధరాత్రి సంఘటనా స్థలానికి చేరుకుని కూల్చివేతను అడ్డుకునేందుకు ప్రయత్నించడం పార్టీ శ్రేణుల్లో చర్చకు దారితీసింది. నాయకుడు ముందుండి పోరాడుతున్నారనే సంకేతం కార్యకర్తల్లోకి వెళ్లింది. ఇంతకాలం నిస్తేజంగా ఉన్న స్థానిక పార్టీ శ్రేణులను సమీకరించేందుకు ఈ ఘటన ఒక వేదికగా మారే అవకాశం ఉంది. అయితే ఈ స్పందన కార్యకర్తల ఉత్సాహానికే పరిమితమవుతుందా? ప్రజల్లోనూ మద్దతు పొందుతుందా? అన్నది అసలు ప్రశ్న.

అరెస్టుతో పెరిగిన రాజకీయ ప్రాధాన్యం!

కోరుకంటి చందర్ అరెస్టు ఈ వివాదానికి మరింత రాజకీయ ప్రాధాన్యం తెచ్చింది. అధికార యంత్రాంగం నిర్ణయాన్ని ప్రశ్నిస్తూ రోడ్డుపైకి వచ్చిన మాజీ ఎమ్మెల్యేగా ఆయన తన పాత్రను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేయవచ్చు. పార్టీ కోసం నాయకుడు అరెస్టుకైనా వెనుకాడలేదనే భావన కేడర్‌లో బలపడే అవకాశం ఉంది. మరోవైపు ఈ ఘటనను రాజకీయంగా అతిగా వినియోగించుకుంటున్నారనే విమర్శలు కూడా ఎదురయ్యే అవకాశం



లేకపోలేదు. నిరసనకు ప్రజల నుంచి ఎంత స్పందన లభించింది? స్థానిక సమస్యలపై బీఆర్ఎస్ ఇదే స్థాయిలో పోరాడుతోందా? అనే ప్రశ్నలకు సమాధానాలు కూడా పార్టీ రాజకీయ ప్రయాణాన్ని ప్రభావితం చేస్తాయి.

కాంగ్రెస్ ముందున్న అసలు పరీక్ష!

పైలాన్ తొలగింపును ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, ప్రజా సౌకర్యాల కల్పన కోణంలో సమర్థించుకోవడం కాంగ్రెస్‌కు కీలకం కానుంది. గాంధీనగర్ సెంటర్‌లో నిజంగా ట్రాఫిక్ ఇబ్బందులు ఉంటే వాటికి సంబంధించిన ఆధారాలను, పైలాన్ తొలగింపు అవసరాన్ని ప్రజలకు వివరించాల్సి ఉంటుంది. కూల్చివేతకు ముందు కార్పొరేషన్ తీర్మానం జరిగిందా? సంబంధిత అధికారుల అనుమతులు ఉన్నాయా? ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించారా? అనే అంశాలపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. కేవలం ప్రతిపక్ష ఆరోపణలను రాజకీయ విమర్శలతో తిప్పికొట్టడం కంటే నిర్ణయం వెనుక ఉన్న ప్రజా ప్రయోజనాన్ని నిరూపించుకోవడం అధికార పక్షానికి ముఖ్యం.

పైలాన్ నుంచి రాజకీయ పోరాటం వరకు!

ఈ వివాదం మరో కీలక అంశాన్ని తెరపైకి తెచ్చింది. గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనులు, వాటి గుర్తుల విషయంలో ప్రస్తుత ప్రభుత్వం అనుసరించాల్సిన విధానం ఏమిటన్న చర్చకు దారితీసింది. ఒకవైపు అభివృద్ధి పేరుతో నిర్మించిన ప్రతి కట్టడాన్ని కాపాడాలనే వాదన, మరోవైపు ప్రజా అవసరాలకు అనుగుణంగా మార్పులు చేయాలనే వాదన వినిపిస్తున్నాయి. ఈ రెండింటి మధ్య వాస్తవాలు, అధికారిక నిర్ణయాలే ప్రజాభిప్రాయానికి ప్రాతిపదిక కావాలి.మొత్తానికి.. పైలాన్ కూల్చివేతతో రామగుండంలో రాజకీయ అగ్గి రాజుకుంది. బీఆర్ఎస్‌కు తమ ఉనికిని చాటుకునే అంశం దొరికితే, కాంగ్రెస్‌కు పాలనా నిర్ణయాలపై ప్రజలకు వివరణ ఇచ్చుకోవాల్సిన సందర్భం ఎదురైంది. కోరుకంటి చందర్ ఈ ఉదంతాన్ని నిరంతర ప్రజా పోరాటంగా మలుస్తారా? కాంగ్రెస్ ప్రభుత్వం వివాదానికి తెరదించేందుకు పారదర్శకమైన వివరణ ఇస్తుందా? అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. పైలాన్ కూల్చివేతతో మొదలైన ఈ వివాదం ఒక నిర్మాణం చుట్టూ తిరిగే అంశంగా మిగులుతుందా? లేక రామగుండం రాజకీయాల్లో కొత్త పోరాటానికి నాంది పలుకుతుందా? అనేది రాబోయే పరిణామాలే తేల్చనున్నాయి.



311 కొనుగోలు కేంద్రాలు ప్రారంభం..

రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష... 2026 ఖరీఫ్ ధాన్యం సేకరణకు ముందస్తు ఏర్పాట్లపై సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

రైతులకు మద్దతు ధరతో పాటు సన్నరకం ధాన్యానికి క్వింటాల్‌కు రూ.500 బోనస్ అందేలా కొనుగోళ్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో ఖరీఫ్ సీజన్ 2026 ధాన్యం కొనుగోళ్ల సన్నద్ధతపై సమీక్ష సమావేశం నిర్వహించారు. బహిరంగ మార్కెట్లో ధరలు తగ్గినప్పుడు రైతులు నష్టపోకుండా ప్రభుత్వ కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయాలని సూచించారు. వ్యవసాయ శాఖ లెక్కల ప్రకారం జిల్లాలో 4 లక్షల 69 వేల మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం, 26 వేల మెట్రిక్ టన్నుల దొడ్డురకం ధాన్యం దిగుబడి వచ్చినట్లు తెలిపారు. రైతులకు ప్రకటించిన మద్దతు ధరతో పాటు సన్నరకానికి అదనపు బోనస్ అందేలా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలన్నారు. నవంబర్ రెండో వారం నుంచి ధాన్యం రాక పెరిగే అవకాశం ఉన్నందున సిబ్బంది, ఇతర అవసరమైన సదుపాయాలను ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. జిల్లాలో ప్రతిపాదించిన 311 కొనుగోలు కేంద్రాలను ఇప్పటికే ప్రారంభించామని, వాటికి సుమారు 2 లక్షల 75 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అంచనా వేస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం 1,62,500 మెట్రిక్ టన్నుల ధాన్యం నిల్వ చేయగల గోదాములు అందుబాటులో ఉన్నాయని వివరించారు. కొనుగోళ్లలో ఎలాంటి ఆటంకాలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించి రైతులకు సౌకర్యాలు కల్పించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీసీఓ శ్రీమాల, పౌర సరఫరాల జిల్లా అధికారి శ్రీనాథ్, ఆ సంస్థ మేనేజర్ శ్రీకాంత్, మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, డీఆర్డీఓ కాలిందిని, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమస్త జీవకోటికి.. ప్రాణధారం గోవు సంరక్షణే..

అధ్యాత్మిక ప్రవచన కర్త.. చాగంటి కోటేశ్వర్ రావు

గోవును పూజిస్తే.. ముక్కోటి దేవతలను ప్రసన్నం చేసుకున్నట్టే..

గోశాలలు ఏర్పాటు చేయండి.. వాటి సేవలో పునీతులు కండి..

చాగంటి పిలుపు

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:

ఈ అనంతకోటి విశ్వంలో యుగయుగాలుగా.. ఎక్కడైతే గోమాత సంరక్షించబడుతుందో.. అక్కడ సమస్త జీవకోటికి ప్రాణధారంగా ఆవులు మనుగుడ కొనసాగిస్తాయని, యజ్ఞా యాగాదుల వల్ల సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని నీటితో సృష్టిలోని 84లక్షల జీవరాసులకు అనేక విధాలుగా ఆహారం లభిస్తుందని, అది లభించాలంటే భూమి సారవంతం కావాలి.. అది గోమాత వల్లనే భూ సంరక్షణ జరుగుతుందని అందుకే నేటి సమకాలిన ఆధునిక సమాజంలో ఎంత ఉరుకుల, పరుగుల జీవితమైన అధ్యాత్మిక సంపదతో తులతూగాలంటే గోమాతను కాపాడుకోవల్సిన బాధ్యత మనందరిపై ఉందని ప్రముఖ ప్రవచన చక్రవర్తి శ్రీశ్రీ డాక్టర్ చాగంటి కోటేశ్వర్‌రావు పిలుపునిచ్చారు. సోమవారం రాత్రి కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర (బొమ్మలగుడి) ఆలయ ప్రాంగణంలో అశేషంగా తరలివచ్చిన వేలాది మంది భక్తులకు అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గోమాత వైభవ కార్యక్రమం కన్నుల పండుగగా భక్తి శ్రద్దల మధ్య వైభవోపేతంగా జరిగింది. జమ్మికుంటకు వచ్చిన చాగంటి గురుదేవులకు సేవాసమితి మహిళలు, సభ్యులు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు. రెండు గంటల పాటు జరిగిన గోమాత వైభవం.. గో పూజ విధానం, గో ధర్మవర్తిని అంశాలపైన చాగంటి కోటేశ్వర్ రావు చేసిన ప్రవచనాలు గుండు సూది నేలపై పడితే వినిపించే శబ్దాన్ని తలపించే విధంగా తరలివచ్చిన భక్తులు చక్కటి క్రమశిక్షణ అంతకుమించిన నిశ్శబ్ద వాతావరణంలో ప్రవచనాల పంరపర వినడం మేఘాలు గాలిలో సాగిపోయాయి. నాటి త్రేత యుగం నుండి నేటి కలియుగం వరకు బ్రహ్మ, విష్ణువు, మహేశ్వరులతో పాటు ముక్కోటి దేవతలు గోవు అరిపాదం దెక్కలు మొదలుకుని తోక భాగంతో సహా శరీరం లోని అన్ని అవయవాలలో ముక్కోటి దేవతమూర్తులు వారి స్థానాలను భద్రపర్చుకోవడం ఎంతగానో చాగంటి ప్రవచనాలలో భక్తులను ఈహలోక వైకుంఠంలో విహరింపజేసాయి. సృష్టిలోని సమస్త జీవరాసుల మొక్క మల, మూత్రాలు దుర్గందాన్ని



వెదజల్లుతాయని.. గోమాత మల, మూత్రాలలో సుగందద్రవ్యాల సువాసనలు వ్యాపిస్తాయన్నారు. ఆవు పంచకాలలో ఆవు పాలు, పెరుగు, నెయ్యి, ఆవు పేడ, ఆవు మూత్రం వీటిన్నంటిని నాటి నుండి నేటి వరకు పంచ గవ్యాలుగా శుభ, అశుభ కార్యక్రమాలలో వినియోగిస్తున్నామని చాగంటి కోటేశ్వర్ రావు గుర్తు చేసారు. భూమి మీద ఎక్కడైతే గోమాత పాదం, మూత్రం, పేడ నేలపై పడుతుందో.. ఆ నేల సారవంతంగా మారి జీవికోటికి బలమైన పౌష్టికాహారాన్ని అందిస్తాయని, గోమాత లేని నాడు.. పుడమి తల్లి నిస్సారమై పాడి పంటలు లేకుండా దుర్భరంగా మారి కరువు కాటకాలు ఏర్పాడుతాయన్నారు. ఆధ్యాత్మిక చింతనలో స్త్రీలు, పురుషులు, పెద్దలు, పిల్లలు నిత్యం ఉదయం లేచినప్పటి నుండి రాత్రి నిద్రపోయే వరకు ఆవును ప్రత్యేక్షంగా కళ్లతో చూసిన, పూజించిన దానికి ఆహారం పెట్టిన, చివరకు ఆవు చిత్రపటాన్ని చూసిన ముక్కోటి దేవతమూర్తులను దర్శించుకున్నంత పుణ్యము లభిస్తుందన్నారు. ఈ కలియుగంలో గోసేవా చేసుకున్న కుటుంబాలు ప్రత్యేక్షంగా, పరోక్షంగా సుఖ శాంతులతో సుభిక్షంగా భరతమాత గడ్డపై సుఖవంతమైన, ప్రశాంతమైన నిర్మలమైన జీవితాలను గడుపుతున్నారని చాగంటి భక్తులకు హితబోదచేసారు. నెలలో సాధ్యమైనంత వరకు రెండు లేక మూడు సార్లు చివరకు ఒకసారైన గోమాతను దర్శించుకుని వాటికి గ్రాసం తినిపించాలని అది మీ వంశానికి, మీ బావితరాలకు ఆశీస్సులు అందజేస్తుందన్నారు. జమ్మికుంట పట్టణంలో గత 14 సంవత్సరాలుగా అన్నపూర్ణ సేవాసమితి నిత్య అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం వారి సేవ తత్పరతకు అభినందనీయమన్నారు. గోవులను పూజించండి.. గో సంపదను రక్షించండి.. గో శాలలు ఏర్పాటు చేయండి.. గో సేవలో పునీతులు కండి అంటూ కరీంనగర్ జిల్లా ప్రజలకు చాగంటి కోటేశ్వర్ రావు పిలుపునిచ్చారు.



సేవా సమితి.. ఔనత్యం.. ఇదిగో..

జమ్మికుంట పట్టణంలోని అన్నపూర్ణ సేవా సమితిలో ఎందరో సభ్యులు ఉన్నప్పటికి గోమాత వైభవాన్ని ఈ ప్రాంత ప్రజలకు చాటిచెప్పాలన్న సంకల్పంతో 10మంది అన్నపూర్ణ సేవా సమితి సభ్యులు 6లక్షల రూపాయలు వారికి వారే వారి సొంత డబ్బు పోగు చేసుకుని ఎవరిని నయా పైస చందా ఆశించకుండా ఈ ప్రాంతంలో గో సంరక్షణ.. గో మాత వైభవాన్ని చాగంటి నోట వినిపించాలని ఖర్చు చేసుకున్న సేవా సమితి సభ్యులను ఈ కార్యక్రమానికి స్వచ్ఛందంగా నెలరోజులుగా అన్ని పనులలో సేవలందించిన అన్నిపూర్ణ సేవా సమితి సభ్యులను జమ్మికుంట పట్టణ ప్రజలు వెనోళ్ల కొనియాడుతున్నారు. ఇలాంటి అధ్యాత్మిక కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని జరపాలని పట్టణ ప్రజలు ఆశిస్తున్నారు. కార్యక్రమం అనంతరం అన్నపూర్ణ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రవచన చక్రవర్తి చాగంటి కోటేశ్వర్ రావును ఘనంగా హర్షధ్వనాల మధ్య పూమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వేద బ్రాహ్మణులు వీణవంక గూడ జగదీశ్వర్ శర్మ, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్), కౌన్సిలర్ చంద రాజు, వేద పండితులు మండలేముల కపర్తి శర్మ, మండలేముల వేణుగోపాల్ శర్మ, ఎలబాక వరప్రసాద్ శర్మ, ప్రముఖ వ్యాపారులు చంద విశ్వానాథం, బచ్చు వీరలింగం, బచ్చు భాస్కర్, ముక్క శివకుమార్, కిషన్, గందె రఘు, యాంసాని సురేష్‌లతో పాటు అన్నపూర్ణ సేవాసమితి మహిళా సభ్యులతో పాటు సుమారు ఐదు వేల మంది బక్తులు పాల్గొన్నారు. గోమాత వైభవం ప్రవచనాలు జమ్మికుంట పట్టణంతో పాటు పరిసర గ్రామాలలో అబాలాగోబాలాన్ని సృష్టించాయి.

నిబంధనలు అతిక్రమిస్తే.. రిజిస్ట్రేషన్ రద్దుకు సిఫారసు చేస్తాం.. డిఎల్‌పివో శ్రీనివాస్

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త: కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం చెల్పూర్ మేజర్ గ్రామపంచాయితీ పరిధిలోని అర్టిసీ బస్టాండ్‌కు సమీపాన ఉన్న ప్రైవేట్ భూమి 967/ఎలో 14గుంటల భూమిని గ్రామపంచాయితీ ఎలాంటి అనుమతులు లేకుండా కనీసం రహదారికి 5ఫీట్ల స్థలం వదలకుండా 8ప్లాట్లుగా విభజించి, అక్రమార్గంలో 1-2 ప్లాట్లను రిజిస్ట్రేషన్ చేసిన సంఘటనపై పత్రికలలో వచ్చిన కథనాలకు గ్రామ ఉప సర్పంచ్ నేరేళ్ల శ్రీనివాస్ గౌడ్ కరీంనగర్ జిల్లా కలెక్టర్‌కు వారం రోజుల క్రితం ప్రజావాణిలో ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం హుజూరాబాద్ సబ్ డివిజనల్ పంచాయితీ అధికారి శ్రీనివాస్, ఎంపివో రాజేందర్, గ్రామ సర్పంచ్ వంతడుపుల కస్తూరి, ఉప సర్పంచ్ నేరేళ్ల శ్రీనివాస్ గౌడ్, కార్యదర్శి బానోతు రమేష్‌లు సంబంధిత భూ యజమానిపై భూమి క్రయవిక్రయాలపై నాలుగు గంటల పాటు సమగ్ర న్యాయ విచారణ జరిపారు. బస్టాండ్‌కు 200 గజాల దూరంలో ఉన్న ఈ 14గుంటల భూమిపై రెవెన్యూ అధికారులు 2023లో వ్యవసాయ భూమి అని అమోదింపజేసి పట్టాదారు నుండి ఆయన భార్యపై రిజిస్ట్రేషన్ చేసారు. ఈ భూమి క్రయవిక్రయాలలో ఎలాంటి గ్రామపంచాయితీ అనుమతులు లేకుండా నాలా పన్ను చెల్లించకుండా ప్లాట్లుగా విభజించి హద్దులు పాతడంతో గ్రామంలో సమస్య తలెత్తితింది. గ్రామస్తుల ఫిర్యాదు మేరకు గ్రామపంచాయితీ సర్పంచ్, కార్యదర్శితో పాటు పాలకవర్గం పలువురు సభ్యులు పెన్సింగ్, హద్దులను పీకేసి పంచాయితీ కార్యాలయం ఆవరణలో పడేసారు. ఈ సంఘటనపై పత్రికలలో వచ్చిన కథనాలకు రెండు మాసాల క్రితం డిఎల్‌పివో శ్రీనివాస్, పంచాయితీలోని 1వ వార్డులో రెండు, మూడు చోట్ల పంచాయితీ రహదారులను 5-10 ఫీట్ల మేర ఆక్రమించుకుని అమ్మచూపడంతో వార్డు ప్రజలు ఫిర్యాదు చేసారు. వెంటనే స్పందించిన పంచాయితీ అధికారులు ఈ భూమిని పంచాయితీ అనుమతులు లేనిదే ఎవరు కొనరాదు.. అమ్మరాదు అని బ్యానర్ కట్టారు. ఈ ఆదేశాలను సైతం



బేఖాతరు చేస్తూ భూ యజమాని అడ్డదారిలో ఒక ప్లాట్ రిజిస్ట్రేషన్ చేసి మరో ప్లాటు రిజిస్ట్రేషన్ చేస్తున్న తరుణంలో ఫిర్యాదులు అందడంతో హుజూరాబాద్ సబ్ రిజిస్ట్రార్ మధ్యంతరంగా భూమి మోఖాపై వచ్చి విచారణ జరిపి రిజిస్ట్రేషన్‌ను నిలిపివేసారు. ఈ సంఘటన తెలుసుకున్న గ్రామపంచాయితీ పాలకవర్గం ఆ మరునాడు లిఖిత పూర్వకంగా సబ్ రిజిస్ట్రర్ కార్యాలయంలో 967/ఎ భూమిపై ఎలాంటి రిజిస్ట్రేషన్‌లు జరపొరాదని ఫిర్యాదు చేసారు. ఇంత వరకు సజావుగానే జరిగినప్పటికి అదే భూమిలో దసరా తెల్లవారి ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్దిదారునికి ఆ భూమిలో ముగ్గుపోయడం వివాదస్పదంగా మారింది. దీనిపై ఉప సర్పంచ్ కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో మంగళవారం మరో మారు డిఎల్‌పివో విచారణకు గ్రామానికి వచ్చారు. జరుగుతున్న పరిణామాలపై డిఎల్‌పివోను ప్రభాతవార్త ప్రశ్నించగా ఆయన స్పందిస్తూ నిబంధనలకు విరుద్దంగా క్రయవిక్రయాలు జరుగుతే, రిజిస్ట్రేషన్ రద్దుకు సిఫారసు చేస్తామని డిఎల్‌పివో తెలిపారు. గ్రామంలో గతంలోను ప్రస్తుతం నిర్మాణం అవుతున్న వాడలలోను కనీసం గ్రామపంచాయితీ నిబంధనలు తుంగలో తొక్కి రహదారులపై ర్యాంపులు, మెట్లు ఇష్టానుసారంగా నిర్మాణాలు జరుగుతున్న పంచాయితీ పాలకవర్గం స్పందించకపోవడంతో గ్రామంలో ప్రజలు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

నేరాలు-దారుణాలు



గుర్తు తెలియని యువకుడి మృతదేహం లభ్యం

హుజూరాబాద్ టౌన్, ప్రభాత వార్త:

హుజూరాబాద్ మండల పరిధిలోని సింగాపూర్ శివారులో గల నేషనల్ హైవే 563 సమీపంలోని ఓ వ్యవసాయ బావిలో గుర్తు తెలియని యువ కుడి మృతదేహం లభ్యమవడం స్థానికంగా కలకలం రేపింది. బావిలో మృతదేహం తేలియాడుతుండటాన్ని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు, అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది జేసీబీ సహాయంతో సహాయక చర్యలు చేపట్టి మృతదేహాన్ని బావి నుండి వెలికితీశారు. మృతుడు బ్లూ షర్ట్, జీన్స్ ప్యాంట్ ధరించి ఉండగా, ఆయన మెడలో బాబా తాయెత్తు ఉన్నట్లు అధికారులు గుర్తిం చారు. అయితే స్థానికులు ఎవరూ అతడిని గుర్తుపట్టకపోవడంతో.. మృతు డు ఇతర ప్రాంతాలకు, ఇతర రాష్ట్రాలకు చెందిన వ్యక్తి అయి ఉండవచ్చని భావిస్తున్నారు. మృతుడి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. అనంతరం పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం స్థానిక హుజు రాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి మార్చురీకి తరలించారు. ఈ సహాయ క చర్యల్లో ఫైర్ ఏఎల్ఎఫ్ తిరుపతి, ఫైర్ ఫైటర్ కె. వెంకటేష్, సిబ్బంది ఎం. అశోక్, పి. తిరుపతి తదితరులు పాల్గొన్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించారు.

మాజీ సర్పంచ్ తండ్రికి ఘన నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి

ఓదెల,ప్రభాతవార్త:

ఓదెల మండలంలోని గుంపుల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఉప్పుల సంపత్ కుమార్ తండ్రి ఉప్పుల మల్లేశం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పెద్దపల్లి మాజీ శాసనసభ్యులు దాసరి మనోహర్ రెడ్డి గుంపుల గ్రామానికి చేరుకుని మల్లేశం పార్థివదేహంపై పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మల్లేశం కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆయన కుమారుడు సంపత్ కుమార్‌కు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల యువజన అధ్యక్షుడు మ్యాదగోని శ్రీకాంత్ గౌడ్, గట్టు శ్రీనివాస్, గ్రామ అధ్యక్షుడు గంధం శ్రీనివాస్, గ్రామ యువజన అధ్యక్షుడు తాళ్లపల్లి ప్రశాంత్ గౌడ్, రాజుల కిషన్, కంకణాల మధుసూదన్ రెడ్డి, రాసాల అశోక్, అంబాల కళ్యాణ్, ఇట్టెం శ్రీనివాస్, పండ్రాజుల సదానందం, తిప్పరపు శ్రీనివాస్, కొసన సదయ్య, ఆగయ్య, గణేష్, సంపత్, బుచ్చయ్య, సదయ్య, అనిల్, నరేష్, ఉప్పుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



అయ్యప్ప గురుస్వామి.. సురేష్ ఔదార్యం..

200మంది స్వాముల బిక్షకు.. 5లక్షలతో భోజన బల్లల వితరణ.. సర్వత్ర హర్షం..

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త: ఆస్తులు.. అంతస్తులు.. ఎన్ని ఉన్న కలియుగంలో దానగుణంలేని ఆ జీవి వ్యర్థ పదార్థంతో సమానం అంటారు పెద్దలు. అలాంటిది చిన్ననాటి నుండి చిరువ్యాపారాలే ఆయన ఉపాదిగా ఎంచుకుని అంచెలంచెలుగా ఎదిగిన జమ్మికుంటకు చెందిన మామిడాల సురేష్ గురుస్వామి గత 20 సంవత్సరాలుగా వరంగల్ పట్టణంలో రైస్ ఇండస్ట్రీలో రాణిస్తూ ప్రతియేట జమ్మికుంట పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంతో పాటు పలు ఆలయాలకు తనకు తోచినంతగా ఆర్థిక సహాకారం అందిస్తున్నారు. ఇప్పటికి 20సార్లకు పైగా అయ్యప్ప మాల ధరించిన మామిడాల సురేష్ గురుస్వామి జమ్మికుంట పట్టణంలోని శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయంలో గత 28 సంవత్సరాలుగా మండలకాలం పాటు మహా అన్నదాన కార్యక్రమాలు జరుగుతున్నాయి. స్వాములు నేలపై కూర్చొని భోజనం చేయడంలో వయస్సు మీరిన వారు పడుతున్న అవస్థలు చూసి చలించిపోయిన సురేష్ గురుస్వామి 5లక్షల రూపాయల ఖర్చుతో హైద్రాబాద్ నగరంలో ఏకకాలంలో 200 మంది స్వాములు భిక్ష (భోజనం) చేయడానికి డైనింగ్ టేబుల్స్ (భోజన బల్లలు), కుర్చీలు కొనుగోలు చేసి మంగళవారం జమ్మికుంట అయ్యప్ప స్వామి ఆలయంలోను, పట్టణంలోని పద్మశాలి వీధిలో ఉన్న శ్రీ అభయాంజనేయస్వామి ఆలయంలో మరో 30 మంది కూర్చునే భోజన బల్లలను ఆయన వితరణ చేసారు. ఈ భోజన బల్లలను ఆలయ కమిటీ అధ్యక్షులు సిరిమల్లె జయేందర్ గురుస్వామి, ఆంజనేయాస్వామి ఆలయం పూజరి డింగరి హరికృష్ణమాచార్యులకు అందజేసారు. ఈ సందర్భంగా జయేందర్ గురుస్వామి మాట్లాడుతూ సురేష్ స్వామి తాను ఆలయ నిర్మాణం నుండి మొదలుకుని నేటి వరకు ఎవరు ఆశించకుండానే



ఆలయం అభివృద్ది కోసం ఆయన హితోదికంగా చేస్తున్న సహాకారం అభినందనీయమన్నారు. ఈ సంవత్సరం ఆలయంలో మండలపూజ మహోత్సవాలు ఈ నెల 16వ తేదిన ప్రారంభమై డిసెంబర్ 26వ తేది వరకు కొనసాగుతాయని దీనితో పాటు ఆలయంలో మహాఅన్నదాన కార్యక్రమాలు 2027 జనవరి 1వరకు నిర్వహించనున్నట్లు జయేందర్ గురుస్వామి వెల్లడించారు. జమ్మికుంట అయ్యప్ప ఆలయంలో చేపట్టనున్న అభివృద్ది కార్యక్రమాలకు సంవత్సరం పొడవున జరుగుతున్న విశేష పూజలకు నిత్య దీప, దూప నైవేద్యాలకు భక్తులు మరింత ముందుకు వచ్చి సహాకారం అందించాలని జయేందర్ గురుస్వామి దాతలకు విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప గురుస్వాములు సామాల ప్రతాప్ రెడ్డి, ఓలాల్ల జగదీశ్వర్, ఎదులాపూరం అశోక్‌లతో పాటు పలువురు స్వాములు పాల్గొన్నారు.

ఈత కొట్టేందుకు బావిలోకి దిగి యువకుడు మృతి

వివాహ ప్రయత్నాలు జరుగుతున్న వేళ విషాదం..

కుటుంబంలో తీరని శోకం

గొల్లపల్లి, నవంబర్ 3 (ప్రభాతవార్త): ఈత కొట్టేందుకు వ్యవసాయ బావిలోకి దిగిన యువకుడు ప్రమాదవశాత్తు మృతి చెందిన విషాద ఘటన గొల్లపల్లి మండలం రాఘవపట్నం గ్రామంలో చోటుచేసుకుంది. చేతికి అందివచ్చిన కుమారుడు అర్ధాంతరంగా మృత్యువాత పడటంతో ఆ కుటుంబంలో తీరని విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన ఆడెపు మధు (28) ఉపాధి నిమిత్తం విదేశాలకు వెళ్లి, నెల రోజుల క్రితమే సెలవుపై స్వగ్రామా నికి తిరిగి వచ్చాడు. ఈ క్రమంలో కుటుంబ సభ్యులు ఇటీవల మధుకు వివాహ సంబంధాలు



చూస్తున్నారు. ప్రతిరోజూ వాకింగ్‌కు వెళ్లే అలవాటున్న మధు మంగళవారం ఉదయం కూడా ఎప్పటిలాగే వాకింగ్‌కు బయలుదేరాడు. మార్గమధ్యంలో గంగదేవిపల్లి శివారులోని ఓ వ్యవసాయ బావి కనిపించడంతో ఈత కొట్టేందుకు అందు లోకి దిగాడు. ఈత కొడుతున్న సమయంలో బావిలోని బండరాళ్లకు తల, మోకాళ్లు బలంగా తగలడంతో తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర రక్తస్రావం కావడంతో పాటు ఊపిరాడక బావిలోనే మునిగి మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.మధు తల్లిదండ్రు లకు ముగ్గురు కుమారులు కాగా, మధు పెద్ద కుమారుడు. మిగిలిన ఇద్దరు కుమారులు విదేశాల్లో ఉంటున్నారు. వివాహం చేసి ఓ ఇంటివాడిని చేయాలనుకున్న తల్లిదం డ్రులకు, పెద్ద కుమారుడి మృతితో తీరని వేదన మిగి లింది. కళ్లముందే కుమారుడు విగతజీవిగా మారడం తో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపి స్తున్నారు. ఈ ఘటనతో రాఘవపట్నం గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుడి తండ్రి భూమయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎం. కృష్ణసాగర్‌రెడ్డి తెలిపారు.

మహా పాదయాత్రలో సురభి నవీన్

కోరుట్ల, ప్రభాతవార్త :



ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ లో బిజెపి ఆధ్వర్యంలో తలపెట్టిన మహా పాదయాత్రలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సురభి నవీన్ పాల్గొన్నారు. బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి సునీల్ బన్సల్, తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచందర్ రావు, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, తెలంగాణ శాసన సభ పక్ష నేత నిర్మల్ శాసన సభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డిలతో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోరుట్ల నియోజకవర్గ నాయకులు సురభి నవీన్ కుమార్ కలిసి నడిచారు. ఈ కార్యక్రమంలో బిజెపి కౌన్సిలర్లు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

ఎమ్మెల్యే సంజయ్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ పై కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని కొలువలు బీఆర్ఎస్ నాయకులు అన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఇటీవల కృష్ణారావు ప్రభుత్వ ఆసుపత్రి సందర్శించి ఎమ్మెల్యే సంజయ్ పై చేసిన వాక్యాలు సరి కాదన్నారు. కోరుట్ల నియోజకవర్గ ప్రజలకు ఉపయోగపడే పనిచేయాలని, ఎమ్మెల్యే సంజయ్ పై మరోసారి వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఎమ్మెల్యే సంజయ్ కృషితోనే ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సదుపాయాలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు చీటి వెంకట్రావు, దారిశెట్టి రాజేష్, పొట్ట సురేందర్, వాసిం, ఫహీం, మోసిన్ మహేష్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

తహశీల్దార్‌కు వినతిపత్రం అందించిన కండ్లపల్లి మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు

జగిత్యాల్,రూరల్ ప్రభాతవార్త:

మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు,ఉద్యోగుల సుదీర్ఘకాల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మోడల్ స్కూల్స్ జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపు మేరకు జగిత్యాల మండలం రూరల్ కండ్లపల్లి మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు జగిత్యాల్ రూరల్ తహశీల్దార్ షాదాబ్ హకీమ్ కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ, తమ న్యాయమైన సమస్యలను 15 రోజుల్లోగా పరిష్కరించాలని గత నెల 8వ తేదీన ప్రభుత్వానికి నోటీసు ఇచ్చినట్లు తెలిపారు. గడువు ముగిసినప్పటికీ ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతోనే జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో దశలవారీ నిరసన కార్యక్రమాలు చేపట్టాల్సి వచ్చిందని పేర్కొన్నారు.ముఖ్యంగా 010 ఖాతా ద్వారా నేరుగా వేతనాలు చెల్లించాలని,సీపీఎస్ మ్యాచింగ్ గ్రాంట్,కరువు భత్యం బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. టీజీటీ ఉపాధ్యాయులకు భావనాత్మక సర్వీస్, పీజీటీలకు జూనియర్ లెక్చరర్ కేడర్ వర్తింపజేయడంతో పాటు హిందీ పీజీటీ పోస్టులను మంజూరు చేయాలని కోరారు.జీవో 317ను అమలు చేసి పదోన్నతులు కల్పించాలని, ఉద్యోగులకు ఉద్యోగుల ఆరోగ్య పథకం వర్తింపజేయాలని స్పష్టం చేశారు.వీటితో పాటు ఖాళీ పోస్టులను క్రమబద్ధమైన ప్రకటన ద్వారా భర్తీ చేయాలని,బయటి ఒప్పంద సిబ్బంది సమస్యలను పరిష్కరించి,గంటల ప్రాతిపదికన పనిచేసే ఉపాధ్యాయులకు కనీస వేతనం అందించాలని విజ్ఞప్తి చేశారు.ప్రభుత్వం స్పందించి సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఆందోళనలను మరిన్ని రూపాల్లో తీవ్రతరం చేస్తామని ఉపాధ్యాయులు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కండ్లపల్లి మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు,జాయింట్ యాక్షన్ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

మున్సిపల్ కౌన్సిలర్‌ను పరామర్శించిన కృష్ణారావు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణ మున్సిపల్ 20వ వార్డు కౌన్సిలర్ చిట్యాల లక్ష్మీ నారాయణ ఇటీవల అనారోగ్యానికి గురై చికిత్స పొందగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు లక్ష్మీనారాయణ స్వగృహంలో పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు అనంతరం 21వ వార్డుకు చెందిన బాలుడు కుక్కకాటుతో ప్రభుత్వాసుపత్రిలో చేరగా ఆసుపత్రిని సందర్శించి బాలుని కుటుంబాన్ని పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని సిబ్బందిని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, కౌన్సిలర్లు రిజ్వాన్, మండల కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ అధ్యక్షుడు మరిపెల్లి జనార్ధన్, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

మండల స్థాయి సిడబ్ల్యూఎస్ఎన్ క్రీడా పోటీల్లో బహుమతుల ప్రదానం

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండలంలోని పాఠశాలల్లో ప్రత్యేక అవసరాలు కలిగిన చిల్డ్రన్ విత్ స్పెషల్ నీడ్స్ కోసం మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహించి, విజేతలకు బహుమతుల ప్రధానం మంగళవారం చేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ లక్ష్మీనరసయ్య మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, క్రీడాస్ఫూర్తి, సమానత్వ భావన పెంపొందించడంతో పాటు వారి సమగ్ర అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. క్రీడల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో మానసిక ఉల్లాసం, పట్టుదల, ఆత్మస్థైర్యం పెరుగుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ హమీద్, ఫిజియోథెరపిస్ట్ ప్రశాంత్, రామేశ్వరి, శీలత, చంద్రశేఖర్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సూరంపేట శివారులో చైన్ స్నాచింగ్

మహిళ మెడలో నుంచి రెండున్నర తులాల బంగారు పుస్తెలతాడు అపహరణ

కొడిమ్యాల, ప్రభాతవార్త : వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్తున్న మహిళను లక్ష్యంగా చేసుకున్న గుర్తుతెలియని దుండగులు ఆమె మెడలోని బంగారు పుస్తెలతాడును బలవంతంగా లాక్కొని పరారైన ఘటన జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే కొడిమ్యాల మండలం గంగారం తండాకు చెందిన అజ్మీర దూరి (50), వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. మంగళవారం ఉదయం సుమారు 9 గంటల సమయంలో సూరంపేట గ్రామ శివారులోని ఐకేపీ కొనుగోలు కేంద్రంలో వడ్లు ఆరబెట్టేందుకు రోడ్డు మార్గంలో నడుచుకుంటూ వెళ్తోంది. ఈ క్రమంలో మోటార్ సైకిల్‌పై వచ్చిన ముగ్గురు గుర్తుతెలియని వ్యక్తులు ఆమె మెడలో ఉన్న సుమారు రెండున్నర తులాల బంగారు పుస్తెలతాడును ఒక్కసారిగా బలవంతంగా లాక్కొని అదే బైక్‌పై వేగంగా అక్కడి నుంచి పరారయ్యారు. ఊహించని ఘటనతో బాధిత మహిళ భయాందోళనకు గురైంది. అనంతరం పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు కొడిమ్యాల ఎస్ఐ నరేష్ కుమార్ వెల్లడించారు. దుండగులను గుర్తించేందుకు పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.



గిరిజన రైతులకు పెరటి కోళ్ల పెంపకం, ఇంటి వద్ద దాణా తయారీపై శిక్షణ

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :



పట్టణంలోని పి.వి. నరసింహారావు తెలంగాణ పశు వైద్య విశ్వవిద్యాలయం, పశు వైద్య కళాశాలలో ఐసిఏఆర్ గిరిజన ఉప ప్రణాళిక కింద పెరటి కోళ్ల పెంపకం, ఇంటి వద్దనే దాణా తయారీపై ఒకరోజు ఉచిత శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణలో భాగంగా మన ప్రాంతానికి అనువైన కోళ్ల జాతులు, వాటి లభ్యత, పెంపకం పద్ధతులు, టీకాల నిర్వహణ, ఆరోగ్య సంరక్షణ, కోడిపిల్లల బ్రూడింగ్, స్థానికంగా లభించే ముడి పదార్థాలతో తక్కువ ఖర్చుతో దాణా తయారీ, అజొల్లాను కోళ్ల దాణాగా వినియోగించే విధానం, కోళ్ల ఉత్పత్తుల మార్కెటింగ్ వంటి అంశాలపై రైతులకు ఆచరణాత్మక అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్‌ఛార్జ్ అసోసియేట్ డీన్ డా. వెంకట రమణ, డా. జె. రాజు, డా. సుధీర్ బాబు, అధ్యాపకులు డా. శిరీష, డా. కీర్తన, డా. శ్రీనివాస్, డా. సౌమ్య, డా. శశాంక్, డా. దివ్య, డా. వెంకటేష్, 46 మంది ఎస్టి రైతులు పాల్గొన్నారు.

వీధి కుక్కల దాడిలో బాలునికి తీవ్ర గాయాలు

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :





కోరుట్ల పట్టణంలోని 21వ వార్డులో ఓ బాలునిపై వీధి కుక్క దాడి చేయడంతో తీవ్ర గాయాలయ్యాయి. వివరాల ప్రకారం 21వ వార్డుకు చెందిన 6 సంవత్సరాల బాలుడు శ్రీవేష్ ఆడుకునేందుకు బయటకు వచ్చారు. ఈ క్రమంలో ఒక కుక్క బాలునిపై దాడి చేయడంతో తీవ్రగాయా లయ్యాయి. గమనించిన స్థానికులు కుక్కను దూరంగా కొట్టి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.వీధికుక్కల నియంత్రణకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, నిబంధనలకు అనుగుణంగా చర్యలు చేపట్టాలన్నారు. కుక్కల బెడదకు శాశ్వత పరిష్కారం చూపించి, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

డాక్టర్ ఎల్. మణికంఠ ఘనంగా జన్మదిన వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ గ తనయుడు డాక్టర్ ఎల్ మణికంఠ జన్మదిన వేడుకలు మంగళవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. డా. మణికంఠ జన్మదినాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని వాల్మీకి ఆవాసంలో విద్యార్థులకు ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆవాసంలోని విద్యార్థులకు ఒక్కరోజు భోజనం ఖర్చు అందజేసి వారికి స్వీట్లు మరియు పండ్లను పంపిణీ చేశారు. మానవతా దృక్పథంతో విద్యార్థుల మధ్య ఈ వేడుకలు జరపడం పట్ల వాల్మీకి ఆవాస నిర్వాహకులు బి ఆర్ ఎస్ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ కౌన్సిలర్లు కోరుకంటి రాము,తోట హరీష్ నాయకులు అజ్జర్ మహమ్మద్ ఖాన్,పులి మల్లేశం గౌడ్,వసీం మహమ్మద్ అలీ,గాజుల శ్రీనివాస్,గుండేటి మారుతి తదితరులు పాల్గొన్నారు.

పైలాన్ కూల్చివేతతో రాజుకున్న రాజకీయ రగడ!

అభివృద్ధి గుర్తుల తొలగింపుపై బీఆర్ఎస్ ఆగ్రహం
కౌన్సిల్ తీర్మానం లేకుండానే చర్యలు చేపట్టారంటూ ఆరోపణ
ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసమేనంటున్న మున్సిపల్ అధికారులు
గాంధీనగర్ సెంటర్‌లో ఉద్రిక్తత.. రంగంలోకి పోలీసులు





గోదావరిఖని, ప్రభాతవార్త: రామగుండం నగర రాజకీయాల్లో గాంధీనగర్ సెంటర్‌లోని పైలాన్ కూల్చివేత కొత్త వివాదానికి తెరలేపింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ చేతుల మీదుగా ప్రారంభించిన అభివృద్ధి పనులకు గుర్తుగా నిర్మించిన పైలాన్‌ను అర్ధరాత్రి వేళ తొలగించడం రాజకీయంగా దుమారం రేపింది. ఇది కేవలం ఒక నిర్మాణం తొలగింపు మాత్రమేనా? లేక గత ప్రభుత్వ హయాంలో చేపట్టిన అభివృద్ధి పనుల ఆనవాళ్లను చెరిపేసే ప్రయత్నమా? అన్న చర్చ స్థానికంగా మొదలైంది.పైలాన్ తొలగింపు విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. మున్సిపల్ కౌన్సిల్‌లో అధికారిక తీర్మానం చేయకుండా, సభ్యుల ఆమోదం పొందకుండా అధికారులు ఏకపక్షంగా నిర్ణయం తీసుకున్నారని ఆరోపించారు. ప్రజాప్రతినిధుల అభిప్రాయాలకు విలువ ఇవ్వకుండా రాత్రికి రాత్రే నిర్మాణాన్ని కూల్చివేయడం ఏమిటని ప్రశ్నించారు.

జేసీబీల ముందు బైఠాయింపు

అర్ధరాత్రి సమయంలో మున్సిపల్ సిబ్బంది పొక్లెయిన్, జేసీబీలతో పైలాన్ తొలగింపునకు చేరుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ నేతృత్వంలో బీఆర్ఎస్ నాయకులు అక్కడికి చేరుకుని యంత్రాల ముందు బైఠాయించారు. కూల్చివేతను నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. దీంతో గాంధీనగర్ సెంటర్ వద్ద కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి.పరిస్థితి అదుపు తప్పకుండా పోలీసులు భారీగా మోహరించారు. గోదావరిఖని టూటౌన్ పరిసరాల్లోనూ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఒక నిర్మాణం తొలగింపు వ్యవహారం రాజకీయ నిరసనకు, పోలీసుల పహారాకు దారితీయడం చర్చనీయాంశమైంది.

అధికారుల వాదన ఏమిటి?

మరోవైపు మున్సిపల్ అధికారులు మాత్రం ప్రజా ప్రయోజనాల కోణంలోనే ఈ చర్యలు చేపట్టినట్లు చెబుతున్నారు. గాంధీనగర్ సెంటర్‌లో ట్రాఫిక్ సమస్యలు, వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా నిబంధనల ప్రకారం తొలగింపు చేపట్టినట్లు వారి వివరణగా తెలుస్తోంది. అయితే ఈ చర్యకు సంబంధించి అధికారిక ఉత్తర్వులు, కౌన్సిల్ తీర్మానం, తొలగింపునకు సంబంధించిన సాంకేతిక నివేదికలు బహిర్గతం కావాల్సి ఉంది.

రాజకీయ కక్షా.. ప్రజా ప్రయోజనమా?

ఈ వ్యవహారంలో అసలు ప్రశ్న పైలాన్‌ను తొలగించాల్సిన అవసరం ఎంతవరకు ఉందన్నదే. ట్రాఫిక్ సమస్య పరిష్కారమే లక్ష్యమైతే, ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించారా? తొలగింపునకు ముందు ప్రజాప్రతినిధులతో చర్చించారా? కౌన్సిల్ ఆమోదం అవసరమా? అనే అంశాలపై స్పష్టత రావాల్సి ఉంది.గత ప్రభుత్వాలు నిర్మించిన ప్రతి కట్టడాన్ని రాజకీయ దృష్టితో చూడటం ఎంతవరకు సమంజసమో, ప్రజలకు ఇబ్బందులు కలిగించే నిర్మాణాలను రాజకీయ కారణాలతో కాపాడటం కూడా అంతే ప్రశ్నార్థకమే. ప్రజాధనంతో నిర్మించిన ఆస్తుల విషయంలో రాజకీయాలకు అతీతంగా నిర్ణయాలు తీసుకోవాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.పైలాన్ తొలగింపుతో వివాదం ముగిసిపోలేదు. దాని వెనుక ఉన్న పరిపాలనా నిర్ణయాలు, నిబంధనల అమలు, రాజకీయ ఉద్దేశాలపై స్పష్టత వస్తేనే ఈ వివాదానికి తెరపడే అవకాశం ఉంది. లేకుంటే రామగుండం రాజకీయాల్లో ఈ అంశం మరికొంతకాలం చర్చనీయాంశంగా కొనసాగే పరిస్థితి కనిపిస్తోంది.



మోడల్ స్కూల్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

తహసీల్దార్, ఎంపీడీవోలకు ఎంఎస్‌జాక్ వినతిపత్రం

ఓదెల,ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్రంలోని మోడల్ స్కూల్స్‌లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని మోడల్ స్కూల్స్ యూనియన్స్ జాయింట్ యాక్షన్ కమిటీ (ఎంఎస్‌జాక్) ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. జాక్ పిలుపు మేరకు చేపట్టిన మూడవ రోజు నిరసన కార్యక్రమంలో భాగంగా ఓదెల మండల తహసీల్దార్ ఎండి షఫీ , కీ ఎంపీడీవో అనిల్ రెడ్డికిలకు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా ఉద్యోగుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. ఈ సందర్భంగా ప్రధానంగా ఉద్యోగులకు 010 పద్దు ద్వారా వేతనాలు చెల్లించాలని, జీవో 317 మార్గదర్శకాల అమలులో ఉద్యోగులకు న్యాయం చేయాలని, బదిలీలు, పదోన్నతుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలను చెల్లించాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని, టీజీటీలకు నోషనల్ బెనిఫిట్స్ కల్పించాలని కోరారు. హిందీ పీజీటీ పోస్టులను భర్తీ చేయాలని, జూనియర్ లెక్చరర్ పోస్టులను ఉన్నతీకరించాలని, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, సీపీఎస్‌కు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. రెగ్యులర్ జూనియర్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయడంతో పాటు గంటల ప్రాతిపదికన పనిచేస్తున్న ఉపాధ్యాయులకు గౌరవ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర కార్యదర్శి మండ తిరుపతి, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శిరీష, జాక్ సభ్యులు శ్రీనివాస్, సుజాత, సుధాకర్, ప్రసాద్, మధుకర్, సంపత్, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అర్హులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ...

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు 9వ వార్డు కౌన్సిలర్ తొర్రికొండ ప్రభాకర్ తెలిపారు. పెద్దపల్లి ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు ఆదేశాల మేరకు మంగళవారం శ్రీరాంనగర్‌లోని గణేష్ మండపం వద్ద స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కౌన్సిలర్ తొర్రికొండ ప్రభాకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఉచిత బియ్యం పంపిణీ, నిత్యావసర సరుకుల సరఫరా ద్వారా పేద కుటుంబాలకు కలుగుతున్న ప్రయోజనాలను వివరించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా సంబంధిత ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి, వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని కౌన్సిలర్ ప్రభాకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జీపీఓ మహేందర్‌రెడ్డి, మెంగాని శ్రీనివాస్, తిరుమల, జమున, నల్లవెల్లి రాజమోళి, నాంపల్లి విజయ్, 9వ వార్డు ప్రజలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



ఫోన్ పే చేస్తామంటే రైతులు నమ్మొద్దు..

పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు..

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త దళారులు పచ్చి వడ్లు కొనుగోలు చేసిన తర్వాత డబ్బులు ఫోన్ పే చేస్తామంటే నమ్మొద్దని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరామారావు రైతులకు సూచించారు మండలం లోని పెగడపల్లి, గంగారం, కూనారాం, మంగపేట, వెన్నంపల్లి, జాఫర్ఖాన్ పేట, ఇదులాపూర్ గ్రామాల్లో ఐకేపీ సింగిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో మంగళవారం ప్రారంభించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..రైతన్నలు అందరూ కలిసికట్టుగా ఉంటూ రైతులకు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఎల్నినో ప్రభావంతో భూగర్భ జలాలు రోజురోజుకూ అడుగంటుతున్న నేపథ్యంలో రైతులు అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారు. యాసంగిలో వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో సమృద్ధిగా పండే మొక్కజొన్న శెనగ వంటి ఆరుతడి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసుకోవాలని పిలుపునిచ్చారు.దళారుల చేతిలో రైతులు మోసపోకుండా ఉండేందుకు మండలంలో ఐకేపీ మరియు సింగిల్ విండో ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు రూ. 500 బోనస్ అందిస్తున్నామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్, రామిడి తిరుపతిరెడ్డి సింగిల్ విండో చైర్మన్ గజ వెల్లి పురుషోత్తం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాజ న వే న సదయ్య మండల మాజీ అధ్యక్షుడు గోపగాని సారయ్య గౌడ్ ఆయా గ్రామాల సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు, మహిళా సంఘాలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



వరి పంటకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలు సాగు చేయాలి

ఓదెల, ప్రభాతవార్త :

ఎల్‌నినో ప్రభావంతో రానున్న రోజుల్లో తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని, భూగర్భ జలమట్టాలు గణనీయంగా తగ్గే ప్రమాదం ఉందని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. ఈ నేపథ్యంలో రైతులు అధిక నీటి వినియోగం కలిగిన వరి పంటకు ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. ఓదెల మండలంలోని గోపరపల్లి, బాయమ్మపల్లి గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ఎల్‌నినో ప్రభావంపై రైతుల కు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవ సాయ విస్తరణ అధికారులు మాట్లాడుతూ.ఎల్‌నినో కారణంగా వర్షపాతం తగ్గి కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని వివరించారు. నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులకు అనుగుణంగా పంటల సాగు చేపట్టాలని రైతులకు సూచించారు. వరికి బదులుగా తక్కువ నీటితో సాగు చేసుకునే ఆరుతడి పంటలను ఎంచుకోవడం ద్వారా నీటి కొరత సమస్యను అధిగమించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు కిరణ్, రాకేష్, గోపరపల్లి సర్పంచ్ మద్దెనవేని రవి, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు రైతులు పాల్గొన్నారు.



ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యం

: టిపిసిసి రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార

_:తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు అన్నారు.మంగళవారం కోరుట్ల నియోజకవర్గంలోని మెట్‌పల్లి పట్టణ ప్రభుత్వ ఆసుపత్రితో పాటు నిర్మాణంలో ఉన్న నూతన ఆసుపత్రి భవనాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందితో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ.. మెట్‌పల్లి నూతన ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణానికి రూ.7.63 కోట్ల అంచనా వ్యయంతో నిధులు మంజూరయ్యాయని, నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ఇప్పటివరకు మాతా ఆసుపత్రి ద్వారా 8 వేల మంది అవుట్ పేషెంట్లకు వైద్య సేవలు, 600 మంది కొత్త రోగులకు చికిత్సతో పాటు 75 ప్రసవాలు నిర్వహించినట్లు వెల్లడించారు.



నూతన ఆసుపత్రి పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే వైద్య సేవలు రెట్టింపు అవుతాయని పేర్కొన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల్లో అర్హత, ప్రతిభ కలిగిన వైద్యులను ప్రభుత్వం నియమిస్తోందని, ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మాలలకు న్యాయం చేయాలి రోస్టర్ పాయింట్లను సవరించాలి

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసిన మాల యువజన సంఘాల నాయకులు

మల్లాపూర్, ప్రభాతవార్త

:తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్న రోస్టర్ పాయింట్లను సవరించి మాలలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ మల్లాపూర్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మాల యువజన సంఘాల నాయకులు మంగళవారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలో అమలు చేస్తున్న రోస్టర్ విధానం వల్ల మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆరోపించారు. రోస్టర్ పాయింట్లలో మాలలకు 22వ పాయింట్ కేటాయించడంతో ప్రభుత్వం ఇటీవల భర్తీ చేసిన ఉద్యోగాల్లో తమకు ఒక్క ఉద్యోగం కూడా దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రోస్టర్ పాయింట్లను సవరించి మాలలకు రెండు పాయింట్లు తగ్గించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశంపై పునరాలోచించి మాలలకు న్యాయం చేయాలని కోరారు. రోస్టర్ పాయింట్ల సవరణ జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. మెట్‌పల్లి పాత తాలూకా పరిధిలోని వివిధ మండలాల తహసీల్దారులకు విడతలవారీగా వినతిపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు.ఇందులో భాగంగా నవంబర్ 15న కోరుట్ల



పట్టణంలో భారీ సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. మెట్‌పల్లి పాత తాలూకా పరిధిలోని అన్ని గ్రామాల మాల సంఘాల నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎల్కకమలాకర్, బక్కూరి చింతామణి, వుడుగుల గంగాధర్, కొంపల్లి రాజు, ఉయ్యాల లక్ష్మ ణ్, అచ్చ చిన్న రాజం, దామెర ప్రశాంత్, బడే బాలు, రోస్టర్ పాయింట్ల సవరణ సాధన కమిటీ మెట్‌పల్లి పాత తాలూకా నాయకులు బలిజ రాజారెడ్డి, ఉయ్యాల నరసయ్య, ఉయ్యాల శోభన్, బద్ది మురళి, బడే లక్ష్మ ణ్, బన్న రాజేష్, గురుమంతుల నారాయణ, దామ రాజేష్, మ్యాదరి లక్ష్మ ణ్, రాజేష్, బండ వంశీ, బలిజ సంతోష్, తూర్పు రాజన్న, కోడిపెల్లి రాజేందర్, మద్దెల స్వామి, నరేష్, మద్దెల శ్రీనివాస్‌తో పాటు వివిధ గ్రామాల మాల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ హుండీ ఆదాయం లెక్కింపు

మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:



మండలంలోని వెల్లుల్ల ఎల్లమ్మ దేవాలయం హుండీ ఆదాయం మంగళవారం ఒక్క రోజు మొత్తం రూ.40,336/లు సమకూరినట్లు ఈ.ఓ సంగ్నె సురేందర్ తెలిపారు.ఇందులో భాగంగా వివిధ సేవ టికెట్స్ ద్వారా రూ.34750/లు,అమ్మవారి హుండీ ఆద్నాయ రూ.5586/లు సమకూరినట్లు ఈ.ఓ పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో వివిధ ఆలయాల దేవాదాయ శాఖ డిప్యూటేషన్ స్టాప్ కల్వకుంట్ల అనిల్ రావు,కూకట్ల రాజేందర్,గుంటుక శివ కేశవ్,మ్యాత బావాయి, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు రిషిత ఎంపిక..

మానకొండూర్, ప్రభాతవార్త



: మానకొండూరు మండలంలోని పోచంపల్లి మోడల్ స్కూల్లో చదువు న్న జె.రిషిత రాష్ట్రస్థాయి సాఫ్ట్ బాల్ పోటీలకు ఎంపికైనట్లు మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ పద్మశ్రీ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తిమ్మాపూర్ లోని శ్రీ చైతన్య ఇంజనీర్ కాలేజీలో అక్టోబర్ 6న, నిర్వహించిన ఎస్ జి ఎఫ్ కరీంనగర్ ఉమ్మడి జిల్లా స్థాయి క్రీడాలో అండర్ 19 విభాగంలో జె.రిషిత సాఫ్ట్ బాల్ క్రీడా పోటీలో ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు తెలిపారు. క్రీడలో రాణిస్తున్న విద్యార్థి రిషితను కళాశాల ప్రిన్సిపాల్ పద్మశ్రీ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుమన్, ఫిజికల్ డైరెక్టర్ విష్ణువర్ధన్, ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పౌష్టికాహారం..
విద్యాభివృద్ధికి బాటలు

అల్పాహారం, మధ్యాహ్న భోజనంతో హాజరు శాతం పెంపే

లక్ష్ యంఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



నవంబర్ 3:విద్యార్థుల కడుపు నిండితేనే చదువుపై ఏకాగ్రత పెరుగుతుందని, పౌష్టికాహారం అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన భావితరాన్ని నిర్మించవచ్చని మానకొండూరు ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ లక్ష్ యమని పేర్కొన్నారు. మంగళవారం తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలోని ప్రభుత్వ పాఠశాలలో హరే రామ హరే కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అల్పాహార కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం అందించడం వల్ల విద్యార్థుల ఆరోగ్యం మెరుగుపడటంతోపాటు చదువుపై ఆసక్తి పెరుగుతుందన్నారు. సమయానికి పాఠశాలకు చేరుకోవడం, క్రమం తప్పకుండా తరగతులకు హాజరుకావడం వంటి మంచి అలవాట్లు అలవడతాయని తెలిపారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను విజయవంతం చేయడంలో ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు, పాఠశాల సిబ్బంది సమష్టిగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి, మండల తహసీల్దార్, ఎంపీడీవో, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్, పీఏసీఎస్ చైర్మన్లు మోరపల్లి రమణారెడ్డి, గోపు తిరుపతిరెడ్డి, వైస్ చైర్మన్ కృష్ణ గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ చెన్నబోయిన రవి, దావు సంపత్ రెడ్డి, గోపు మల్లారెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, చింతల లక్ష్మారెడ్డి, మల్లారెడ్డి, అజయ్ కుమార్, సంపత్ రెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, తిరుపతిరెడ్డి, డాక్టర్ లక్ష్ మ ణ్, చింతల మాచర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త

టిఆర్ఎస్ అసెంబ్లీ జనరల్ సెక్రటరీగా చెట్లపల్లి సుఖేందర్ గౌడ్,

మహిళా విభాగం అధికార ప్రతినిధిగా చెట్లపల్లి మీనా నియామకం





.మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

తెలంగాణ రక్షణ సేన పార్టీ కోరుట్ల నియోజకవర్గ అసెంబ్లీ జనరల్ సెక్రటరీగా మెట్ పల్లి పట్టణానికి చెందిన చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, కోరుట్ల నియోజకవర్గ మహిళా విభాగం అధికార ప్రతినిధిగా 17 వ వార్డు కౌన్సిలర్ చెట్లపల్లి మీనామంగళవారం నియమితులయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమకు బాధ్యతలు అప్పగించిన పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవితక్కకు, కోరుట్ల నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ రఘుకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తామని, పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని పేర్కొన్నారు

గురుకుల పాఠశాలకు పుస్తకాలు అందచేసిన పూర్వ విద్యార్థులు



మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:

మండలంలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాల గ్రంథాలయంకు 1987 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థి శ్రీనివాస స్వామి సుమారు రూ.20000/ ల విలువగల పుస్తకాలను ప్రిన్సిపాల్ మాధవీలత కు మంగళవారం అందచేశారు.అలాగే పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సౌలభ్యం కోసం తమ వంతు సహకారం అందిస్తామని పూర్వ విద్యార్థులు తెలిపారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అల్లూరి మహేందర్ రెడ్డి, సుంకెట గంగాధర్,నాయకులు చేపూరి జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల ఎమ్మెల్యే డా. సంజయ్‌కు ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి శేషవస్త్రం అందజేత



మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి పట్టణంలోని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్‌ను ఆయన నివాసంలో పురోహితులు రుద్రంగి గోపాలకృష్ణ, సుప్రియలు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మీ మ్మనరసింహస్వామి వారి శేషవస్త్రాన్ని ఎమ్మెల్యేకు సమర్పించి, స్వామివారి చిత్రపటం, ప్రసాదాన్ని అందజేసి ఆశీర్వచనాలు అందించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాలకు చెందిన మాజీ జెడ్పీటీసీ దావసంత సురేష్ పాల్గొన్నారు.

యాసంగిలో ఆరుతడి పంటల సాగుకు రైతులు మొగ్గు చూపాలి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

యాసంగి సాగులో ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకొని రైతులు వరికి బదులుగా తక్కువ నీటి అవసరమయ్యే ఆరుతడి పంటలు సాగు చేయాలని మండల ప్రత్యేక అధికారి రామకృష్ణ సూచించారు. మంగళవారం దాచారం రైతు వేదికలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కేత్ బచావో అభియాన్‌లో భాగంగా రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులతో నేల ఆరోగ్యాన్ని కాపాడాలని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ సురేష్, మండల వ్యవసాయ అధికారి



ప్రవీణ్, ఎంపీడీవో శశికళ, హార్టికల్చర్ అధికారి గోవర్ధన్, ఇరిగేషన్ ఏఈ దిలీప్, విద్యుత్ శాఖ అధికారి పులి పరశురాం, అధికారులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త



పోషకాహార లోపాన్ని అధిగమించడంలో అంగన్వాడీ సేవలు కీలకం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని దాచారం అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం మహిలలకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి ప్రత్యేక అధికారి రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ పోషకాహారం ప్రాముఖ్యత, పోషకాహార లోపం వల్ల కలిగే అనారోగ్య సమస్యలు, వాటిని అధిగమించడంలో అంగన్వాడీ కేంద్రాల సేవల పాత్రపై తల్లులకు, మహిళలకు అవగాహన కల్పించారు. చిన్నారుల ఎదుగుదలకు సమతుల్యమైన పోషకాహారం ఎంతో అవసరమని, గర్భిణులు, బాలింతలు, పిల్లలు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని అధికారులు సూచించారు. పిల్లల్లో పోషకాహార లోపాన్ని ప్రాథమిక దశలోనే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారం, ఆరోగ్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలలో తల్లుల పాత్ర కీలకమని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శశికళ, గ్రామ సర్పంచ్ రేణుక, మెడికల్ ఆఫీసర్, సూపర్‌వైజర్ వీణ, పంచాయతీ కార్యదర్శి, అంగన్వాడీ టీచర్లు అరుణ, ముత్తవ్వ, ఆశా కార్యకర్తలు, తల్లులు, చిన్నారులు పాల్గొన్నారు.

జానపద జాతరతో పులకించిన సిరిసిల్ల

అంగరంగ వైభవంగా తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఆవిర్భావ వేడుకలు
నేతన్న విగ్రహం నుంచి బోనాలు,
హాజరైన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కేకే మహేందర్ రెడ్డి, ఎస్పీ, మున్సిపల్ చైర్మన్, ప్రముఖ కళాకారులు ఆటపాటలతో హోరెత్తించిన
రాష్ట్ర నలుమూలల జానపద కళాకారులు

సిరిసిల్ల అర్బన్, ప్రభాతవార్త:



తెలంగాణ జానపద కళావైభవానికి రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం వేదికైంది. తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఆవిర్భావ వేడుకల సందర్భంగా ఏర్పాటు చేసిన 'జానపద జాతర' మంగళవారం రాత్రి అంగరంగ వైభవంగా సాగింది. స్థానిక నేతన్న చౌక్ వద్ద వేడుకల సంరంభం మొదలైంది. మహిళలు, కళాకారులు నెత్తిన బతుకమ్మలు, బోనాలు ఎత్తుకొని మంగళవాయిద్యాలు, డప్పుల దరువుల నడుమ భారీ ర్యాలీగా బయలుదేరి సభా ప్రాంగణానికి చేరుకున్నారు. సంప్రదాయ వస్త్రధారణతో సాగిన ఈ శోభాయాత్ర పట్టణ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. హాజరైన ప్రముఖులు.. ప్రజాప్రతినిధులుఈ వేడుకలకు వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేకే మహేందర్ రెడ్డి, జిల్లా ఎస్పీ, మున్సిపల్ చైర్మన్ తో పాటు పలువురు కౌన్సిలర్లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. వీరితో



పాటు ప్రముఖ ప్రజా యుద్ధనౌక విమలక్క, కళా చక్రపాణి, నల్లగొండ గద్దర్, వరంగల్ శ్రీనివాస్, రేలారే రేలా గంగ, గుండటి రమేష్, కాసర్ల శ్యామ్ తదితర ప్రముఖ గాయకులు, కళాకారులు హాజరై వేదికను పంచుకున్నారు. తరలివచ్చిన కళాకారులు.. మార్మోగిన గీతాలురాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి ప్రసిద్ధ జానపద గాయకులు, కళాకారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తెలంగాణ మట్టి పరిమళం, గ్రామీణ సంస్కృతి, జీవన శైలిని ప్రతిబింబించేలా సాగిన గేయాలు సభికులను కట్టిపడేశాయి. కోలాటాలు, డప్పు చప్పుళ్లు, ఉర్రూతలూగించే పాటలతో ప్రాంగణమంతా పండుగ వాతావరణం సంతరించుకుంది. కళాకారుల ప్రతిభా పాటవాలతో సిరిసిల్ల వీధులన్నీ జానపద నాదాలతో మార్మోగాయి. కళాకారులకు అండగా ఉంటాం: వక్తలుతెలంగాణ ఉద్యమంలో, సంస్కృతి పరిరక్షణలో జానపద కళలది అద్వితీయమైన పాత్ర అని ఈ సందర్భంగా అతిథులు కొనియాడారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను తరతరాలకు సజీవంగా అందించడంలో కళాకారులు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఫోక్ రంగాన్ని వ్యవస్థీకృత పరిశ్రమ స్థాయికి తీసుకెళ్లాలని, కళాకారులకు ప్రభుత్వం, సమాజం నుంచి తగిన గుర్తింపు, సంక్షేమం దక్కేలా ఇలాంటి సమ్మేళనాలు మరింత ఊతమిస్తాయని ఆకాంక్షించారు. అర్ధరాత్రి వరకు సాగిన ఆటపాటల ప్రదర్శనలతో జానపద జాతర ఆద్యంతం ఉత్సాహంగా ముగిసింది

రైతులకు మద్దతు ధరే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని వెల్జిపురం గ్రామంలో ఐకేపి ద్వారా ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ ఉట్కూరు వెంకటరమణారెడ్డి, సర్పంచ్ నాయిని నవీన్ కుమార్, ఫ్యాక్స్ డైరెక్టర్ గుండా వెంకటేశం, జిల్లా మహిళా సంఘ అధ్యక్షులు సౌమ్య, వార్డు సభ్యులు, హమాలీ సంఘం, మహిళా సంఘాల నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు, రైతులు పాల్గొన్నారు.

ఘనంగా చంద్ర పుల్లారెడ్డి 42వ వర్ధంతి సభ

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త



: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో శాంతినగర్ ఏ ఐ ఎఫ్ టి యు న్యూ జిల్లా కార్యాలయం ఆవరణలో సిపిఐ ఎంఎల్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్ జెండా ఆవిష్కరించారు. సోమిశెట్టి దశరథం సభ అధ్యక్షతన శాంతినగర్ ఆదర్శ పద్మశాలి సంఘం భవనంలో వర్ధంతి సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ పుల్లారెడ్డి ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలని ఆ మార్గంలో నడవాలన్నారు. రాజ్యంలో బూర్జువ దళారి పరిపాలకులు ప్రజల మీద పెను భారం మోపుతూ మోసపూరిత వాగ్దానాలు చేస్తూ మతపరమైన విద్వేషాలను రెచ్చగొడుతూ అన్నారు. ప్రజల నెత్తిన మోయలేని అప్పుల భారాన్ని మోపుతూ నిత్యవసర ధరలు ఆకాశం అంటిన ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో వొల్లాల కిషోర్ భామండ్ల రవీందర్, ఎర్ర జెండా బీడీ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ మచ్చ అనసూయ, సంగీతక్క జక్కని త్రివేణి, ముత్తంగి వసంత, మాసం ఆంజనేయులు, కొండ శ్యామ్ ఎర్రజెండా పవర్లూమ్ కార్మిక సంఘం నాయకులు గుజ్జే దేవదాస్, ఆకైనా సత్తయ్య తదితరులు పాల్గొన్నారు

రైతులుదాన్యాన్ని పరిశీలించిన భాజపా నాయకులు

ముస్తాబాద్ ప్రభాత వార్త



:మంగళవారం రాత్రి కురిసిన వర్షానికి ముస్తాబాద్ మండల కేంద్రములో, పోతుగల్ గ్రామాల్లోని ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో పూర్తిగా తడిసిన ధాన్యాన్ని మంగళవారం భాజపా మండల అధ్యక్షులు సొల్లుక్రాంతి ఆధ్వర్యములో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా క్రాంతి కుమార్ మాట్లాడుతూ తడిసిన ధాన్యాన్ని వెంటనే కంట పెట్టి రైతులను ఆదుకోవాలని, లేదంటే ధాన్యం మొలకెత్తే ప్రమాదం ఉందని అన్నారు. తడిసిన ధాన్యం విషయములో తాలు, పొల్లు పేరుతో అధిక దోపిడీ చేయకుండా ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా, మ్యాచర్ పేరుతో షరతులు విధించకుండా వెంటనే ధాన్యము కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని క్రాంతి కుమార్ రైతుల పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమములో జిల్లా ఉప అధ్యక్షులు మల్లారపు సంతోష్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ మెంబర్ ఆంజాగౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఎదునూరి గోపి కృష్ణ, మండల ఉప అధ్యక్షులు చికోటి మహేష్, కోశాధికారి జిల్లెల్ల మల్లేశం, శ్రీనివాస్ రావు, కోలకృష్ణ, దీటి సత్తయ్య, మార్గాల వేణు గోపాల్, పూనమ్ అనిల్, యాదగిరి, శ్యామ్, నాంపల్లి కనుకయ్య, అదీ రమేష్, దారవేని రాజు, కేసుగాని ఆకాష్, రైతులు పాల్గొన్నారు.

చదువుల్లోనే కాదు..

క్రీడల్లోనూ అక్షర పాఠశాల అగ్రస్థానం

దివ్యాంగుల క్రీడా పోటీల్లో రాష్ట్రస్థాయికి విద్యార్థి రిశ్వంత్ ఎంపిక!

బీర్ పూర్ ప్రభాత వార్త. విద్యతోపాటు క్రీడలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహమే లక్ష్యంగా అక్షర ఉన్నత పాఠశాల కృషి చేస్తుంది.జిల్లా స్థాయిలో నిర్వహించిన దివ్యాంగుల క్రీడా పోటీల్లో బీర్పూర్ మండలం కొల్వాయి గ్రామంలోనీ అక్షర ఉన్నత పాఠశాల విద్యార్థి చెట్ల రిశ్వంత్ అద్భుత ప్రతిభ కనబరిచి పాఠశాలకు, గ్రామానికి కాకుండా మండలానికి గర్వకారణంగా నిలిచాడు. మొత్తం ఏడు క్రీడా ఈవెంట్లలో పాల్గొన్న రిశ్వంత్ నాలుగు ఈవెంట్లలో ప్రథమ స్థానాలు సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. తన పట్టుదల, కృషి, ఆత్మవిశ్వాసంతో ఈ విజయాన్ని అందుకుని అందరి ప్రశంసలు అందుకుంటున్నాడు.విద్యార్థుల్లో కేవలం విద్యాపరమైన ప్రతిభనే కాకుండా, క్రీడలు, ఇతర రంగాల్లోనూ దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీయడమే లక్ష్యంగా అక్షర ఉన్నత పాఠశాల యాజమాన్యం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోంది. చదువుతోపాటు క్రీడలు కూడా విద్యార్థుల వ్యక్తిత్వ వికాసానికి, ఆత్మవిశ్వాసానికి దోహదపడతాయని భావిస్తూ వారిని వివిధ రంగాల్లో ప్రోత్సహిస్తోంది. ఈ క్రమంలోనే రిశ్వంత్ సాధించిన విజయం పాఠశాల అందిస్తున్న ప్రోత్సాహానికి, విద్యార్థుల ప్రతిభకు నిదర్శనంగా నిలుస్తోంది.దివ్యాంగత్వం విజయానికి అడ్డంకి కాదని,



ప్రతిభకు పట్టుదల తోడైతే ఎలాంటి లక్ష్యాన్నైనా సాధించవచ్చని రిశ్వంత్ తన విజయంతో నిరూపించాడని పాఠశాల కరస్పాండెంట్ శ్రీ పైడి మారుతి పేర్కొన్నారు.రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఇదే ఉత్సాహంతో రాణించి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల అభిరుచులు, ప్రతిభను గుర్తించి వారికి తగిన ప్రోత్సాహం అందించడమే అక్షర పాఠశాల లక్ష్యమని తెలిపారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పైడి మారుతి, ప్రిన్సిపాల్ నిరంజన్, ఉపాధ్యాయ బృందం, రిశ్వంత్ తల్లిదండ్రులు, మాజీ ఎంపీటీసీ చెట్ల శ్రీనివాస్, స్థానిక ఆర్.ఎం.పి. సాయి డాక్టర్, గ్రామ పెద్దలు విద్యార్థిని ఘనంగా సన్మానించి అభినందించారు.జిల్లా స్థాయిలో నాలుగు ప్రథమ స్థానాలు సాధించి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

మహిళా శక్తి కార్యక్రమాలను జిల్లా సమాఖ్య ద్వారా విజయవంతం చేయాలి

డిఆర్డిఓ రఘువరణ్



జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త: జగిత్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా సమాఖ్య సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి యం.రఘువరణ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,సెర్ప్ ఆధ్వర్యంలో అమలవుతున్న ఖిమహిళా శక్తిఖి కార్యక్రమాలను జిల్లా సమాఖ్య ద్వారా పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.స్వయం సహాయక మహిళా సంఘాలకు ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేయూతను అందించి,వారికి స్థిరమైన జీవనోపాధులు కల్పించడమే లక్ష్యంగా పనిచేయాలని పేర్కొన్నారు.ఇటీవల గ్రామ, మండల, జిల్లా స్థాయి సమాఖ్యలలో నూతనంగా ఎన్నికైన పాలక వర్గ సభ్యులకు ఆయన అభినందనలు తెలుపుతూ,అన్ని సెర్ప్ పథకాల్లో జగిత్యాల జిల్లాను రాష్ట్రంలోనే ముందంజలో ఉంచాలని సూచించారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ పి.సునీత మాట్లాడుతూ,జిల్లాలో నిర్మాణంలో ఉన్న గ్రామ సంఘ భవనాలను త్వరితగతిన పూర్తి చేయించాలని ఆదేశించారు.గ్రామ సంఘం అసిస్టెంట్లకు వెంటనే గుర్తింపు కార్డులు అందజేయాలని,సమాఖ్య సమావేశాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని స్పష్టం చేశారు. అలాగే మార్కెటింగ్ కార్యకలాపాల ద్వారా రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా సాగించాలని కోరారు.అనంతరం గ్రామీణ నిరుద్యోగ యువతకు,స్వయం సహాయక సంఘాల సభ్యులకు వారి కుటుంబ సభ్యులకు ఉచిత శిక్షణలు,ఉపాధి అవకాశాలు కల్పించే ఆర్ సె టీ పోస్టర్‌ను జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి యం.రఘువరణ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిపిఎంలు రమేష్,నాగేశ్వర్ రావు,నారాయణ,స్త్రీనిధి ఆర్.ఎం.రాం నారాయణ,జిల్లా ఎపిఎంలు వి.గంగాధర్, చక్రవర్తి, త్రివేణి,హుస్సేన్,జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు యన్.ఆమనీ, కార్యదర్శి యు. రజిత,కోశాధికారి యు.రూపకళ,సిబ్బంది భాగ్య, కిరణ్ తో పాటు వివిధ మండలాల సమాఖ్య అధ్యక్షురాళ్లు,ప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి అధికారుల ప్రశంసనీయ కృషి

ఉపాధి హామీ, ఇంకుడు గుంతల పనులను పరిశీలించిన

జిల్లా అదనపు డీఆర్‌డీఓ మదన్ మోహన్

బీర్ పూర్ ప్రభాత వార్త. జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని చర్లపల్లి గ్రామంలో జిల్లా అదనపు డీఆర్‌డీఓ మదన్ మోహన్ పర్యటించి, ఉపాధి హామీ పనులను, గ్రామంలో జరుగుతున్న కమ్యూనిటీ సోక్ పిట్స్ (ఇంకుడు గుంతలు) మరియు వ్యక్తిగత ఇంకుడు గుంతల నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల నాణ్యతను పరిశీలించి అధికారులకు తగు సూచనలు అందజేశారు. అనంతరం నరసింహులపల్లి గ్రామంలో కమ్యూనిటీ సోక్ పిట్స్ నిర్మాణ పనులకు ముగ్గు పోసే కార్యక్రమం నిర్వహించారు. ఈ పర్యటన అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు మరియు ఉపాధి హామీ సిబ్బందితో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. పనుల ప్రగతిపై సమీక్ష జరుపుతూ, ప్రతి



రోజు వెయ్యి మంది కూలీలు పనులకు హాజరయ్యేలా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పనులు వేగవంతంగా పూర్తి చేసి గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ) భీమేష్,మండల పంచాయతీ అధికారి (ఎంపీవో) మధుసూదన్, ఉపాధి హామీ సిబ్బంది స్వప్న, మరియు ఆయా గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేయండి

డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేసిన సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి

కొడిమ్యాల, ప్రభాతవార్త: కొడిమ్యాల మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయం, తహసీల్దార్ కార్యాలయంతో పాటు ఇతర ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజల సౌకర్యార్థం ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేయాలని సర్పంచ్ గడ్డం జీవన్ రెడ్డి కోరారు. ఈ మేరకు మంగళవారం వేములవాడ ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీనివాస్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎంపీడీఓ కార్యాలయం పరిసర ప్రాంతంలో ఆర్టీసీ బస్సులు నిలిపేందుకు ప్రత్యేక రిక్వెస్ట్ స్టాప్ లేకపోవడంతో వివిధ ప్రభుత్వ



పనుల నిమిత్తం వచ్చే ప్రజలు, ఉద్యోగులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. బస్సులు ఎక్కేందుకు, దిగేందుకు ప్రధాన బస్టాండ్ వరకు వెళ్లాల్సి వస్తుండటంతో ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు అదనపు ప్రయాణ భారం, సమయ వృథా తప్పడం లేదన్నారు. మండలంలోని ప్రధాన ప్రభుత్వ కార్యాలయాలన్నీ ఒకే ప్రాంతంలో ఉన్నందున ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఆర్టీసీ బస్సులు ఆగేలా రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేయడం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ సమస్యపై ఆర్టీసీ అధికారులు సానుకూలంగా స్పందించి త్వరితగతిన రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేసి ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

జగిత్యాల వార్త



ఉపాధ్యాయుల సమస్యలపై పి ఆర్ టి యు టి ఎస్ పోరాటం

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త..



ఉపాధ్యాయుల న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం పి ఆర్ టి యు టి ఎస్ కృషి చేస్తుందని పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు యాళ్ల అమర్నాథ్ రెడ్డి బోయిని పెల్లి ఆనందరావు అన్నారు ఈరోజు ప్రాథమిక పాఠశాల టి ఆర్ నగర్ ప్రధానోపాధ్యాయులు అడ్లగట్ట గంగాధర్ ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా పాల్గొ ని 2003 డిఎస్సి సంబంధించిన ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలు అయ్యే విధంగా కృషి చేస్తామని పిఆర్సి వచ్చేవరకు పోరాటం చేస్తామని వారన్నారు ఈ సందర్భంగా అడ్లగడ్డ గంగాధర్ గారిని ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీలత గంగయ్య ప్రభాకర్ ప్రవీణ్ అనూజ మాధవి షబానా విమల షకీల్ మనోహర్ తదితరులు పాల్గొన్నారు

వేధింపులను నిర్భయంగా ఎదుర్కోవాలి

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త..



విద్యాసంస్థలు, పని ప్రదేశాల్లో ఎదురయ్యే వేధింపులను యువతులు నిర్భయంగా ఎదుర్కోవాలని షీ టీమ్ ఇన్‌చార్జ్ పూజిత, జెండర్ స్పెషలిస్ట్ స్వప్న సూచించారు. మంగళవారం స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థినులకు ఈవ్ టీజింగ్, బాల్యవివాహాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. పోలీస్ కళాబృంద సభ్యులు మత్తు పదార్థాల వినియోగం, మొబైల్ ఫోన్ అధిక వినియోగం వల్ల కలిగే అనర్థాలను పాటల ద్వారా వివరించారు. మహిళల రక్షణకు సంబంధించిన సమాచారాన్ని తెలియబరిచే పోస్టర్లను ఈ సందర్భంగా సిబ్బంది ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఆలియా మక్సూద్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ అధికారి కొట్టాల తిరుపతిరెడ్డి, రిజ్వాన, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

తైక్వాండో పోటీలలో జాతీయ స్థాయికి ఎంపికైన ఎస్. కే. ఎన్. ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి.

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త..



హైదరాబాద్ లోని ఉప్పల్ లిటిల్ ఫ్లవర్ స్కూల్లో జరిగిన రాష్ట్రస్థాయి స్ జి ఫ్ అండర్ 19, తైక్వాండో పోటీలలో 55 కిలోల బాలుర విభాగంలో, ఎస్. కే. ఎన్. ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల (బాలుర)లో హెచ్.ఈ.సి. ఫస్టియర్ చదువుతున్న విద్యార్థి మహేష్ శ్రీరామ్ సిడం అత్యుత్తమ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించడం జరిగింది. అలాగే జాతీయస్థాయికి పోటీలకు ఎంపిక కావడం జరిగింది. ఈ నెలలో 26 నుండి ఝార్ఖండ్ రాష్ట్రంలోని రాంచీలో జాతీయ స్థాయి పోటీలు నిర్వహించడం జరుగుతుంది. మహేష్ ను కళాశాల ప్రిన్సిపాల్, దాసరి నాగభూషణం మరియు కళాశాల అధ్యాపకులు సిబ్బంది అభినందించారు.

నగర అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాం

మేయర్ కొలగాని శ్రీనివాస్

3, 5వ డివిజన్లలో రూ.1.15 కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

కరీంనగర్, ప్రభాతవార్త

: నగర అభివృద్ధే ధ్యేయంగా, పారదర్శక పాలనతో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తమ పాలకవర్గం కృషి చేస్తోందని నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం నగరంలోని 3, 5వ డివిజన్లలో రూ.1.15 కోట్లతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.3వ డివిజన్ తీగలగుట్టపల్లిలో కార్పొరేటర్ సాదినేని లావణ్య మునీందర్‌తో కలిసి నగరపాలక సంస్థ సాధారణ నిధులు రూ.38 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు భూమిపూజ చేశారు. అనంతరం 5వ డివిజన్ సిటిజన్ కాలనీలో కార్పొరేటర్ గాదె రూప శ్రీనివాస్‌తో కలిసి యూఐడీఎఫ్ నిధులు రూ.77 లక్షలతో రెండు ప్రాంతాల్లో చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను ప్రారంభించారు. పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని ఇంజినీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించారు.విలీన గ్రామాలు, శివారు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సూచనల మేరకు నగర అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. పాలకవర్గం ఏర్పడిన పది నెలల్లోనే నగర అభివృద్ధికి వందల కోట్ల రూపాయలు కేటాయించినట్లు చెప్పారు. యూఐడీఎఫ్ నిధులతో పాటు నగరపాలక సంస్థ సాధారణ నిధులతో 66డివిజన్లలో అభివృద్ధి పనులు చేపడుతున్నామన్నారు.ముఖ్యంగా విలీన గ్రామాలు, శివారు ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని తెలిపారు. బొమ్మకల్ పరిధిలోని 5వ డివిజన్‌కు ఇప్పటివరకు యూఐడీఎఫ్ కింద సుమారు రూ.కోటి కేటాయించగా, అందులో భాగంగా రూ.77 లక్షలతో రోడ్లు, డ్రైనేజీ పనులు చేపట్టినట్లు వివరించారు. అభివృద్ధికి దూరంగా ఉన్న ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.ప్రతి కాలనీకి తాగునీటి పైపులైన్లువిలీన గ్రామాల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు అమృత్ 2.0 పథకం కింద పెద్ద మొత్తంలో నిధులు కేటాయించి ప్రతి కాలనీకి తాగునీటి పైపులైన్ల నిర్మాణం చేపట్టామని తెలిపారు. పనులు పురోగతిలో ఉన్నాయని, త్వరలోనే ఆయా ప్రాంతాలకు తాగునీరు అందిస్తామని చెప్పారు. మరో రూ.30 కోట్ల



యూఐడీఎఫ్ నిధులతో త్వరలో డివిజన్ల వారీగా మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు వెల్లడించారు.డంపింగ్ యార్డుకు శాశ్వత పరిష్కారంనగర ప్రజలకు సమస్యగా మారిన డంపింగ్ యార్డు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని మేయర్ తెలిపారు. స్వచ్ఛ భారత్ మిషన్ కింద సుమారు రూ.17 కోట్లతో బయోమైనింగ్ ప్రక్రియ చేపట్టనున్నట్లు చెప్పారు. యూసీఎఫ్ కింద డంపింగ్ యార్డు ప్రక్షాళనకు రూ.80 కోట్లు కేటాయించి టెండర్ల ప్రక్రియ పూర్తి చేశామని వెల్లడించారు. త్వరలో ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసి ఘన వ్యర్థాల నిర్వహణ ద్వారా చెత్త సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.నగర అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ వారి నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని స్పష్టం చేశారు.నీటిని పొదుపుగా వినియోగించాలివాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలాలు తగ్గిపోయే ప్రమాదం ఉందని, ప్రజలు నీటిని పొదుపుగా వినియోగించాలని మేయర్ సూచించారు. నగరపాలక సంస్థ సరఫరా చేసే నీటిని వృథా చేయకుండా అవసరాలకు మాత్రమే ఉపయోగించుకోవాలని కోరారు. ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు నిర్మించుకొని వర్షపు నీటిని భూమిలోకి ఇంకించేలా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలోనూ వర్షపు నీటి సంరక్షణకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.కరీంనగర్‌ను అగ్రస్థానంలో నిలుపుతాంకరీంనగర్‌ను తెలంగాణలోనే అగ్రస్థానంలో నిలిపే లక్ష్యంతో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని, నగర ప్రజలు కూడా ఈ ప్రయత్నంలో భాగస్వాములు కావాలని మేయర్ కోరారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, ఇంజినీరింగ్ అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న తాహిర్ కొండాపూర్ గ్రామం.. సర్పంచ్ ఆకుల గిరి ప్రత్యేక చొరవ!

మహిళా సంఘం భవన నిర్మాణానికి స్లాబ్ పనులు పూర్తికరీంనగర్ రూరల్ మండలం తాహిర్ కొండాపూర్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు గ్రామ సర్పంచ్ ఆకుల గిరి ప్రత్యేక చొరవ చూపుతున్నారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులకు ప్రాధాన్యతనిస్తూ గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారు.ఇందులో భాగంగా గ్రామంలోని శ్రీ చైతన్య మహిళా సంఘం భవన నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈరోజు భవన నిర్మాణంలో భాగంగా స్లాబ్ పోసే కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. మహిళా సంఘాలకు సొంత భవనం అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ఈ నిర్మాణ పనులను చేపట్టారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకుల గిరి పాల్గొని నిర్మాణ పనులను పరిశీలించారు. ఏఈ సమ్మయ్య సైతం కార్యక్రమానికి హాజరై భవన నిర్మాణ పనులను పర్యవేక్షించారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.గ్రామ అభివృద్ధితో పాటు మహిళల ఆర్థిక, సామాజిక అభ్యున్నతికి కూడా సర్పంచ్ ఆకుల గిరి ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని గ్రామస్తులు పేర్కొంటున్నారు. మహిళా సంఘాలకు



ప్రత్యేక భవనం అందుబాటులోకి రావడంతో మహిళలు సమావేశాలు నిర్వహించుకోవడానికి, పొదుపు కార్యక్రమాలు కొనసాగించడానికి, స్వయం ఉపాధి కార్యకలాపాలకు ప్రణాళికలు రూపొందించుకోవడానికి ఎంతో ఉపయోగకరంగా ఉండనుంది.గ్రామ ప్రజల అవసరాలను గుర్తిస్తూ అభివృద్ధి పనులను ముందుకు తీసుకెళ్తున్న సర్పంచ్ ఆకుల గిరిపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా సర్పంచ్ చేస్తున్న కృషి గ్రామానికి మరింత మేలు చేకూర్చనుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

సమగ్ర గ్రామీణ అభివృద్ధికి కృషి చేయాలి.

ప్రభుత్వ భవనాలు ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలి.

ఇందిరమ్మ ఫేస్ 2 ప్రక్రియ వేగవంతం చేయాలి.

జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా. ఎంపీడీవోలు, వివిధ శాఖల అధికారులతో సమీక్ష.

కరీంనగర్, ప్రభాతవార్త

ప్రతినిధి :సమగ్ర గ్రామీణ అభివృద్ధికి ఎంపీడీవోలు సహా ఇతర శాఖల అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా పేర్కొన్నారు.ప్రభుత్వ భవనాల నిర్మాణం, చేయూత పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు, గ్రామీణాభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రగతిపై జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, హౌసింగ్ ఏఈ లు డి ఇ లు, ఇతర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ ఈనెల 19న రాష్ట్ర ప్రభుత్వం పలు అభివృద్ధి పనులను ప్రారంభించనున్న నేపథ్యంలో జిల్లాలో మహిళా సమాఖ్య, గ్రామ పంచాయతీ, అంగన్‌వాడీ కేంద్రాలు, అదనపు తరగతి గదులు వంటి తుది దశలో ఉన్న నిర్మాణాలను వెంటనే పూర్తి చేసి ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని అన్నారు. రెండవ విడత ఇందిరమ్మ ఇళ్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల ప్రగతిపై సమీక్షించారు. రెండవ దశలో అర్హులైన లబ్ధిదారులకు మంజూరు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ప్రతి ఇందిరమ్మ ఇంటికీ వ్యక్తిగత మరుగుదొడ్ల మంజూరీ ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త చేయూత పెన్షన్ అందేలా దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని



స్పష్టం చేశారు.జాతీయ కుటుంబ సహాయ పథకం (వినీతీళీ) కింద పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన లబ్ధిదారులకు తక్షణమే ఆమోదం తెలపాలని అధికారులకు సూచించారు. వీబీ జిరాంజీ పనులను ముమ్మరం చేయాలని, కూలీల హాజరు శాతాన్ని గణనీయంగా పెంచేలా ప్రణాళికలు రూపొందించాలని స్పష్టం చేశారు. సర్పంచ్, ఇతర ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఎంపీడీవోలు ప్రతిరోజు విధిగా గ్రామాలను సందర్శించాలని, స్థానిక సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని ఆదేశించారు. తద్వారా ప్రజలకు మండల స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి రావాల్సిన అవసరం ఉండదని పేర్కొన్నారు.జలసిరి కార్యక్రమంలో భాగంగా ఇంటి వద్ద ఇంకుడు గుంతలను, పొలాల వద్ద కుంటలను నిర్మించుకునేలా ప్రజలను ప్రోత్సహించాలని సూచించారు.అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ జిల్లాలో వీలైనని ఎక్కువ సంఖ్యలో ప్రభుత్వ భవనాలను ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతం అయ్యేలా చూడాలని, ఇంకుడు గుంతలు ఎక్కువ సంఖ్యలో నిర్మించాలని తెలిపారు.ఈ సమావేశంలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ సుదర్శన్, డి ఆర్ డి ఓ గీత, జడ్పీ సీఈవో శ్రీనివాస్, డిప్యూటీ సీఈవో రాము, పంచాయతీ రాజ్ ఈఈ, డిపిఓ జగదీశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

కరీంనగర్ వార్త



యువకులను నిండా ముంచింది రేవంత్ రెడ్డి ప్రభుత్వం

నిరుద్యోగ భృతి ఇస్తామని ఓట్లు దండుకొని ఇప్పుడు దాని ఊసే లేదు

.తెలంగాణ రక్షణ సేన,జిల్లా అధ్యక్షుడుగుంజపడుగు హరిప్రసాద్



కరీంనగర్, ప్రభాతవార్త

:తెలంగాణ రక్షణ సేనలో యువత చేరికలు రోజురోజుకూ పెరుగుతున్నాయని. పార్టీ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత నాయకత్వంపై నమ్మకంతో ఆమె చేస్తున్న ప్రజా పోరాటాల పట్ల ఆకర్షితులై పలువురు యువకులు టిఆర్ఎస్ పార్టీలో చేరారు.యువ నాయకుడు రాగడి సందీప్ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో ఎర్పాటు చేసిన కార్యక్రమంలో శనగొండ పవన్ కృష్ణ, దావరి కార్తీక్, జెరిపోతుల నవీన్, మహమ్మద్ అఫ్రోజ్‌లు తెలంగాణ రక్షణ సేనలో చేరారు. వారికి జిల్లా పార్టీ అధ్యక్షుడు గుంజపడుగు హరిప్రసాద్ వారికి కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు హరిప్రసాద్ మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత నాయకత్వంలో రాష్ట్ర ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటం చేస్తామని యువత రాజకీయాల్లోకి రావడం శుభపరిణామమని, సమాజంలో మార్పు తీసుకురావడంలో యువకులది కీలకమైన పాత్ర అని వారు అన్నారు.తెలంగాణ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం నిరుద్యోగ యువత సమస్యల మీద రైతులు, పేదలు, మధ్యతరగతి ప్రజల ఇబ్బందుల మీద తెలంగాణ రక్షణ సేన నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్ జాదవ్‌కు టీయూడబ్ల్యూజే ఘన నివాళి

కుటుంబానికి అండగా ఉంటాం.. రూ.10 వేల ఆర్థిక సాయం అందజేత

.కరీంనగర్, ప్రభాత వార్త :



జన గొంతుక ఎడిటర్, సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్ జాదవ్ మృతి పట్ల టీయూడబ్ల్యూజే (ఐజేయూ) కరీంనగర్ జిల్లా శాఖ సంతాపం వ్యక్తం చేస్తూ ఘనంగా నివాళులర్పించింది.ఈ సందర్భంగా యూనియన్ జాతీయ కార్యదర్శి నగునూరి శేఖర్ మాట్లాడుతూ.. శ్రీనివాస్ జాదవ్ అకాల మరణం జర్నలిస్టు సమాజానికి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన కుటుంబానికి యూనియన్ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.అనంతరం జిల్లా శాఖ అధ్యక్షుడు గాండ్ల శ్రీనివాస్, కార్యదర్శి కొయ్యడ చంద్రశేఖర్ రూ.10 వేల ఆర్థిక సాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఎలగందుల రవీందర్, రాష్ట్ర అనుబంధ కమిటీ సభ్యుడు మహేంద్రాచారి, తోట రమణ, బండి రఘు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

సీసీఐ నిబంధనలు సడలించి పత్తి క్వింటాలుకు రూ.15 వేల మద్దతు ధర చెల్లించాలి

.తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ణ వెంకట్ రెడ్డి డిమాండ్.

..జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

ఎల్నినో ప్రభావంతో ఈ సంవత్సరం పత్తి పంట దిగుబడి గణనీయంగా తగ్గిపోయిందని, సాధారణంగా ఎకరాకు 10 నుంచి 15 క్వింటాళ్ల పత్తి దిగుబడి రావాల్సి ఉండగా, ప్రస్తుతం కేవలం 3 నుంచి 5 క్వింటాళ్లు మాత్రమే దిగుబడి వస్తోందని, క్వింటాల్ కు రూ 15000 మద్దతులను ప్రకటించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ణ వెంకట్ రెడ్డి డిమాండ్ చేశారు.మంగళవారం రోజున జమ్మికుంట పత్తి మార్కెట్ యార్డును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు, వాతావరణ మార్పులు, వర్షాభావ పరిస్థితుల కారణంగా ఇప్పటికే తీవ్రంగా నష్టపోయిన పత్తి రైతులను కేంద్ర ప్రభుత్వ విధానాలు మరింత సంక్షోభంలోకి నెడుతున్నాయని విమర్శించారు.సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) 8 నుంచి 12 శాతం తేమ ఉన్న పత్తిని మాత్రమే మద్దతు ధరకు కొనుగోలు చేస్తామని ప్రకటించడం రైతాంగాన్ని మోసం చేయడమేనని అన్నారు. పంట దిగుబడి తగ్గి, పెట్టుబడులు కూడా తిరిగి రాని పరిస్థితుల్లో తేమ శాతం నిబంధనల పేరుతో రైతుల పత్తిని కొనుగోలు చేయకపోవడం అన్యాయమన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వెంటనే సీసీఐ కొనుగోలు నిబంధనలను సడలించి 15 శాతం వరకు తేమ ఉన్న పత్తి ఉత్పత్తులను కూడా మద్దతు ధరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం అమలులో ఉన్న పత్తి కనీస మద్దతు ధర రైతులకు ఏమాత్రం గిట్టుబాటు కావడం లేదని, విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులు విపరీతంగా పెరిగిన నేపథ్యంలో రైతులకు పెట్టుబడులపై తగిన ఆదాయం లభించడం లేదన్నారు. అందువల్ల పత్తికి క్వింటాలుకు రూ.15,000 కనీస మద్దతు ధర ప్రకటించి, ప్రభుత్వమే పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో పత్తి కొనుగోలు సీజన్ ప్రారంభమైనప్పటికీ నేటి వరకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఒక్క క్వింటా పత్తిని కూడా మద్దతు ధరకు కొనుగోలు చేయకపోవడం కేంద్ర ప్రభుత్వ నిరక్ష్యానికి నిదర్శనమన్నారు. సీసీఐ వెంటనే కొనుగోలు కేంద్రాలను పూర్తిస్థాయిలో ప్రారంభించి, రైతుల నుంచి ఎలాంటి షరతులు, ఇబ్బందులు లేకుండా పత్తిని కొనుగోలు చేయాలని కోరారు.మరోవైపు కేంద్ర ప్రభుత్వం పత్తి దిగుమతులపై దిగుమతి సుంకాన్ని ఎత్తివేయడం వల్ల విదేశాల నుంచి తక్కువ ధరకు పత్తి దిగుమతి అవుతోందని, దీంతో దేశీయంగా పత్తి పండిస్తున్న రైతులకు సరైన ధర



లభించడం లేదని పేర్కొన్నారు. దేశీయ పత్తి రైతుల ప్రయోజనాలను కాపాడాలంటే దిగుమతి సుంకాలను తిరిగి విధించడంతో పాటు అవసరమైన మేరకు పెంచాలని డిమాండ్ చేశారు. ఒకవైపు దేశీయ రైతులను పత్తి సాగు చేయాలని ప్రోత్సహిస్తూ, మరోవైపు విదేశీ పత్తి దిగుమతులకు అవకాశం కల్పించడం కేంద్ర ప్రభుత్వ ద్వంద్వ విధానాలకు నిదర్శనమన్నారు.అలాగే కపాస్ కిసాన్ యాప్ ద్వారా పత్తి విక్రయాలకు సంబంధించి రైతులు ఎదుర్కొంటున్న సాంకేతిక, ఆచరణాత్మక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఆ యాప్‌ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. సాంకేతిక పరిజ్ఞానంపై పూర్తి అవగాహన లేని చిన్న, సన్నకారు రైతులు యాప్ నిబంధనల వల్ల ఇబ్బందులు పడుతున్నారని, పత్తి విక్రయ ప్రక్రియను సరళతరం చేసి రైతులకు నేరుగా కొనుగోలు కేంద్రాల్లో విక్రయించే అవకాశం కల్పించాలని అన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని, రైతులకు అండగా ఉంటామని చెబుతూ ఆచరణలో రైతాంగాన్ని సంక్షోభంలోకి నెట్టే విధానాలను అమలు చేస్తోందని విమర్శించారు. రైతుల పట్ల మొసలి కన్నీరు కారుస్తున్న బీజేపీ ప్రభుత్వ ద్వంద్వ నీతిని గ్రామగ్రామాన రైతాంగం ఐక్యంగా ఎండగట్టాలని పిలుపునిచ్చారు.ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం రైతుల వాస్తవ పరిస్థితులను గుర్తించి సీసీఐ నిబంధనలను సడలించాలని, 15 శాతం తేమ వరకు పత్తిని కొనుగోలు చేయాలని, క్వింటాలుకు రూ.15 వేల మద్దతు ధర ప్రకటించాలని, పత్తి దిగుమతి సుంకాన్ని తిరిగి విధించాలని, కపాస్ కిసాన్ యాప్‌ను రద్దు చేయాలని వర్ణ వెంకట్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు తెలంగాణ రైతాంగం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మిల్కూరి వాసుదేవ రెడ్డి,జిల్లా సహాయ కార్యదర్శి చెల్పూరి రాములు, మండల అధ్యక్ష కార్యదర్శులు కాయిత లింగారెడ్డి, శీలం అశోక్, జిల్లా కమిటీ సభ్యులు తిప్పర బోయిన శ్రీకాంత్, కెవిపిఎస్ ఉపాధ్యక్షులు వడ్లూరి కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంటలో ఘనంగా భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

.జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) 47వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంగళవారం రోజున జమ్మికుంట మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డివైఎఫ్ఐ కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేష్ పటేల్ సంఘం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యువజన ఉద్యమ ప్రస్థానాన్ని, సంఘం ఆవిర్భావ లక్ష్యాలను, యువత హక్కుల సాధన కోసం నిర్వహించిన పోరాటాలను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా నరేష్ పటేల్ మాట్లాడుతూ 1980 నవంబర్ 1,2,3న పంజాబ్ రాష్ట్రంలోని లూథియానాలో దేశవ్యాప్తంగా ఉన్న వివిధ యువజన సంఘాల ఐక్యతతో భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డివైఎఫ్ఐ) ఆవిర్భవించిందని తెలిపారు. దేశంలోని యువతను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, యువత ఎదుర్కొంటున్న సమస్యలపై ఐక్యంగా పోరాడటంతో పాటు ప్రజాస్వామిక, లౌకిక, సమానత్వ విలువలతో కూడిన సమాజ నిర్మాణం కోసం ఈ సంఘం ఏర్పడిందని వివరించారు.47 సంవత్సరాల సుదీర్ఘ ప్రస్థానంలో డివైఎఫ్ఐ అనేక ఆటుపోట్లను ఎదుర్కొంటూ యువత హక్కుల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తోందని అన్నారు. నిరుద్యోగం, విద్య, ఉపాధి, సామాజిక న్యాయం, ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ వంటి అంశాలపై దేశవ్యాప్తంగా అనేక ఉద్యమాలు నిర్వహించి యువత గొంతుకగా నిలుస్తోందని పేర్కొన్నారు.



యువతను కేవలం ఉద్యోగాల కోసం ఎదురుచూసే వారిగా కాకుండా సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అక్రమాలు, దోపిడీ, వివక్షపై ప్రశ్నించే చైతన్యవంతమైన పౌరులుగా తీర్చిదిద్దడమే డివైఎఫ్ఐ లక్ష్యమని తెలిపారు.నేటి సమాజంలో నిరుద్యోగ సమస్య యువత భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి సంవత్సరం లక్షలాది మంది విద్యార్థులు చదువులు పూర్తి చేసుకుని ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నప్పటికీ తగిన ఉపాధి అవకాశాలు లభించడం లేదన్నారు.ఎన్నికల సమయంలో యువతకు ఇచ్చిన ఉద్యోగ హామీలను అమలు చేయాలని, ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలన్నింటినీ తక్షణమే భర్తీ చేయాలని, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు జేశ్వంత్ ,నాయకులు రంజిత్,సిద్ధార్థ్,రోహిత్,రిజ్వాన్,రియాన్,రామ్,నితిన్,నాగరాజు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంటలో ఆర్టీఐ సమాచారం లీక్ కలకలం

అధికారులపై చర్యలు తీసుకోవాలని విద్యార్థి నాయకుడి డిమాండ్

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త:

సమాచార హక్కు చట్టం (ఆర్.టి.ఐ) ద్వారా దరఖాస్తు చేసిన ఫిర్యాదుదారుడి వివరాలను గోప్యంగా ఉంచాల్సిన అధికారులే వాటిని ఇతరులకు చేరవేయడంపై జమ్మికుంట మండల విద్యార్థి నాయక సంఘం నాయకుడు నల్లగాష హరీష్ యాదవ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక విద్యాశాఖ కార్యాలయంలో ఫిర్యాదుల వివరాలకు భద్రత లేకపోవడంపై ఆయన మండిపడుతూ, కిడ్జీ ప్రైవేట్ పాఠశాలపై ఆర్టీఐ ద్వారా తాము చేసిన ఫిర్యాదు వివరాలు కోరవల్లి జడ్పీహెచ్ఎస్ హెడ్ మాస్టర్ శ్రీనివాస్ రెడ్డికి సీఆర్పీ ద్వారా ఎలా చేరాయని నిలదీశారు. ఫిర్యాదు చేసిన విషయం బయటకు పొక్కడం, ఆ వెంటనే హెడ్ మాస్టర్ శ్రీనివాస్ రెడ్డి ఫోన్ చేసి మాట్లాడటం అనేక అనుమానాలకు తావిస్తోందని, ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారులు సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. విచారణలో తప్పు తేలితే ఎంఈఓతో పాటు హెడ్ మాస్టర్ శ్రీనివాస్ రెడ్డిని తక్షణమే సస్పెండ్ చేయాలని, ఇందులో ప్రమేయం ఉన్న సీఆర్పీ



పాత్రపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ కార్యాలయాల్లో జరిగే తప్పులను ప్రశ్నిస్తే ఫిర్యాదుదారుల వివరాలు లీక్ చేసి వారిపై ఒత్తిడి తెచ్చే పరిస్థితులు సృష్టించడం సమంజసం కాదని, ఆర్.టి.ఐ ద్వారా ప్రశ్నించడం పౌరుల హక్కని, దాన్ని నీరుగార్చి ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని హెచ్చరించారు. విద్యాశాఖలో ఈ బాధ్యతారాహిత్యానికి అడ్డుకట్ట పడకపోతే, ఈ విషయాన్ని మరింత తీవ్రంగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆయన స్పష్టం చేశారు.



శబరిమల భక్తులకు ఆర్టీసీ ప్రత్యేక టూర్ ప్యాకేజీ

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త

:హుజూరాబాద్ డిపో ఆర్టీసి ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి భక్తుల కోసం శబరిమల ప్రత్యేక టూర్ ప్యాకేజీని ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ దయాకర్ తెలిపారు. సూపర్ లగ్జరీ బస్సులో 36 సీట్లతో 3,600 కిలోమీటర్ల మేర ఈ ఆధ్యాత్మిక ప్రయాణం సాగనుంది. ఈ యాత్ర 0801 2027 సాయంత్రం 6 గంటలకు ప్రారంభమై, 15012027 సాయంత్రం 6 గంటలకు ముగియనుంది. ఒక్కొక్కరికి ఛార్జీ కింద రూ. 6,600 నిర్ణయించడం జరిగిందని, మరిన్ని వివరాలు మరియు బుకింగ్ కోసం 9959225924, 7382847269 ఫోన్ నంబర్లలో సంప్రదించాలని అధికారులు సూచించారు.

విద్యాధికారికి సర్పంచ్ ఘనసన్మానం



.వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలము దేశాయిపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళ వారం మండల విద్యాధికారి ఎస్ శోభా రాణి ఇండియా లీడర్షిప్ అవార్డు అందుకున్న సందర్భంగా ఆమెను ఆ గ్రామ సర్పంచ్ యాసర్ల శ్రీనివాస్ ,ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తిరుమల,కార్యదర్శి రాజు,అంగన్వాడీ టీచర్ రమాదేవి,విద్యా కమిటీ చైర్మన్ పూదరి శ్రీనివాస్ పూలమాల వేసి,శాలువాతో ఘనంగా సన్మానించారు.

ఇందుర్తి లో ఘనంగా ఖేత్ బచావో అభియాన్

చిగురుమామిడి, ప్రభాత వార్త :



చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి రైతువేదికలో రైతుల సంక్షేమం, వ్యవసాయ భూముల పరిరక్షణ, స్థిరమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమాన్ని మంగళవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు.ముఖ్య అతిథులు జిల్లా వ్యవసాయ అధికారి చత్రు నాయక్ మాట్లాడుతూ ఖేత్ బచావో అభియాన్ ద్వారా వ్యవసాయ భూముల పరిరక్షణ, నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవడం, సహజ వనరులను సంరక్షించడం, రసాయనాల వినియోగాన్ని సమతుల్యం చేయడం, పర్యావరణహితమైన స్థిరమైన వ్యవసాయ పద్ధతులను రైతుల్లో ప్రోత్సహించడం వంటి అంశాలపై అవగాహన కల్పించడం ప్రధాన ఉద్దేశ్యం అని తెలిపినారు. కేవీకే జమ్మికుంట శాస్త్రవేత్త వేణు గోపాల్ మాట్లాడుతూ ఆరోగ్యకరమైన నేల, సురక్షితమైన ఆహార ఉత్పత్తి రైతుల ఆర్థిక స్థిరత్వానికి భూమిని కాపాడుకోవడం ఎంతో అవసరమని తెలియచేయడం జరిగింది. ఎల్నినో కారణం గా నీటి లభ్యత కూడా తక్కువగా ఉంటుంది కాబట్టి తక్కువ నీటితో పండించే కూరగాయల సాగు చేయడం మంచిదని కార్యక్రమంలో వివరించారు.ఏడీఏ ఎన్ శ్రీధర్ వ్యవసాయంలో ఆధునిక సాంకేతిక పద్ధతుల వినియోగం, నేల ఆరోగ్య పరిరక్షణ, పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు తదితర అంశాలపై వారు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చింతపూల నరేందర్ పాక్స్ చైర్మన్ చిటుమల్ల రవీందర్ మాట్లాడుతూ వ్యవసాయ భూమిని కాపాడటం అంటే కేవలం ప్రస్తుత పంటను కాపాడటం మాత్రమే కాకుండా, భవిష్యత్ తరాలకు సారవంతమైన నేలను, సురక్షితమైన ఆహారాన్ని అందించేందుకు బాధ్యత వహించడం అని పేర్కొన్నారు. రైతులు సమిష్టిగా భూమి, నీరు, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారి టి పున్నం చందర్, పీఏసీఎస్ డైరెక్టర్లు, ఏఈఓలు సతీష్, ప్రణయ్ హాజరయ్యారు.

ఉపాధి హామీ పనులు వేగవంతం చేయాలి....

ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి..

ప్రతి ఇంటికీ ఇంకుడు గుంత నిర్మించేలా ప్రోత్సహించాలి.. జడ్పీ సీఈవో కె.నరేందర్



సుల్తానాబాద్, ప్రభాతవార్త: మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని జిల్లా పరిషత్ సీఈవో కె.నరేందర్ సూచించారు. మంగళవారం సుల్తానాబాద్ మండల పరిషత్ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని వివిధ రికార్డులను పరిశీలించి నిర్వహణ తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ పథకం సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యోగులందరూ సమయపాలన పాటిస్తూ సకాలంలో కార్యాలయాలకు హాజరుకావాలని ఆదేశించారు. ప్రజావాణిలో ప్రజల నుంచి అందిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచకుండా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా వారి సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని స్పష్టం చేశారు. అనంతరం ఉపాధి హామీ పథకం అమలుపై సమీక్షిస్తూ గ్రామాల్లో జలసిరి పనులను మరింత వేగవంతం చేయాలని ఆదేశించారు. భూగర్భ జలాల పరిరక్షణకు ప్రతి ఇంట్లో ఇంకుడు గుంత నిర్మించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించి ప్రోత్సహించాలని తెలిపారు. ప్రతి గ్రామంలో పంట కుంటలు, నీటి కుంటల నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. తద్వారా వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాల పెంపునకు కృషి చేయాలని పేర్కొన్నారు.ఉపాధి హామీ పథకంలో నిర్దేశించిన కూలీల లక్ష్యాన్ని చేరుకునేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జాబ్ కార్డులు లేని వారు ఉపాధి పనులు చేసేందుకు ఆసక్తి చూపితే వారికి వెంటనే కొత్త జాబ్ కార్డులు జారీ చేయాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఉపాధి అవకాశాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అలాగే కొత్తగా మంజూరైన విలేజ్ ఆర్గనైజేషన్ (వీవో) భవనాల నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించి నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ పథకాల లక్ష్యాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఎంపీడీవో నీలగిరి దివ్యదర్శన్ రావు, ఎంపీఓ ఈ.మోనిక, కార్యాలయ పర్యవేక్షకులు ఫక్రుద్దీన్, ఏపీవో మల్లీశ్వరి, ఉపాధి హామీ జూనియర్ ఇంజినీర్ రాజ్ కుమార్, కార్యాలయ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

యాసంగిలో ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలి

మండల వ్యవసాయ అధికారిణి టీ. ప్రత్యూష



జూలపల్లి,ప్రభాతవార్త: యాసంగి సీజన్ లో రైతులు తక్కువ నీటితో సాగయ్యే ఆరుతడి పంటలను ఎంచుకోవాలని మండల వ్యవసాయ అధికారిణి టీ.ప్రత్యూష సూచించారు.ఈ మేరకు మంగళవారం మండలంలోని తేలు కుంట,, అబ్బాపూర్ గ్రామాలలో రైతులకు ఆరుతడి పంటల సాగు, పంట మార్పిడి పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఏవో ప్రత్యూష మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం వలన నీటి ఎద్దడిని దృష్టిలో ఉంచుకొని వరికి ప్రత్యామ్నాయంగా పెసర, మినుము, మొక్కజొన్న, శనగ, వేరుశనగ, జొన్న, పొద్దు తిరుగుడు, నువ్వులు వంటి ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎఈఓ లు జి. రాజేష్,జి. కిరణ్మయి, ఆయా గ్రామాల సర్పంచులు నాంపల్లి సంపత్ కుమార్, దండే వెంకటేశ్వర్లు, ఉప సర్పంచులు దావు సంపత్ రెడ్డి, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అనుమతులు లేని ప్లాట్ల విక్రయాలపై చర్యలు తీసుకోవాలి

మాజీ ఎన్ ఎస్ యూఐ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బండారి సునీల్ గౌడ్ .. శాంతినగర్ వెంచర్‌పై కలెక్టర్‌కు వినతిపత్రం



పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి మున్సిపాలిటీలోని 2వ వార్డు శాంతినగర్‌లో వ్యవసాయ భూమిని నిబంధనలకు విరుద్ధంగా వెంచర్‌గా మార్చి ప్లాట్లు అమ్ముతున్నారనే ఫిర్యాదుపై అధికారులు తక్షణమే స్పందించాలని మాజీ ఎన్ ఎస్ యూఐ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు బండారి సునీల్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ అంశంపై జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన ఆయన, సంబంధిత ప్రభుత్వ శాఖల అనుమతులు లేకుండానే కొందరు భూ యజమానులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్లాట్ల విక్రయాలు చేస్తున్నారని ఆరోపించారు. డీటీసీపీ, మున్సిపాలిటీ లేఅవుట్ అనుమతులు తీసుకోకపోవడం, లేఅవుట్ ఫీజులు, నాలా భూ మార్పిడి రుసుములు ప్రభుత్వానికి చెల్లించకపోవడం నిబంధనల ఉల్లంఘనేనని పేర్కొన్నారు. రెరా నిబంధనలు పాటిస్తున్నారా లేదా అన్నది కూడా పరిశీలించాలని కోరారు. అనధికార లేఅవుట్ల కారణంగా ప్రభుత్వ ఖజానాకు ఆదాయం తగ్గడమే కాకుండా, అక్కడ స్థలాలు కొనేవారు రిజిస్ట్రేషన్, భవన నిర్మాణ అనుమతుల సమయం లో న్యాయపరమైన చిక్కులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని తెలిపారు. అందువల్ల మున్సిపల్ కమిషనర్, తహశీల్దార్, డీటీసీపీ అధికారులతో కలిపి సంయుక్తంగా విచారణ జరిపించాలని కలెక్టర్‌ను కోరారు. వెంచర్‌కు సంబంధించిన అనుమతులు, భూ మార్పిడి పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేసి, ఆరోపణలు నిజమని తేలితే ప్లాట్ల విక్రయాలను ఆపడంతో పాటు సంబంధిత భూ యజమానులు, వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

ఉద్యోగుల డిమాండ్లపై ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలి

తెలంగాణ టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి ప్రొఫెసర్ తిరుణగరి జ్యోస్నన్ హెచ్ ఎం .. సమ్మె శిబిరాన్ని సందర్శించి మద్దతు



పెద్దపల్లి, ప్రభాతవార్త: నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించి వారికి న్యాయం చేయాలని తెలంగాణ తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి ప్రొఫెసర్ తిరుణగరి జ్యోత్స్న కోరారు. మంగళవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఎదుట నిరసన సమ్మె నిర్వహిస్తున్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను కలిసి టీడీపీ తరపున సంఘీభావం తెలిపారు. పెద్దపల్లి పార్లమెంట్ అధ్యక్షుడు సంజయ్ కుమార్, జిల్లా పార్టీ అధ్యక్షుడు అక్కపాక తిరుపతితో కలిసి సమ్మె శిబిరానికి వెళ్లి ఉద్యోగులకు మద్దతు తెలిపారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఉద్యోగులను క్రమబద్ధీకరించడంతో పాటు వారి వేతనాలను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. మహిళా సిబ్బందికి కేడర్‌తో సంబంధం లేకుండా 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు కల్పించాలని కోరారు. విధి నిర్వహణలో ఉద్యోగి ప్రాణాలు కోల్పోతే బాధిత కుటుంబానికి రూ.20 లక్షల ఎక్స్‌గ్రేషియా అందించి, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లను పట్టించుకోకుంటే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో విస్తృత స్థాయిలో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఏడుకొండలు, కోటగిరి పాపయ్య, మహిళా నాయకురాళ్లు షరీఫా, అంజలి, పెరిక శ్రీనివాస్, పెరక సుధాకర్, కుక్క సుధాకర్‌తో పాటు ఇతర నాయకులు, కార్యకర్తలు, ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు పాల్గొన్నారు.

పెద్దపల్లి వార్త



గౌడ, గీత కార్మికులు, యువత సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

పెద్దపల్లి, ప్రభాతవార్త: తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడిగా బోల్గం రవీందర్ గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు బీసీడీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గట్టు రామచంద్ర రావు మంగళవారం నియామక పత్రాన్ని అందజేశారు. సంఘం ఆశయాలు, లక్ష్యాలకు అనుగుణంగా పనిచేస్తూ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని, సంఘం అభివృద్ధికి కృషి చేయాలని నియామక ఉత్తర్వుల్లో సూచించారు. ఈ నియామకం తక్షణమే అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రవీందర్ గౌడ్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగించిన గట్టు రామచంద్ర రావుకు కృతజ్ఞతలు తెలిపారు. గౌడ కార్మికులు, గీత కార్మికులు, యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షుడు గుండాల మల్లేశం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్యాల రాములు గౌడ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

ఆపదలో కుటుంబానికి అండగా నిలిచిన జీవన్ జ్యోతి బీమా

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ సబితం శాఖ అధికారులు అగ్గి శ్రావణ్ కుటుంబానికి రూ.2 లక్షల పరిహారం అందజేత

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన పథకం ద్వారా పేద కుటుంబాలకు ఆర్థిక భద్రత లభిస్తోందని ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అధికారులు పేర్కొన్నారు. పెద్దపల్లి మండలంలోని సబితం శాఖలో ఖాతా కలిగిన అగ్గి శ్రావణ్ జీవన్ జ్యోతి బీమా పథకంలో చేరి ఉండగా, ఆయన మరణానంతరం బీమా నిబంధనల మేరకు ఎల్ ఐ సీ ఆఫ్ ఇండియా మంజూరు చేసిన రూ.2 లక్షల పరిహారం చెక్కును సోమవారం కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులు మాట్లాడుతూ స్వల్ప ప్రీమియంతో లభించే ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజనతో పాటు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజనలోనూ ప్రజలు సభ్యత్వం తీసుకోవాలని కోరారు. తక్కువ ఖర్చుతో బీమా రక్షణ పొందడం వల్ల కుటుంబంలో ఆపద సంభవించినప్పుడు ఆర్థిక ఇబ్బందులను కొంతవరకు అధిగమించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ రమేష్, అసిస్టెంట్ మేనేజర్ దేవాన్ష్, క్యాషియర్ సదయ్య, ఇతర బ్యాంకు సిబ్బంది, లబ్ధిదారుని కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



రాబోయే రోజుల్లో తీవ్రత కరువు పరిస్థితులు

నీటిని పొదుపుగా వాడడం అలవాటు చేసుకోవాలి.. చొప్పదండి సహకార సంఘ చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త: ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం లో భాగంగా మంగళవారం మండలం లోని గుమ్లపూర్ గ్రామం లో స్మార్ట్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి మండల కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి సింగిల్ విండో చైర్మన్ ఇప్ప శ్రీనివాస్ రెడ్డి హాజరై ప్రజా ప్రభుత్వం ద్వారా రేవంత్ రెడ్డి నాయకత్వం లో అర్హులైన ప్రతి పేద మధ్యతరగతి కుటుంబాలకు రేషన్ కార్డు లతో పాటు దేశం లో ఏ రాష్ట్రం లో లేని విధంగా సన్నబియ్యాన్ని పంపిణీ వారి కడుపు నింపుతున్నారు గత బరాస ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారం లో ఒక్క రేషన్ కార్డు ఇచ్చిన పాపానపోలేదన్నారు. మన చొప్పదండి శాసన సభ్యులు కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మేడిపల్లి సత్యం కృషి, పట్టుదలతో నియోజక వర్గం లో అన్ని రంగాల్లో అభివృద్ధి దిశగా సాగుతుందని ముఖ్యంగా చొప్పదండి మండలం అభివృద్ధి పథం లో ముందుకు దూసుకెళ్తుందని కొనియాడారు ఎల్ నినో ప్రభావంతో రాబోవు రోజుల్లో తీవ్రమైన కరువు ఏర్పడనుందని నీటి నిలువలు తగ్గి సాగునీటికి తాగునీటికి ఇబ్బందులు ఏర్పడే అవకాశం ఉన్నందున దాని ప్రభావాన్ని కొంతమేర తగ్గించడానికి నీటిని పొదుపుగా వాడుకోవాలని, నీటి అవసరం తక్కువగా ఉండే ఆరుతడి పంటలను సాగుచేయాలని కోరి గ్రామం లో ప్లాస్టిక్ పదార్థాలను నిషేధించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. అనంతరం అధికారులతో కలిసి స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసి చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం చేస్తున్న అభివృద్ధి పనులకు, ప్రజా ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై 10వ వార్డు సభ్యులు మండల తిరుపతి, మండల గంగయ్య కాంగ్రెస్ పార్టీ లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి. ఈ కార్యక్రమనికి సబద్యక్షత వహించిన గ్రామ సర్పంచ్ లింగాల ఆనంద్, ఉప సర్పంచ్ ఇనుకొండ రమణ రెడ్డి, చొప్పదండి మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య గౌడ్, వార్డ్ సభ్యులు, నాయకులు నెరుమట్ల మల్లేశం, మండల లచ్చయ్య, మునిగాల సుధాకర్ గౌడ్, కొలపురి శ్రీకాంత్, కడారి శంకర్, నల్లాల అఖిల్, ఎం డి రజాక్, ప్యాక్స్ డైరెక్టర్ గణపతి రెడ్డి, గ్రామ ప్రజలు నాయకులు,కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆపదలో ఉన్న కుటుంబానికి ఆర్థిక సహాయం..

రామడుగు ప్రభాతావార్త: ఒక మనిషి మరణం ఒక కుటుంబానికి తీరని లోటు.. అలాంటి సమయంలో ఆ కుటుంబానికి అండగా నిలవడం సమాజంగా మనందరి బాధ్యత.వివరాల్లోకి వెళితే మండలం లోని రుద్రారం గ్రామానికి చెందిన నెల్లి పెద్ద శ్రీను మరణించడంతో ఆయన కుటుంబం తీవ్ర విషాదంలో మునిగిపోయింది. అప్పటికే నిరుపేద కుటుంబం కావడంతో, కనీసం అంత్యక్రియలు నిర్వహించడానికి కూడా ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలిసి పలువురు మానవతావాదులు స్పందించారు. ఈ దయనీయ పరిస్థితిని గుర్తించిన రుద్రారం మాజీ ఎంపీటీసీ గుర్రం దేవిక రాజశేఖర్ మానవతా దృక్పథంతో ముందుకొచ్చి, దాతల సహకారంతో రూ.50,000 ఆర్థిక సహాయాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో రుద్రారం గ్రామ సర్పంచ్ భీమ యశోద ఈశ్వర్, ఉపసర్పంచ్ పర్షరాములు,మాజీ ఉప సర్పంచ్ రంగు గోపాల్ వార్డు సభ్యులు సైతం తమవంతు సహకారాన్ని అందించి ఈ మంచి కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. గ్రామంలోని పలువురు దాతలు అందించిన విరాళాలతో సేకరించిన రూ.50,000 మొత్తాన్ని కుటుంబ సభ్యులకు మంగళవారం నాడు అందజేశారు. మనిషి సంపాదించే ఆస్తులు, అంతస్తుల కంటే ఆపదలో



ఉన్న మరో మనిషికి అందించే సహాయమే ఎంతో విలువైనది. ఒక కుటుంబం కస్నీటిలో ఉన్నప్పుడు వారికి ఓదార్పునివ్వడం, కష్టకాలంలో ఆర్థికంగా చేయూతనివ్వడం నిజమైన మానవత్వం. ఈ ఆపద సమయంలో స్పందించి కుటుంబానికి అండగా నిలిచిన గుర్రం దేవిక రాజశేఖర్, గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు విరాళాలు అందించిన ప్రతి దాతకు కుటుంబ సభ్యులు, గ్రామస్థులు హృదయపూర్వక కృతజ్ఞతలు.

రైతాంగాన్ని ఆదుకోవడానికి కరువు సహాయం అందించాలి

ఎండిపోయిన పంటలను పరిశీలించిన సిపిఐ బృందం. సిపిఐ మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి

రామడుగు, ప్రభాత వార్త : రాష్ట్రంలో ఎల్. ని.నో ప్రభావం మూలంగా తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడ్డ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తక్షణమే జాతీయ విపత్తుగా ప్రకటించి,కరువు సహాయ చర్యలు చేపట్టడానికి ప్రత్యేక నిధులు కేటాయించాలని సిపిఐ సీనియర్ నాయకులు,మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు.రాష్ట్ర వ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో కరువు ప్రాంతాలలో సిపిఐ బృందాలు పర్యటిస్తున్న నేపథ్యంలో మంగళవారం కరీంనగర్ జిల్లా రామడుగు మండలం మోతే గ్రామంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ తో కలిసి చాడ వెంకటరెడ్డి ఎండిపోయిన పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కరువు పరిస్థితులు స్పష్టంగా కనబడుతున్నాయని వర్షపాతం తక్కువ నమోదు కావడం మూలంగా రైతులు వేసిన పంటలు ఎండిపోతున్నాయని ఎకరానికి 30 నుండి 50 వేల వరకు పెట్టుబడులు పెట్టి వరి పంట వేస్తే సాగునీరు అందక వర్షాలు కురవక ఆ పంటలు ఎండిపోతున్నాయని రామడుగు మండలం మోతే గ్రామానికి చెందిన లత అనే మహిళ ఒక ఎకరం పదిహేను గుంటలవరి వేస్తే పూర్తిగా ఎండిపోయి తీవ్ర నష్టం వాటిల్లిందని తమతో ఆవేదన వ్యక్తం చేసిందన్నారు. మెట్ట ప్రాంతాలకు సాగునీరు అందించడానికి గోదావరి జలాలను ఎత్తిపోతల ద్వారా అందించాలని కీర్తిశేషులు చీఫ్ ఇంజనీరు శివరామకృష్ణయ్య ఆనాడు ప్రతిపాదన చేసినప్పటికీ అమలుకు నోచుకోలేదని సిపిఐ మొదటి నుంచి పోరాటాలు చేస్తుందని, ఎల్నినో ప్రభావంపై రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నారని ఇటీవల అఖిలపక్ష సమావేశం కూడా నిర్వహించారని మరిన్ని సమావేశాలు,సమీక్షలు నిర్వహించి రైతులకు మేలు చేయాలన్నారు.క్షేత్రస్థాయిలో అధికారులు కరువు ప్రాంతాల్లో పర్యటించి ఆయా మండలాల్లో ఎండిపోయిన పంటలను పరిశీలించి నివేదికలు తయారుచేసి ప్రభుత్వానికి పంపాలని కంటి తుడుపు చర్యగా కేవలం కొన్ని మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించడం బాధాకరమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ బృందాలు కరువు ప్రాంతాలను పర్యటించి, రైతుల కష్టాలను ఎండిపోయిన పంటలను ప్రత్యక్షంగా తెలుసుకొని రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిస్తామని ఈనెల 10న అన్ని



జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నా నిర్వహిస్తున్నామని వెంకటరెడ్డి తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ మాట్లాడుతూ తీవ్రమైన కరువుతో కొట్టుమిట్టాడుతున్న ప్రాంతాలను గుర్తించడంలో అధికారులు వైఫల్యం చెందుతున్నారని,ఏసీ గదుల్లో కూర్చొని,కేవలం వర్షం పాత నమోదును దృష్టిలో పెట్టుకొని కరువు మండలాలను గుర్తించడం కారణమని, కరీంనగర్ జిల్లాలో కేవలం హుజూరాబాద్, కరీంనగర్ అర్బన్, కరీంనగర్ రూరల్ ప్రాంతాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రకటించడం హాస్యాస్పదమని, జిల్లా వ్యాప్తంగా అనేక మండలాల్లో సాగునీటి ఎద్దడి, కరెంటు సక్రమంగా అందించకపోవడం మూలంగా రైతుల పంటలు ఎండిపోయాయని, రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అధికారులను క్షేత్రస్థాయి పంటల పరిశీలనకు పంపించి పంటల నష్టాన్ని అంచనా వేసి జిల్లాలోని మిగతా మండలాలను కూడా కరువు మండలాలుగా ప్రకటించడానికి చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రైతుల పక్షాన సిపిఐ పోరాటాలకు సిద్ధం కాక తప్పదని శ్రీనివాస్ తెలిపారు.పంటల పరిశీలన కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి అందె స్వామి జిల్లా కార్యవర్గ కౌన్సిల్ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్,బోయిని అశోక్, గూడెం లక్ష్మీ,నాగెల్లి లక్ష్మారెడ్డి, కసిరెడ్డి సురేందర్ రెడ్డి,పిట్టల సమ్మయ్య, న్యాలపట్ల రాజు, సిపిఐ రామడుగు మండల కార్యదర్శి ఉమ్మెంతల రవీందర్ రెడ్డి, జిల్లా కౌన్సిల్ సభ్యులు కసి రెడ్డి మణికంఠ రెడ్డి, మచ్చ రమేష్,అందె చిన్న స్వామి,మాజీ మండల కార్యదర్శి గొడిసెల తిరుపతి గౌడ్,నాయకులు వేముల మల్లేశం, మచ్చ నర్సయ్య, గోలీ బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త



ఉపాధ్యాయులు సబ్జెక్టు వారీగా ప్రశ్నావళిని రూపొందించాలి

మల్యాల, ప్రభాతవార్త; పరాక్ పరీక్షల విధానంలో భాగంగా పాఠశాలల ఉపాధ్యాయులు వారి సబ్జెక్టుల వారీగా ప్రశ్నావళిని రూపొందించి, విద్యార్థులకు పరీక్షలను నిర్వహించేందుకు కృషి చేయాలని జగిత్యాల జిల్లా విద్యాధికారి రాము కోరారు, మంగళవారం మండలంలోని రామన్నపేట ప్రభుత్వ పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో మాట్లాడారు, 2027 సంవత్సరంలో జరగబోయే పరాక్ పరీక్ష విధానాన్ని అందరూ ఉపాధ్యాయులు తెలుసుకొని సబ్జెక్టులు వారిగా ప్రశ్నలు తయారుచేసి విద్యార్థులకు నేర్పించాలని, అదేవిధంగా ఈ నవంబర్ నెలలో హాజరు నెలలగా ప్రకటించడం జరిగిందని విద్యార్థులందరూ 100 పాఠశాలలకు వచ్చే విధంగా ఎఫ్ ఎల్ ఎన్ మిడ్ లైన్ పరీక్షలను సక్రమంగా జరపాలని సూచించారు, సమావేశంలో మండల విద్యాధికారి జయసింహారావు కాంప్లెక్స్ హెడ్మాస్టర్ శ్రీనివాస్, రిసోర్స్ పర్సన్స్ నాగేశ్వర్, మహిపాల్ పాల్గొన్నారు

ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతను ఏర్పాటు చేసుకోవాలి

రాజారం గ్రామ సర్పంచ్ గుర్రం విజయ్ కుమార్



మల్యాల, ప్రభాతవార్త; రాబోయే కరువును ఎదుర్కొనేందుకు ప్రతి ఒక్క ఇంటి యజమాని తమ ఇంటి వద్ద ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని మల్యాల మండలం రాజారం గ్రామ సర్పంచ్ గుర్రం విజయ్ కుమార్ కోరారు, ఎల్ నినో ప్రభావంతో రాష్ట్ర ప్రభుత్వం కరువు పరిస్థితులను అధిగమించడానికి కృషి చేస్తుందని, అందులో భాగంగా గ్రామ లో రైతులు పంట పొలాల వద్ద పంట కుంటలను, అదేవిధంగా, వర్షపు నీటిని వృధా చేయకుండా ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టి భూగర్భ జలాల పెంపునకు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు, నీటిని వృధా చేయ కుండా భూగర్భ జలాలను సంరక్షించుకోవడంతో పాటు సాగు తాగునీరు సమస్య తలెత్తకుండా కరువును తరిమికొట్టగలమని, గ్రామస్తులు సమిష్టిగా ఇంకుడు గుంతల నిర్మాణం , జలసిరితో పామ్ ఫండ్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని సర్పంచ్ విజయ్ కుమార్ కోరారు,

కళ్యాణ లక్ష్మీ, సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

మల్యాల ,ప్రభాతవార్త: మల్యాల మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం రాత్రి మండలానికి చెందిన పలువురు కళ్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయ నిధి లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అందజేశారు, ఈ సందర్భంగా 96 మంది లబ్ధిదారులకు 26 లక్షల 87 వేల విలువచేసే సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను, అదేవిధంగా 32 మంది కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు 32 లక్షల 3712 విలువ చేసే చెక్కులను పంపిణీ చేశారు, అనంతరం, ముత్యంపేటలో 10 లక్షల ఏజిఎస్ నిధులతో నిర్మించ తలపెట్టిన మహిళా సంఘ భవన నిర్మాణ పనులను, మల్యాల మండల కేంద్రంలో 16 వార్డులో డ్రైనేజీ నిర్మాణ పనులకు కూడా ఎమ్మెల్యే సత్యం భూమి పూజ చేశారు, కార్యక్రమంలో మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ తోపాటు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు , పలువురు సర్పంచులు పాల్గొన్నారు,



ప్రత్యామ్నాయ పంటలు వేయాలి

వరి సాగు వద్దు
జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్.
రుద్రంగి ప్రభాత వార్త

:ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. రుద్రంగి మండలం మానాలలో కేతు బచావో అభియాన్ రైతు నేస్తం కార్యక్రమాలు మంగళవారం నిర్వహించగా, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. సూపర్ ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సూచనల మేరకు రైతులు వరి సాగు చేయవద్దని సూచించారు. రిజర్వాయర్లలోని నీటిని తాగు నీటికి, జీవాల కోసం వినియోగించాలని తెలిపారు. భూగర్భ జలాలు గత ఏడాది తో పోలిస్తే ఇంకా లోతులోకి పడిపోయాయని అన్నారు. వరి సాగు చేస్తే నీరు బారీగా అవసరమని వెల్లడించారు. విద్యుత్ వినియోగం ఎక్కువగా ఉంటుందని అన్నారు. పొడి ఎండ వాతావరణంతో రాను రాను రాను భూగర్భ జలాలు తగ్గిపోతున్నాయని అన్నారు. మానాల రైతులు సాగులో ఆదర్శంగా నిలుస్తున్నారని, గత సీజన్లో ప్రత్యామ్నాయ పంటల సాగులో ముందున్నారని అభినందించారు. ప్రస్తుత సూపర్ ఎల్ నినో ప్రభావంతో



రైతులు నువ్వులు, వేరుశనగ, కూరగాయలు, ఆకుకూరలు, పప్పు ధాన్యాలు, ఆయిల్ ఫామ్ చేయాలని పిలుపునిచ్చారు.వీటి సాగు కోసం డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్లు వాడి నీటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఆయిల్ ఫామ్ కు టన్ను ధర ప్రస్తుతం 22 వేల 658 ఉందని వెల్లడించారు. అలాగే జిల్లాకు దగ్గర్లోనే సిద్దిపేటలో జిల్లాలో ఆయిల్ ప్లాన్ ఫ్యాక్టరీ ఉందని అన్నారు. ఎల్ నినో నేపథ్యంలో రైతులు, ప్రజలు నీటిని పొదుపుగా వాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ చెలుకల తిరుపతి, మండల ప్రత్యేక అధికారి, జిల్లా ప్రణాళిక శాఖ అధికారి సంపత్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి అష్టల్ బేగం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, తహసీల్దార్ పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాల సేవలు వినియోగించుకోవాలి

పిల్లలకు పోషకాహారం ఇవ్వాలి
జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్.
రుద్రంగి ప్రభాత వార్త

:అంగన్వాడీ కేంద్రాల సేవలు వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపునిచ్చారు.రుద్రంగి మండలం మానాల అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం 10 నిమిషాల కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముందుగా అంగన్వాడి కేంద్రంలో పిల్లల ఎత్తు బరువును పరిశీలిస్తుండగా తనిఖీ చేశారు. సామ్, మామ్ పిల్లలపై ఆరా తీశారు. అంగన్వాడీ కేంద్రంలో ఆరో వాటర్ యంత్రం పనితీరు, ఫ్యాన్లు, లైట్లు పరిశీలించారు. అలాగే ప్రాథమిక పాఠశాల ఆవరణలో మధ్యాహ్న భోజనం సిద్ధం చేస్తుండగా తనిఖీ చేశారు.తరగతి గదులు సైతం పరిశీలించారు.ఈ సందర్భంగా పోషణ మాసం ప్రాముఖ్యతను గర్భిణులు బాలింతలు పిల్లల తల్లిదండ్రులకు వివరించారు. పిల్లలకు అన్నప్రాసన చేశారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. ప్రతి మంగళవారం 10 నిమిషాలు కార్యక్రమాన్ని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్నామని తెలిపారు. కేంద్రాల సేవలు, వసతులు మెరుగు పరచడం, పోషకాహారం పంపిణీ, బాలల హక్కుల రక్షణ, వసతుల పెంపు తదితర అంశాలపై స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొనాలని సూచించారు. ప్రతి రోజూ తల్లిదండ్రులు బాధ్యతగా ఆరేళ్ల లోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు క్రమం తప్పకుండా తీసుకెళ్లాలని వారి ఎత్తు బరువు నమోదు చేయించాలని దానికి అనుగుణంగా పోషకాహారం అందించాలని సూచించారు. పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఇప్పటి నుంచే సరైన పోషకాహారం అందించాలని అన్నారు. దీంతో వారి బంగారు భవితకు బాటలు పడతాయని స్పష్టం చేశారు. ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి 10 వ తేదీ వరకు అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల వివరాలను ఆన్లైన్లో నమోదు చేయాలని, ఆరోగ్య కార్డులో నమోదు చేయాలని ఆదేశించారు. నీటిని వేడి చేసి చల్లార్చి తాగించాలని తెలిపారు. టాయిలెట్ వెళ్లిన తరువాత పిల్లలు చేతులు శుభ్రం చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. బాలామృతంతో పిల్లలకు ఇష్టమైన కేకులు, లడ్డూలు, బిస్కెట్లు ఇతర ఆహార పదార్థాలు తయారు చేసి ఇవ్వాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాలకు నిత్యం పంపించడంతో పిల్లలకు పోషకాహారం అందుతుందని, ఆట, పాటలు బొమ్మల ద్వారా విద్య బుద్దులు చెపుతారని వివరించారు.



బాలల మొదటి వెయ్యి రోజుల దశ కీలకమని, వారికి సరైన పోషకాహారం ఇంట్లో సైతం ఇవ్వాలని అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శిబిరం నిర్వహించి మహిళలు, గర్భిణులకు వైద్య పరీక్షలు చేయాలని మందులు అందించాలని ఆదేశించారు. గర్భిణులు నార్మల్ డెలివరీకి ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మహిళలు ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలిరక్త హీనతతో ఉన్న మహిళలు ప్రతి ఆరు నెలల ఒకసారి రక్త పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గర్భిణులు, బాలింతలు, మహిళలు తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని సూచించారు. ఆకుకూరలు, కూరగాయలు, నువ్వులు, బెల్లం, మునగ ఆకులు, కాయలు ఆహారంలో భాగం చేసుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత పై ప్రత్యేకత పెట్టారని తెలిపారు.ఎదుగుదల లోపాలు గల పిల్లలకు డీఈఐసీ కేంద్రంలో సేవలుఎదుగుదల లోపాలు గల పిల్లలు, చెవిటి, మూగ, మానసిక బుద్ధి మాంద్యం గల, నడవలేని వాళ్లు, పుట్టుకతో వచ్చే లోపల గల పిల్లలు, మెదడు సంబంధించిన సమస్యలు, సరిగా మాట్లాడాలని పిల్లలు, రక్తహీనత పోషకాహారం లోపం గల పిల్లలను అంగన్వాడీ కేంద్రాల వారి సమాచారంతో వైద్యులు వివిధ పరీక్షలు చేసి పిల్లలలోని లోపాన్ని గుర్తిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఆర్ బీ ఎస్ కే వాహనం ద్వారా వేములవాడ ఏరియా ఆసుపత్రిలోని డీఈఐసీ కేంద్రానికి తరలించి వైద్య సేవలు అందిస్తారని వెల్లడించారు. అలాగే కరీంనగర్ లో ఎన్ ఆర్ సీ కేంద్రంలో సేవలు అందిస్తారని, ఉన్నత వైద్య సేవలు హైదరాబాద్ లో అందిస్తారని వెల్లడించారు. మానాలలోని టీజీ టీ డబ్ల్యూ యూ ఆర్ జే సీ గర్ల్స్ విద్యాలయంలో విద్యుత్, నీటి సరఫరా పనులు పూర్తి చేయిస్తున్నామని తెలిపారు. త్వరలోనే ప్రారంభిస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా ప్రణాళిక శాఖ అధికారి సంపత్ కుమార్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి లక్ష్మీ ్మరాజం, జిల్లా వైద్యాధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, తహసీల్దార్ పుష్పలత, సర్పంచ్ శంకర్ తదితరులు ఉన్నారు.

మట్టి కోసం అధికారుల చుట్టూ ప్రదక్షిణలు

రెండు నెలలుగా నిలిచిపోయిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణం.
. అనుమతించని అధికారులు.
.ప్రభాత వార్త కోనరావుపేట

పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకం కొందరు లబ్ధిదారులకు సమస్యగా మారుతోంది. ఇంటి నిర్మాణానికి అవసరమైన మట్టి అందక జై సేవాలాల్ భూక్యా రెడ్డి తండాకు చెందిన లకావత్ సునీత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇందిరమ్మ ఇల్లు మంజూరైనప్పటికీ నిర్మాణానికి అవసరమైన మట్టి కోసం రెండు నెలలుగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా సమస్య పరిష్కారం కావడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మట్టి తీసుకెళ్లేందుకు ఫారెస్ట్ అధికారులు అభ్యంతరాలు తెలుపుతుండటంతో ఇంటి నిర్మాణ పనులు గత రెండు నెలలుగా పూర్తిగా నిలిచిపోయాయని తెలిపారు.ఇప్పటికే పలుమార్లు సంబంధిత అధికారులను కలిసి తన సమస్యను వివరించినా స్పందన లేదని వాపోయారు. ప్రభుత్వం ఇల్లు మంజూరు చేసినా నిర్మాణానికి అవసరమైన మట్టే అందుబాటులో లేకపోతే ఇల్లు ఎలా పూర్తి చేసుకోవాలని ప్రశ్నిస్తున్నారు. రెండు నెలలుగా



పనులు ఆగిపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు.ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, రెవెన్యూ, ఫారెస్ట్ శాఖల అధికారులు స్పందించి సమన్వయంతో సమస్యను పరిష్కరించాలని కోరారు. నిబంధనల ప్రకారం మట్టి తీసుకునేందుకు అవసరమైన అనుమతులు కల్పించి, రెండు నెలలుగా నిలిచిపోయిన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులు తిరిగి ప్రారంభమయ్యేలా చర్యలు తీసుకోవాలని లకావత్ సునీత విజ్ఞప్తి చేశారు.

వేములవాడ వార్త

ఎస్సీ కమ్యూనిటీ భవనం కోసం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కి వినతి పత్రం అందజేత

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయినపల్లి మండలం కోరేం గ్రామానికి చెందిన ఎస్సీ కులస్తులు ఎస్సీ కమ్యూనిటీ భవనం కావాలని కోరుతూ చొప్పదండి ఎమ్మెల్యే డాక్టర్ మేడిపల్లి సత్యం కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం సానుకూలంగా స్పందించి త్వరలోనే ఎస్సీ కమ్యూనిటీ హాల్ సాంక్షన్ చేపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మనబోయిన సువీన్ యాదవ్, మాజి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వన్నెల రమణారెడ్డి, మాజీ ఎంపీటీసీ అక్కెనపల్లి ఉపేందర్. కాంగ్రెస్ నాయకులు కొలుపుల ప్రవీణ్. కోరెం గ్రామ ఎస్సీ కుల సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

జోగాపూర్ లో ఆర్ఎంపీ వైద్యుడికి దేహశుద్ధి

చందుర్తి : ప్రభాతవార్త

చందుర్తి మండలం జోగాపూర్ గ్రామంలో ఆర్ఎంపి వైద్యుడికి గ్రామ యువకులు దేహశుద్ధి చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సదరు ఆర్ఎంపీ వైద్యుడు మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతోపాటు హిందూ దేవుళ్లను కించపరిచే విధంగా మాట్లాడడంతో యువకులు సదరు వైద్యుని నిలదీసి దేహశుద్ధి చేసినట్టు తెలిసింది. గత వారం రోజుల క్రితం దుర్గామాత శోభాయాత్రలో అమ్మవారి ఊరేగింపును వ్యతిరేకించడంతోపాటు శోభయాత్రలో నృత్యాలు చేస్తున్న మహిళలను కించపరిచే విధంగా మాట్లాడగా యువకులు ఆవేశంతో ఆర్.ఎం.పి ని నిలదీసి ప్రశ్నించారు. సదరు ఆర్.ఎం.పి గ్రామ నివాసి కాకపోవడంతో గ్రామం నుండి వైద్యశాలను. మందుల దుకాణంను ఖాళీ చేయాలని గ్రామస్తులందరూ గ్రామపంచాయతీలో తీర్మానం చేశారు.

యాసంగి పంటల సాగు పై రైతులకు అవగాహన

చందుర్తి: ప్రభాతవార్త



చందుర్తి రైతు వేదికలో ఎల్నినో ప్రభావం నేపథ్యంలో యాసంగి సాగుపై రైతులకు మంగళవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.నీటి కొరతను దృష్టిలో ఉంచుకొని అధిక నీటి అవసరమున్న పంటల సాగుపై పునరాలోచించాలని, పరిస్థితులకు అనుగుణంగా పప్పుధాన్యాలు, నూనెగింజలు, స్వల్పకాలిక పంటలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. నీటి వనరులు పరిమితంగా ఉన్న ప్రాంతాల్లో క్రాప్ హాలిడే అంశాన్ని పరిశీలించాలని, అందుబాటులో ఉన్న నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవాలని రైతులకు తెలిపారు.వరి లో పంట అవశేషాలని కాల్చవద్దని, వాటిని భూమిలోనే కలియదున్నడం ద్వారా సేంద్రియ కార్బనం పెరుగుతుందని తెలిపారు.వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పంట సాగు చేసి లాభాలు పొందాలని సూచించారుఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రవీందర్ సర్పంచ్ పులి సత్యం. ఏడిఏ రామారావు మండల వ్యవసాయ అధికారి దుర్గరాజు. ఎంపీడీఓ రాధ. తాసిల్దార్ భూపతి. విద్యుత్ శాఖ ఏఈ పృథ్వీ వ్యవసాయ విస్తరణ అధికారి ప్రవీణ్ వివిధ శాఖల అధికారులు, రైతులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల రహిత గ్రామమే లక్ష్యం

చందనాపూర్‌లో గ్రామ పాలకవర్గం కీలక నిర్ణయం
బెల్ట్ షాపుల పూర్తిస్థాయి మూసివేత
నిబంధనలు ఉల్లంఘిస్తే రూ.10 వేల జరిమానా
సమాచారం అందిస్తే రూ.3 వేల ప్రోత్సాహక బహుమతి
సర్పంచ్ కొండా మంజుల శ్రీనివాస్ పటేల్

రామగిరి ప్రభాతవార్త



మత్తు పదార్థాల రహిత గ్రామమే లక్ష్యమని చందనాపూర్ గ్రామ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ పటేల్ అన్నారు. మంగళవారం గ్రామ సర్పంచ్ కొండ మంజుల శ్రీనివాస్ అధ్యక్షతన, యువత మహిళలు గ్రామ పెద్దలు సమావేశమైగ్రామంలో మద్యం, గంజాయి, గుట్కా, సిగరెట్లు వంటి మత్తు పదార్థాల వినియోగం, విక్రయాలను అరికట్టి ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించాలనే లక్ష్యంతో చందనాపూర్, పాలకవర్గం మరియు గ్రామ ప్రజల తో కలిసి కీలక నిర్ణయం తీసుకొని గ్రామాన్ని మత్తు పదార్థాల రహిత గ్రామంగా తీర్చిదిద్దేందుకు ఏకగ్రీవంగానిర్ణయించారు.మద్యం అలవాటుతో కుటుంబాల్లో గొడవలు, ఆర్థిక ఇబ్బందులు పెరుగుతున్నాయని, యువత గంజాయి, సిగరెట్లు, గుట్కా వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడటంతో వారి ఆరోగ్యం, భవిష్యత్తు దెబ్బతింటున్నాయని సమావేశంలో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గ్రామంలోని బెల్ట్ షాపులను పూర్తిగా మూసివేయాలని నిర్ణయించారు. కిరాణా, ఇతర దుకాణాల యజమానులు గుట్కా, సిగరెట్లు, గంజాయి తదితర మత్తు పదార్థాలను విక్రయించరాదని స్పష్టం చేశారు.ఎవరైనా నిబంధనలు ఉల్లంఘించి రహస్యంగా మత్తు పదార్థాలు విక్రయించినట్లు గుర్తిస్తే రూ.10 వేల జరిమానా విధించాలని అదేవిధంగా అక్రమ విక్రయాలపై సమాచారం అందించిన వారికి గ్రామ పంచాయతీ తరఫున రూ.3 వేల ప్రోత్సాహక బహుమతి అందించాలని తీర్మానించారు.ఈ సందర్భంగా గ్రామాన్ని మత్తు పదార్థాల రహితంగా మార్చేందుకు ముందుండి సహకరించిన గ్రామ సర్పంచ్ కొండా మంజుల శ్రీనివాస్, ఉపసర్పంచ్ రజిత లను గ్రామ యువత శాలువాలతో ఘనంగా సన్మానించింది. గ్రామ ప్రజలందరి భాగస్వామ్యంతో ఈ నిర్ణయాలను పకడ్బందీగా అమలు చేసి, భావితరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించాలనే లక్ష్యంతో ఆదర్శవంత గ్రామంగా తీర్చిదిద్దుతా మని సర్పంచ్ కొండా మంజుల శ్రీనివాస్ ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మంథని వార్త



సర్పంచ్ చొరవతో విద్యుత్ స్తంభాలు వీధి దీపాల ఏర్పాటు తో వెలుగులు



రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం కల్వచర్ల గ్రామ సర్పంచ్ రేండ్ల శారద కుమారస్వామి చొరవతో గ్రామంలో మంగళవారం నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి వీధి దీపాల అమర్చి వెలుగులు నింపి కొత్త క్రాంతిని తీసుకువచ్చారు. గ్రామంలోని గొల్లపల్లె మరియు కౌండిన్యనగర్ ప్రాంతంలో నూతన మీటర్ కనెక్షన్ పథకం కింద విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు అవసరమైన పనులు చేపట్టారు.నూతన విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి, విద్యుత్ లైన్లు వేయడంతో పాటు వీధి దీపాలను సైతం ఏర్పాటు చేశారు. కొత్త మీటర్ కనెక్షన్ మంజూరు చేయించి, సంబంధిత విద్యుత్ పనులు పూర్తి చేయించి స్థానికులకు విద్యుత్ సౌకర్యం అందుబాటులోకి తీసుకువచ్చారు. దీంతో గొల్లపల్లె మరియు కౌండిన్యనగర్ ప్రాంతంలో విద్యుత్ సమస్యకు పరిష్కారం లభించడంతో పాటు, వీధి దీపాల ఏర్పాటుతో రాత్రివేళల్లో ప్రజలకు మెరుగైన వెలుతురు అందినున్నారు.గ్రామంలోని ప్రతి ప్రాంతానికి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని సర్పంచ్ రేండ్ల శారదకుమారస్వామి తెలిపారు. విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు చొరవ చూపిన సర్పంచ్‌కు స్థానిక ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లైన్ మెన్ ఆకుల శ్రీనివాస్,వార్డు సభ్యులు, విద్యుత్ సిబ్బంది,గ్రామపంచాయతీ సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్ బాబు పై విమర్శలు చేస్తే సహించేది లేదు

జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సెగ్గెం రాజేష్

మంథని ప్రభాతవార్త:



రాష్ట్ర అభివృద్ధి యే ధ్యేయంగా పనిచేస్తున్న మంత్రి శ్రీధర్ బాబు పైన పెద్దపల్లి ఎంపీ వంశీ అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకోమని పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సెగ్గెం రాజేష్, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జనగామ నర్సింగరావులు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. మంగళవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్ర, నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో సస్యశ్యామలంగా ఉండాలని సదుద్దేశంతో సొంత ఖర్చులతో మంత్రి శ్రీధర్ బాబు మైసూర్ పీఠాధిపతి శ్రీ సచ్చిదానంద స్వామీజీని తీసుకు వస్తే మంత్రి శ్రీధర్ బాబు పైన ఓర్వలేక ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఆధ్యాత్మికంగా అందరూ సోదర భావంతో మెలగాలని ఉద్దేశంతోనే స్వామీజీని తీసుకురావడం జరిగిందని, ప్రజల సొమ్ముతో ఖర్చు పెట్టలేదని, మంత్రి శ్రీధర్ బాబు సొంత ఖర్చుతో సమావేశం ఏర్పాటు చేసినట్లు గుర్తు చేశారు. రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని తలపెట్టిన దీక్షకు హాజరు కాకపోతే వ్యంగంగా విమర్శించడం మానుకోవాలని హితవు పలికారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసే తపనతో మంత్రి శ్రీధర్ బాబు పని చేస్తున్నారని గుర్తు చేశారు. కర్ణాటక, తెలంగాణ, చుట్టుపక్క రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి మంత్రి శ్రీధర్ బాబు కృషి చేశారని తెలిపారు. పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ నిలకడ లేకుండా పార్టీలు మారే మీ కుటుంబం, మంత్రి శ్రీధర్ బాబు పైన విమర్శ వ్యాఖ్యలు చేయడం కరెక్ట్ కాదని ప్రశ్నించారు. పెద్దపల్లి నియోజకవర్గం నుండి ఎంపీగా వంశీకృష్ణ గెలవడానికి మంథని నుండి భారీ మెజార్టీతో గెలిపించామని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త కష్టపడ్డారని గుర్తుపెట్టుకోవాలని అన్నారు. మంథని ప్రాంతం ఇంత భారీ మెజార్టీ ఇస్తే, ఈ ప్రాంతానికి ఏమిచ్చారని ప్రశ్నించారు? విద్యార్థులకు రెండు మూడు బ్యాగులు ఇవ్వడం కాదని, యువతకు కంపెనీలు తేవాలని సూచించారు. రెండు మూడు బ్యాగులను పంచితే కాంగ్రెస్ వారిని వెంట పెట్టుకోవాలి తప్ప, బీఆర్ఎస్ నాయకులను వెంటపెట్టుకొని తిరగడం మానుకోవాలని అన్నారు. మంథని ప్రాంతానికి పర్యటిస్తే ఎవరికి సమాచారం ఇచ్చారని ప్రశ్నించారు. ఇప్పటికైనా అనుచిత వాక్యాలు మానుకొవా లన్నారు . ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెరవేని లింగయ్య యాదవ్, వేల్పుల రాజు, ఐలి శ్రీనివాస్, ఎల్లంకి వంశీ, బెల్లంకొండ సత్యనారాయణ రెడ్డి, మంథని రాకేష్, ఇందారపు అనిల్, అక్కపాక సంపత్ తదితరులు పాల్గొన్నారు

ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని రాజకీయం చేయొద్దు

ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం

మంథని ప్రభాతవార్త:



మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు ఆధ్వర్యంలో మంథని లో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలను బిఆర్ఎస్ నాయకులు రాజకీయం చేయడం సరికాదని దళిత, కాంగ్రెస్ నాయకులు తీవ్రంగా ఖండించారు.మంగళవారం మంథని ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షుడు మంథని సత్యం మాట్లాడుతూ దళితులకు, పేదలకు దుద్దిళ్ల కుటుంబం ఎప్పుడూ అండగా నిలుస్తోందని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన లేకుండా విమర్శలు చేయడం సరికాదని హితవు పలికారు. మంథనిలో శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఆధ్యాత్మిక కార్యక్రమాలకు రాజకీయ రంగు పులమడం తగదని పేర్కొన్నారు. ఆధ్యాత్మిక కార్యక్రమాలను విమర్శించడం భక్తుల మనోభావాలను దెబ్బతీస్తుందన్నారు జేఎన్‌టీయూహెచ్‌లో ఉద్యోగాలు కోల్పోయిన దళితులకు తిరిగి ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో మంత్రి శ్రీధర్ బాబు చొరవ చూపారని, మంథని మధుకర్ కుటుంబానికి అండగా నిలిచి ఇద్దరికి ఉద్యోగాలు కల్పించారని గుర్తు చేశారు. నిరుద్యోగులకు ఉచిత కోచింగ్, పేదలకు వైద్య సహాయం, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సంక్షేమ కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. రాజకీయ విమర్శలు ప్రజాస్వామ్యంలో సహజమేనని, అయితే వ్యక్తిగత విమర్శలు, ఆధ్యాత్మిక కార్యక్రమాలపై అనవసర వ్యాఖ్యలు చేయవద్దని సూచించారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మంథని రాజేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జనగామ నర్సింగరావు, ఐలి శ్రీనివాస్, దొరగొర్ల శ్రీనివాస్, అక్కపాక సంపత్ కుమార్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

రాజాపూర్ ప్రజలకు అండగా ఉంటా నష్టం జరిగితే సహించేది లేదు



మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ భరోసా

రామగిరి ప్రభాతవార్త

సింగరేణి ప్రభావిత గ్రామమైన రామగిరి మండలంలోని రాజాపూర్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను మంగళవారంమాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ దృష్టికి తీసుకెళ్లారు. గ్రామాన్ని సందర్శించి ప్రజల ఇబ్బందులను స్వయంగా పరిశీలించాలని కోరుతూ తమ గోడును వెళ్లబోసుకున్నారు.ఈ సందర్భంగా పుట్ట మధుకర్ మాట్లాడుతూ రాజాపూర్ ప్రజలకు సింగరేణి, రెవెన్యూ అధికారులు, కలెక్టర్, మంత్రి వల్ల ఎలాంటి అన్యాయం జరిగినా సహించేది లేదని, బాధితులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో సింగరేణి సీఎండీతో మాట్లాడి పలు ప్రభావిత గ్రామాల సమస్యలను పరిష్కరించినట్లు తెలిపారు.మూడు సంవత్సరాలుగా రాజాపూర్ సమస్యలను పరిష్కరించకుండా కాలయాపన చేస్తున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్‌టీఎచ్, ఆర్‌పీఎన్ పేరుతో ఇళ్లను రెండు వర్గాలుగా విభజించి పరిహారం విషయంలో అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. మరోవైపు సింగరేణి బ్లాస్టింగ్‌ల వల్ల దుమ్ము, ధూళితో పాటు భారీ శబ్దాలకు ఇళ్లు దెబ్బతింటున్నాయని, ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని తెలిపారు.గ్రామాన్ని సందర్శించి తమ సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి న్యాయం చేయాలని పుట్ట మధుకర్‌ను రాజాపూర్ ప్రజలు కోరారు.

సమావేశ సమాచారం ఇవ్వకపోవడంపై ఆగ్రహం

పిలవకపోవడం వెనుక రాజకీయ కక్షసాధింపు
ముత్తారం గ్రామ సర్పంచ్ సుదాటి రవీందర్ రావు

ముత్తారం, ప్రభాతవార్త:



మండల పరిషత్ జనరల్ బాడీ సమావేశానికి తనను పిలవకపోవడం వెనుక రాజకీయ కక్షసాధింపు ఉందని ముత్తారం గ్రామ సర్పంచ్ సుదాటి రవీందర్ రావు ఒక ప్రకటనలో తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. బీ ఆర్ ఎస్ పార్టీ తరఫున సర్పంచ్‌గా ఎన్నికైనందుకే అధికారులు ఉద్దేశపూర్వకంగా సమావేశ వివరాలు తెలియజేయలేదని ఆరోపించారు. పంచాయతీరాజ్ నిబంధనల మేరకు మండలంలోని ప్రజాప్రతినిధులందరినీ జనరల్ బాడీ సమావేశాలకు ఆహ్వానించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజల సమస్యలు, గ్రామ అభివృద్ధి అంశాలను మండల స్థాయిలో ప్రస్తావించే హక్కును అడ్డుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. ఎన్నికల్లో ప్రజల మద్దతుతో గెలిచిన సర్పంచ్‌ల పట్ల పార్టీని బట్టి వివక్ష చూపడం తగదన్నారు. ఈ తరహా వైఖరిని ఉన్నతాధికారులు గుర్తించి తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు. గ్రామానికి సంబంధించిన సమస్యలను అధికారుల ముందుంచే అవకాశం లేకుండా చేయడం గ్రామ ప్రజలకు నష్టం కలిగిస్తుందని అన్నారు. ఈ ఘటనపై జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసి న్యాయం కోరనున్నట్లు వెల్లడించారు.

డెంగ్యూ మృతుడి అంత్యక్రియల్లో పాల్గొన్న మంత్రి అడ్లూరి

మృతుడి భార్యకు ప్రభుత్వ ఉద్యోగం.
..ఇద్దరు పిల్లల చదువుకు అండగా ఉంటామని భరోసా..

గొల్లపల్లి, నవంబర్ 3 (ప్రభాతవార్త)

:డెంగ్యూ జ్వరంతో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందిన చెందోలి గ్రామానికి చెందిన పిట్టల రమేష్ అంత్యక్రియల్లో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. మంగళవారం నిర్వహించిన అంత్యక్రియలకు హాజరైన మంత్రి, మృతుడి భౌతికకాయానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న మృతుడి భార్య, కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.తక్షణ సహాయంగా రూ.15 వేల ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబానికి పెద్ద దిక్కును కోల్పోయిన నేపథ్యంలో రమేష్ భార్యకు ప్రభుత్వ ఉద్యోగం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఇద్దరు పిల్లల చదువుకు అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా కల్పించారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. శ్మశానవాటిక వరకు అంతిమయాత్రలో పాల్గొన్న మంత్రి, దహన సంస్కారాలు పూర్తయ్యే వరకు అక్కడే ఉండి చితిపై కట్టెలు వేసి మృతుడికి నివాళులర్పించారు.అనంతరం చిల్వాకోడూరులో ఇటీవల మృతి చెందిన జక్కుల లాస్య కుటుంబ సభ్యులను మంత్రి పరామర్శించారు. లాస్య



చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేసి, అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమాల్లో స్థానిక సర్పంచులు జక్కుల పావని దస్తగిరి, దాసరి తిరుపతి గౌడ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ కటారి చంద్రశేఖరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపల్లి గంగన్న, ప్రధాన కార్యదర్శి జెల్ల అనిల్, ఏఎంసీ మాజీ చైర్మన్ భీమ సంతోష్, వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, నాయకులు కాసారపు అరవింద్ గౌడ్, చిల్వాకోడూరు ఉపసర్పంచ్ దీటి మహేష్, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ గ్రూప్-3లోనీ కులాలకు 5 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలి

డిక్కీ జిల్లా అధ్యక్షుడు నల్ల శ్యామ్
గొల్లపల్లి, నవంబర్ 3 (ప్రభాతవార్త)

:తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న షెడ్యూల్డ్ కులాల రిజర్వేషన్ల వర్గీకరణ నిబంధనలు-2025 ప్రకారం ఎస్సీ గ్రూప్-3లోని మాల తదితర 25 కులాలకు కేటాయించిన 5 శాతం రిజర్వేషన్లను సమర్థవంతంగా అమలు చేయాలని మాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు గొల్లపల్లి మండలంలోని రాపల్లి గ్రామంలో గ్రామ కార్యదర్శికి మాల సంఘం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డిక్కీ జిల్లా అధ్యక్షుడు నల్ల శ్యామ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగ నియామక నోటిఫికేషన్లలో ఎస్సీ గ్రూప్-3కు కేవలం 2.8 శాతం మాత్రమే ప్రాతినిధ్యం లభిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎస్సీ గ్రూప్-3 పరిధిలోని కులాలకు తొలి 20 రోస్టర్ పాయింట్లలో రెండు రోస్టర్ పాయింట్లు కేటాయించాలని కోరారు. ప్రస్తుతం అమలులో ఉన్న రోస్టర్ పాయింట్లను సవరించిన తర్వాతే ప్రభుత్వ ఉద్యోగ నియామక ప్రక్రియను కొనసాగించాలని డిమాండ్ చేశారు.చట్టబద్ధంగా కల్పించిన 5 శాతం రిజర్వేషన్లు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా వాస్తవ ఉద్యోగ నియామకాల్లోనూ అమలయ్యేలా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు. అర్హులైన కులాలకు



రిజర్వేషన్ ప్రయోజనాలు అందేలా తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాపల్లి, ఇజ్రాజపల్లె గ్రామ శాఖల మాల సంఘం అధ్యక్షులు నల్ల రత్నం, మన్నే లక్ష్మణ్, జిల్లా డిక్కీ అధ్యక్షుడు నల్ల శ్యామ్, ఎండబెట్ల రవి, పర్శ చార్లెస్, కడమండ రాజు, పర్శ సురేష్, నల్ల మోహన్, వెంకటేష్, మద్దెల బుచ్చయ్య, లింగయ్య, శ్రీనివాస్, బన్న ప్రభాకర్, నేరెళ్ల నాథనియెల్, మండల అధ్యక్షుడు పొనగంటి రాజారత్నం, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు భోజనపు శ్రీనివాస్, మాజీ అధ్యక్షుడు మ్యాదరి రమేష్, మండల జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాలి

ప్రభుత్వ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే
.కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్
.మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధన అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అన్నారు.మండలంలోని జగ్గాసాగర్,ఆత్మకూర్ గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలను కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులకు అందుతున్న విద్యాబోధన, మౌలిక సదుపాయాలు,పాఠశాల నిర్వహణ తదితర అంశాలను ఎమ్మెల్యే పరిశీలించారు.అనంతరం పదవ తరగతి విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి వారి చదువుల పురోగతిని,పరీక్షలకు చేస్తున్న సన్నద్ధతను అడిగి తెలుసుకున్నారు.పదవ తరగతి విద్యార్థులు ఇప్పటి నుంచే ప్రణాళికాబద్ధంగా చదువుతూ మంచి మార్కులు సాధించాలని, ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదవాలని సూచించారు.అలాగే విద్యార్థులకు



ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యాబోధన అందిస్తూ,పదవ తరగతి ఫలితాల్లో మంచి ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని,విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది పడేలా అందరూ సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ పేర్కొన్నారు.ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ నాయకులు,తదితరులు ఉన్నారు.

పోచంపల్లి జిపి ఎదుట బాధిత మహిళలు నిరసన

మానకొండూర్, ప్రభాతవార్త:

మానకొండూర్ మండలంలోని పోచంపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట ఏ. భాగ్యమ్మ కు చెందిన 20 గుంటల భూమిని గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు అక్రమంగా కబ్జా చేస్తున్నారని బాధిత ఇద్దరు మహిళలు మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన భాగ్యమ్మ తల్లి పేరుమీద ఉన్న వ్యవసాయ భూమిని పోచంపల్లి గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు అక్రమిస్తున్నారని ఆరోపించారు. భాగ్యమ్మ పేరు మీద రిజిస్ట్రేషన్ 20 గుంటల భూమి ఉన్నప్పటికీ, ఆమె, కూతురు మృతి చెందడంతో అక్కా చెల్లెళ్లు వివిధ ప్రాంతాలలో జీవిస్తున్నారని తెలిపారు. పోచంపల్లి గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు ఆ భూమిలో ఉన్న కంచెను తొలగించి ఆక్రమించుకొని రేకుల షెడ్డు వేశారని ఆరోపించారు. భూమి అక్రమిస్తున్నారని బాధితులు ప్రశ్నించగా వారిపై దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ వ్యక్తులపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని తెలిపారు. తమకు న్యాయం చేయాలంటూ ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేపట్టిన



అధికారులు పట్టించుకోవడంలేదని దీంతో నిరసనకు దిగామని తెలిపారు. తమకు న్యాయం జరుగు ఎంతవరకు పోరాటం చేస్తామని ఆ ఇద్దరు మహిళలు తెలిపారు.

ధర్మపురి వార్త

అనారోగ్య బాధితురాలికి రూ.5 వేల ఆర్థిక సాయం



గొల్లపల్లి, నవంబర్ 3 (ప్రభాతవార్త):

అనారోగ్యంతో బాధపడుతున్న బాధితురాలికి సామాజిక సేవకుడు ఆర్థిక సహాయం అందించారు. మండలంలోని మల్లన్నపేట గ్రామానికి చెందిన కట్ట తరుణి అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న సామాజిక సేవకుడు ఎడమల భోజేందర్ రెడ్డి ఆసుపత్రికి వెళ్లి ఆమెను పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని,మానవతా దృక్పథంతో చికిత్స నిమిత్తం రూ.5,000 ఆర్థిక సాయాన్ని అందజేశారు.వెంట యూత్ నాయకులు ఆవారి చందు పాల్గొన్నారు

సీజ్ చేసిన టిప్పర్లు, ప్రొక్లెయిన్‌కు జరిమానా

గొల్లపల్లి, నవంబర్ 3 (ప్రభాతవార్త):

అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్న టిప్పర్లు, ప్రొక్లెయిన్‌కు జరిమానా విధించినట్లు తహసీల్దార్ ఎం.డి. మజీద్ తెలిపారు.మండల కేంద్రంలోని భీమునిగుట్ట వద్ద అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తున్నారన్న సమాచారంతో స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు శుక్రవారం రాత్రి ఆకస్మిక దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో నాలుగు టిప్పర్లు, ఒక ప్రొక్లెయిన్‌ను సీజ్ చేశారు.సీజ్ చేసిన వాహనాలకు మంగళవారం జరిమానా విధించినట్లు తహసీల్దార్ వెల్లడించారు. అదేవిధంగా పట్టుకున్న టిప్పర్లలో ఒక టిప్పర్‌ను తీసుకెళ్లిన విషయంపై స్థానిక పోలీసులు, డీటీఓకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.మండలంలో ఎక్కడైనా అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తరలిస్తే ఉపేక్షి చేది లేదని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ ఎం.డి. మజీద్ హెచ్చరించారు.

ఆశాల డిమాండ్లపై ప్రభుత్వం స్పందించాలి

ధర్మపురి, ప్రభాతవార్త:



తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరుతూ ధర్మపురి మండల ఆశా కార్యకర్తలు మంగళవారం నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నోడల్ పీహెచ్ఎన్ కళావతికి సమ్మె నోటీసు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆశా కార్యకర్తలకు నెలకు రూ.18 వేల వేతనం చెల్లించాలని, బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. పదవీ విరమణ సమయంలో రూ.5 లక్షల ప్రయోజనం, సగం వేతనంతో పెన్షన్ అందించాలని కోరారు. ఆదివారాలు, పండుగలకు సెలవులతో పాటు ఏడాదికి 20 రోజుల సాధారణ సెలవులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఏఎన్ఎం, జీఎన్ఎం శిక్షణ పొందిన వారికి పదోన్నతులు కల్పించాలని, కనీస వేతనం రూ.30 వేలు అమలు చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మామిడిపెల్లి జ్యోతి, సీహెచ్ యశోద, సమత, జయశీల, స్వప్న, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారంలో జాప్యం వద్దు..

పెండింగ్ ఫైళ్లపై ప్రత్యేక దృష్టి

రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్

భూభారతి, జీఓలు, రీసర్వేపై అధికారులతో సమీక్ష



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: భూ సంబంధిత దరఖాస్తులు, కోర్టు కేసులు, రీసర్వే పనులను వేగంగా పూర్తి చేయాలని రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్ జిల్లా అధికారులకు దిశానిర్దేశం చేశారు. మంగళవారం హైదరాబాద్ నుంచి అన్ని జిల్లాల రెవెన్యూ అదనపు కలెక్టర్లతో ప్రత్యేక వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి భూభారతి పెండింగ్ దరఖాస్తులు, హైకోర్టు కేసులు, రీసర్వే ప్రోగ్రామ్, జీఓ 59, జీఓ 76 కింద పరిష్కారం కాని అంశాలను సమీక్షించారు. పెద్దపల్లి జిల్లా తరఫున సమీకృత కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. శ్రీరాములు సంబంధిత అధికారులతో కలిసి హాజరయ్యారు. సమీక్షలో కార్యదర్శి మాట్లాడుతూ, భూభారతి దరఖాస్తుల పరిష్కారంలో ఎలాంటి జాప్యం చేయకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. హైకోర్టులో విచారణలో ఉన్న భూ వివాదాల కేసులను ఎప్పటిక ప్పుడు పరిశీలిస్తూ పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. రీసర్వే కోసం ప్రతి మండలంలో 2 బృందాలను నియమించి, ప్రణాళికాబద్ధంగా ప్రక్రియను ముందుకు తీసుకెళ్లాలని ఆదేశించారు. జీఓ 59, జీఓ 76కు సంబంధించి పెద్దపల్లి జిల్లాలోని అన్ని మండలాల్లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని స్పష్టం చేశారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అదనపు కలెక్టర్ బి. శ్రీరాములు మాట్లా డుతూ, కార్యదర్శి సూచనలను అమలు చేస్తూ భూభారతి, రీసర్వే పనులను ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేస్తామని చెప్పారు. మండలాల వారీగా ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి, జీఓ 59, జీఓ 76 పెండింగ్ ఫైళ్లు, కోర్టు కేసులను నిర్దేశిత సమయంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో కలెక్టరేట్ పరిపాల నాధికారి బి. ప్రకాష్, డీ సెక్షన్ పర్యవేక్షకుడు ధీరజ్, హెచ్ సెక్షన్ పర్యవేక్ష కుడు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

యాసంగిలో ఆరుతడి పంటల వైపు రైతులు దృష్టి సారించాలి

రైతుల పట్ల చిత్తశుద్ధితో పని చేస్తోన్న కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం

ప్రతిపక్షాల ఆరోపణలను నమ్మవద్దు: ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు

పెద్దపల్లి నియోజకవర్గంలో పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



పెద్దపల్లి, ప్రభాతవార్త: సూపర్ ఎల్‌నినో ప్రభావంతో భూగర్భ జలాలు క్రమంగా తగ్గుతున్న నేపథ్యంలో రైతులు సాగు విషయంలో ముందు చూపుతో వ్యవహరించాలని ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు సూచించారు. యాసంగిలో వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండే మొక్కజొన్న, శెనగ వంటి ఆరుతడి పంటలను ఎంచుకోవాలని పిలుపునిచ్చారు. పెద్దపల్లి మండలం పెద్దబొంకూరు, కొత్తపల్లి, మూలసాల, బోజన్నపేట, హనుమంతునిపేట, మారేడుగొండ, గుర్రాంపల్లి, చీకురాయి గ్రామాలతో పాటు పెద్దపల్లి పట్టణ వ్యవసాయ మార్కెట్, చందపల్లిలో ఐకేపీ, సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను స్థానిక నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు.

దళారుల బెడద లేకుండా మద్దతు ధరతో కొనుగోళ్లు...

రైతులు దళారుల చేతిలో మోసపోకుండా ఉండేందుకే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. సన్న వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు రూ.500 బోనస్ అందిస్తున్నామని పేర్కొన్నారు. రైతులు విక్రయించిన ధాన్యానికి సంబంధించిన నగదు 2 రోజుల్లోనే వారి ఖాతాల్లో జమ అవుతుందని స్పష్టం చేశారు. ధాన్యం సేకరణలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా, కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగేలా అధికారులు, కేంద్రాల నిర్వాహకులు బాధ్యతగా పనిచేయాలని సూచించారు.

రైతులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు...

రైతుల సంక్షేమం పట్ల ప్రభు త్వం చిత్తశుద్ధితో పనిచేస్తోందని విజయ రమణారావు పేర్కొన్నారు. ధాన్యం కొనుగోళ్ల సమయంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, డీఎంఓ ప్రవీణ్‌రెడ్డి, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య, సింగిల్ విండో చైర్మన్ ముత్యాల నరేష్, డైరెక్టర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, దొడ్డుపల్లి జగదీష్, మంథని నర్సింగ్, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, రైతులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యా అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష.. నిర్మాణ పనులు, పెండింగ్ బిల్లులపై అధికారులతో సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లాలో విద్యారంగానికి సంబంధించి చేపట్టిన అభివృద్ధి పనులన్నింటినీ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో తెలంగాణ విద్యా, సంక్షేమ మోలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న పనుల పురోగతిపై అధికారులతో సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న పనులకు సంబంధించిన బిల్లులను విడుదల చేయడంతో పాటు నిర్మాణాలను త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి సంబంధించి పెండింగ్ బిల్లుల విడుదలకు చర్యలు చేపట్టి, మిగిలిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణంతో పాటు విద్యాశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఇతర పనులను కూడా నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని స్పష్టం చేశారు. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ నిర్మాణ నాణ్యతలో రాజీ పడకూడదని అధికారులకు సూచించారు. అనంతరం పెద్దపల్లి ఐటీఐ ప్రాంగణంలో నిర్మిస్తున్న స్విమ్మింగ్ పూల్‌ను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పనుల ప్రస్తుత స్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆదేశించారు. సమీక్షలో టీజీఈడబ్ల్యూఐడీసీ డిప్యూటీ ఈఈ రామకృష్ణ, టెక్నికల్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.





మహిళలకు సోలార్ యూనిట్లు

ఆర్థిక స్వావలంబనకు బాటలు

సెర్ప్ సోలార్ డైరెక్టర్ కృష్ణ

మహిళా సంఘాలకు సోలార్ యూనిట్లపై అవగాహన కార్యక్రమం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేస్తున్న సోలార్ యూనిట్లు మహిళలకు ఆర్థికంగా ఎంతో మేలు చేస్తాయని సెర్ప్ సోలార్ డైరెక్టర్ కృష్ణ అన్నారు. మంగళవారం పెద్దపల్లి కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో స్వశక్తి సంఘాల మహిళలకు నిర్వహించిన సోలార్ అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి జిల్లాలో 2 మెగావాట్ల సామర్థం కలిగిన సోలార్ యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని తెలిపారు. ప్రతి స్వశక్తి సంఘం మహిళను కోటీశ్వరురాలిగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో జిల్లాల్లో ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. ఇందులో భాగంగా ఆసిఫాబాద్ జిల్లాలో ఏర్పాటు చేసిన 2 మెగావాట్ల సోలార్ యూనిట్‌ను ముఖ్యమంత్రి స్వయంగా ప్రారంభించారని వివరించారు. పెద్దపల్లి డీఆర్డీఏ పీడీ కాలిందిని మాట్లాడుతూ మంథని మండలంలో 1 మెగావాట్ సోలార్ యూనిట్ పనులు పూర్తయ్యాయని, ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉందని చెప్పారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో మరో 1 మెగావాట్ యూనిట్ ఏర్పాటుకు ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు చేతుల మీదుగా భూమిపూజ నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకుని ఆదాయాన్ని పెంపొందించుకోవాలని కోరారు. రెడ్కో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మేనేజర్ మనోహర్ మాట్లాడుతూ సహజ వనరులు తగ్గిపోతున్న నేపథ్యంలో సౌర విద్యుత్‌ను వినియోగించుకుని ఆదాయం పొందాలని సూచించారు. ప్రతి స్వశక్తి సంఘం మహిళ తన ఇంటిపై కూడా సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పెద్దపల్లి, మంచిర్యాల, కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాల మండల సమాఖ్య కార్యవర్గ సభ్యులు, పెద్దపల్లి అదనపు డీఆర్డీఓ బి. రవీందర్, మంచిర్యాల అదనపు డీఆర్డీఓ అంజయ్య, డీపీఎం సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

ఖాదీ సంస్థ దుకాణాల అద్దె వ్యవహారంపై వివాదం

అద్దె దుకాణదారుడి ఆత్మహత్యాయత్నం..!..

సంస్థ ప్రతిష్టకు భంగం కలిగించే చర్యలు సహించం..!

ఖాదీ గ్రామోద్యోగ సంస్థ మెంబర్ సెక్రటరీ సాంబయ్య

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

మెట్‌పల్లి ఖాదీ గ్రామోద్యోగ ప్రతిష్మాన్ సంస్థకు చెందిన దుకాణాల అద్దె వ్యవహారంపై మంగళవారం వివాదం నెలకొంది..! ఈ నేపథ్యంలో మంగళ వారం సంస్థ అద్దెదారులతో నిర్వహించిన సమావేశంలో దుకాణదారుడు మ్యాడం గోవర్ధన్ ఒంటిపై పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకునేందుకు ప్రయత్నించడం కలకలం రేపింది. ఈ ఘటనను ఖాదీ గ్రామోద్యోగ ప్రతిష్మాన్ సంస్థ తీవ్రంగా ఖండించింది.ఈ మేరకు సంస్థ మెంబర్ సెక్రటరీ ఇప్పనపల్లి సాంబయ్య పత్రికా ప్రకటన విడుదల చేశారు. మ్యాడం గోవర్ధ న్‌కు సంబంధించిన దుకాణం అద్దె ఒప్పంద గడువు 2022లోనే ముగిసిం దని తెలిపారు. అయినప్పటికీ సంస్థకు నెలకు రూ.4 వేల అద్దె చెల్లిస్తూ, అదే దుకాణాన్ని ఇతరులకు నెలకు రూ.12 వేల అద్దెకు ఇచ్చి ఆదాయం పొందుతున్నారని ఆరోపించారు. అంతేకాకుండా సంస్థ అనుమతి లేకుండా దుకాణాన్ని మరో వ్యక్తికి బదిలీ చేసి, ఐదేళ్ల కాలానికి రూ.1.50 లక్షల అడ్వాన్స్ తీసుకున్నట్లు పేర్కొన్నారు. సంస్థకు తెలియకుండా ఇలాంటి లావాదేవీలు నిర్వహించడం నిబంధనలకు విరు ద్ధమని స్పష్టం చేశారు. సంస్థ ఆస్తుల పరిరక్షణలో భాగంగా దుకాణాల సముదాయాన్ని నిర్మించి, డిపాజిట్లు తీసుకొని అద్దెకు ఇచ్చినట్లు వివ రించారు. సంస్థ ప్రతిష్ఠకు భంగం కలిగించే చర్యలను సహించబోమని, ఈ వ్యవహారంపై సంస్థ తరఫున ఖండిస్తున్నట్లు సాంబయ్య ప్రకటనలో పేర్కొన్నారు.



రైతుల పక్షాన పాలకవర్గం పనిచేయాలి

ఇల్లంతకుంట ఏఎంసీ నూతన పాలకవర్గానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి హితవు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండల రైతుల అభివృద్ధి సంక్షేమానికి పాటు పడాల్సిన బాధ్యత వ్యవసాయ మార్కెట్ పాలకవర్గంపై ఉందని మానకొండూరు ఎమ్మెల్యే టిపిసిసి ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.ఇల్లంతకుంట మండల కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర ఫంక్షన్ హాల్ లో మంగళవారం జరిగిన వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా అంతగిరి సాహిత్య వినయ్ కుమార్,వైస్ చైర్మన్‌గా భరత్ రెడ్డి,డైరెక్టర్లుగా వి.మల్లయ్య,బడుగు లింగయ్య,వి.శ్రీనివాస్ రెడ్డి,జెట్టి మల్లేశం,మంద బాల్ రెడ్డి,వెలిశాల జ్యోతి,బంగారి అంజయ్య,ఎరుకల తిరుపతి,జుట్టు నగేష్,ఎం.నవీన్ రెడ్డి,ఉప్పల వేణు,జి. శ్రీనివాస్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేశారు.అనంతరంఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా అందించే సేవలతో రైతులు సంతోషంగా ఉండాలే తప్ప బాధతో కంటనీరు పెట్టే పరిస్థితి కల్పించొద్దన్నారు.రైతు సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు వెళ్తుందని,మార్కెట్ కమిటీకి రైతులు అండగా ఉండాలన్నారు.నూతనంగా ఎన్నికైన మార్కెట్ కమిటీ డైరెక్టర్లు,చైర్మన్ నిత్యం



రైతుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలన్నారు.రాష్ట్రంలో ఇల్లంతకుంట మార్కెట్ కమిటీని ఆదర్శ వంతంగా తీర్చిదిద్దాలన్నారు.ప్రభుత్వానికి ఆర్థిక ఇబ్బందులు ఎన్ని ఎదురైనా రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ముందుకు వెళ్తుందన్నారు.గత ప్రభుత్వం పదేళ్లలో చేయలేని అభివృద్ధిని సీఎం రేవంత్‌రెడ్డి చేస్తున్నారన్నారు.రైతుల సంక్షేమం,వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి,రైతులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాల కల్పనకు నూతన పాలకవర్గం కృషి చేయాలని ఆకాంక్షించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వ్యవసాయ మార్కెట్ ద్వారా మెరుగైన సేవలు అందించాలని సూచించారు.మార్కెట్ యార్డును అన్ని రకాలుగా అభివృద్ధి పరుస్తూ రైతులు పండించి పండించిన ధాన్యానికి భద్రత కల్పించేందుకు గోదాముల నిర్మాణం అనేక వసతులు కల్పించడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.రైతులకు మార్కెట్లో అన్ని పంటలకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా పాలకమండలి పని చేయాలని సందర్భంగా పేర్కొన్నారు.

రైతులకు మద్దతు ధరే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని వెల్జిపురం గ్రామంలో ఐకేపి ద్వారా ఏర్పాటు చేసిన వడ్ల కొనుగోలు కేంద్రాన్ని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని,ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించి మద్దతు ధర పొందాలని సూచించారు.రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ ఉట్కూరు వెంకటరమణారెడ్డి,సర్పంచ్ నాయిని నవీన్ కుమార్,ఫ్యాక్స్ డైరెక్టర్ గుండా వెంకటేశం,జిల్లా మహిళా సంఘ అధ్యక్షులు సౌమ్య,వార్డు సభ్యులు,హమాలీ సంఘం,మహిళా సంఘాల నాయకులు,కాంగ్రెస్ శ్రేణులు,రైతులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో వృద్ధురాలి మృతి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

మండలంలోని రేపాక గ్రామానికి చెందిన కళ్యాడపు హనుమవ్వ (85)అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మృతి చెందింది.గత కొంతకాలంగా ఆస్తమా,వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యలతో ఆమె ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసింది.తంగళ్లపెల్లిలో ఉన్న తన కుమార్తె ఆదిలక్ష్మి తో సోమవారం ఫోన్‌లో మాట్లాడిన హనుమవ్వ అనారోగ్యం కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపింది.అనంతరం రాత్రి ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో ఆమె ఉరి వేసుకొని మృతి చెందింది.మంగళవారం ఉదయం చుట్టుపక్కల వారు గమనించి కుమార్తెకు సమాచారం అందించారు.ఆమె ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్ ఐ ఉపేంద్రచారి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

రైతులు అధైర్యపడొద్దు ప్రభుత్వం అండగా వుంటుంది

ఏఎంసీ చైర్మన్ మహేష్ రెడ్డి

ముస్తాబాద్ ప్రభాత వార్త:



అకాల వర్షాలతో ధాన్యము తడిసిపోయినదని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మహేష్ రెడ్డి మంగళవారం అన్నారు.ధాన్యం రంగు మారినప్పటికీ రైతులు ఆ ధైర్యపడద్దని,అటువంటి ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని,రైతుల కష్టాలను రాజకీయాలకు వాడుకుంటూ ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని,మాయమాటలను నమ్మవద్దని,ధాన్యం కొనుగోలు విషయములో,ప్రభుత్వం రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని ఈ సందర్భంగా మహేష్ రెడ్డి తెలిపారు.

అనారోగ్యంతో వృద్ధురాలి మృతి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త:

మండలంలోని రేపాక గ్రామానికి చెందిన కళ్యాడపు హనుమవ్వ (85)అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మృతి చెందింది.గత కొంతకాలంగా ఆస్తమా,వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యలతో ఆమె ఇబ్బందులు పడుతున్నట్లు తెలిసింది.తంగళ్లపెల్లిలో ఉన్న తన కుమార్తె ఆదిలక్ష్మి తో సోమవారం ఫోన్‌లో మాట్లాడిన హనుమవ్వ అనారోగ్యం కారణంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపింది.అనంతరం రాత్రి ఇంట్లో ఒంటరిగా ఉన్న సమయంలో ఆమె ఉరి వేసుకొని మృతి చెందింది.మంగళవారం ఉదయం చుట్టుపక్కల వారు గమనించి కుమార్తెకు సమాచారం అందించారు.ఆమె ఫిర్యాదు మేరకు స్థానిక ఎస్ ఐ ఉపేంద్రచారి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

కుల పెద్దలపై చర్యలు తీసుకోవాలి

రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సంపత్ డిమాండ్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని రేపాక గ్రామ రజక కులానికి చెందిన లింగంపెల్లి నాగయ్యను కులం నుండి బహిష్కరించిన గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ మరియు కుల పెద్దలపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అధ్యక్షులు పూసాల సంపత్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.సంఘానికి చెందిన 21గుంటల భూమిని శ్రీనివాస్ వాడుకుంటున్నాడని ప్రశ్నించినందుకు నాగయ్యను కుల బహిష్కరణ చేయడం ఎంత వరకు సమంజసం అన్నారు.సమస్యలు తలెత్తి నప్పుడు రాజీ మార్గములో పరిష్కరించుకోవాలే తప్ప ఇలాంటి చర్యలకు పూనుకోవడం చట్ట రీత్యా నేరమని సూచించారు.కుల పెద్దలపై కఠిన చర్యలు చేపట్టి,ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా కుల పెద్దలు వ్యవహరించాలని సంపత్ డిమాండ్ చేశారు.

కేజీబీవీ లో పీఈటీ పోస్ట్ ఖాళీ భర్తీకి ప్రకటన జారీ చేసిన ప్రిన్సిపాల్ శ్రీల

ముస్తాబాద్ ప్రభాత వార్త:



ముస్తాబాద్ ఖాస్తూర్భా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ (పీఈటీ) పోస్ట్ కు తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేయడానికి అర్హత,ఆసక్తి గల మహిళా అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నామని ప్రిన్సిపాల్ శ్రీలత మంగళవారం ప్రకటనలో తెలిపారు.దరఖాస్తు చేసుకోవడానికి బుధవారం నుండి శుక్రవారం వరకు చివరి తేదిగా ప్రకటించారు. ఎంపికైన అభ్యర్థి విద్యార్థులకు శారీరక,విద్య,క్రీడలు,వ్యాయామం,యోగ తదితర అంశాలలో శిక్షణ అందించాల్సి ఉంటుందని తెలిపారు.

మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణాన్ని అడ్డుకుంటున్నామనేది అవాస్తవం

10 గుంటల భూమి గీత కార్మికులదే ఏ ఒక్కరి సొత్తు కాదు ముమ్మాటికి గీతా కార్మికులదే



మోత్కూర్ నవంబర్ 3 ప్రభాతవార్త ప్రభాతవార్త

మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని అన్నెపు వాడలో మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణాన్ని అడ్డుకుంటున్నామని మాపై ఆరోపించడం సమంజసం కాదని గౌరవాధ్యక్షుడు అన్నెపు మురళి తీవ్రంగా ఖండించారు. మంగళవారం మోత్కూర్ లో విలేకరులతో మాట్లాడుతూ సొసైటీ అధ్యక్షునిగా ఎన్నికైన నూతన కార్యవర్గానికి సంఘం పట్ల అవగాహన లేకుండా అన్నెపు వాడలో ఉన్న 10 గుంటల భూమి కేవలం గౌడ కులస్తులకే చెందుతుందని అధికారులకు ఫిర్యాదు చేయడం న్నిజ కాదని అన్నారు. అట్టి భూమి ధర్మ బిక్షం ఎంపీగా ఉన్నప్పుడు సొసైటీ డబ్బులు మరియు ఉద్యోగస్తులు రిటైర్డ్ ఉద్యోగస్తులు దగ్గర కొంత డబ్బులు సమీకరించి నాలుగు మండలాలకు చెందిన గీతా పని వాళ్ళ సంఘం కోసం కొనుగోలు చేయడం జరిగిందని కానీ నేడు అందరికీ చెందకుండా కేవలం గౌడ కుల స్తులకే చెందుతుందని కొంతమంది రిటైర్డ్ ఉద్యోగస్తులను అది వారు కొన్నట్టుగా సృష్టించి అధికారులకు ఫిర్యాదు చేయడం సమంజసం కాదని అన్నారు. ఇట్టి భూమి నాలుగు మండలాల గీత కార్మికులకు సంబంధించిన భూమిని, రిటైర్డ్ ఉద్యోగస్తులు కూడా గీతా కార్మికులు ఉన్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఎడ్ల కొండల్ కార్యదర్శి ఎడ్ల చంద్రయ్య మొదలయ్యాకు అన్నపు భాస్కర్ మొదల కృష్ణ సత్యనారాయణ ఏడ్ల పాండు, కొలిపాకు ఉప్పలయ్య,అన్నపు మల్లేశు,మల్లెబోయిన నరేందర్, మల్లెబోయిన యాకు, బోయిన వెంకన్న, ఎడ్ల నరేష్, తదితరులు పాల్గొన్నారు.

ఇనుప సామాను దుకాణంలో భారీ అగ్ని ప్రమాదం

..షార్ట్ సర్క్యూట్ తో చెలరేగిన మంటలు...రూ.15 లక్షల సామాగ్రి దగ్ధం.

.తంగళ్లపల్లి, ప్రభాతవార్త.

తంగళ్లపల్లి మండలం లక్ష్మీపూర్ శివారులోని ఇనుప సామాను దుకాణంలో భారీ అగ్ని ప్రమాదం సంభవించింది.షార్ట్ సర్క్యూట్ కారణంగా చెలరేగిన మంటలు క్షణాల్లోనే దుకాణం మొత్తం వ్యాపించాయి.దుకాణంలో ఉన్న ఇనుప సామాగ్రి,ఇతర వస్తువులు మంటల్లో చిక్కుకోవడంతో భారీగా పొగలు ఎగిసిపడ్డాయి.దట్టమైన పొగలు ఆకాశంలోకి లేవడంతో చుట్టుపక్కల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. విషయం తెలుసుకున్న స్థానికులు వెంటనే అగ్నిమాపక శాఖకు సమాచారం అందించారు.అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని గంటల పాటు శ్రమించి మంటలను అదుపులోకి తెచ్చారు.అయితే అప్పటికే దుకాణంలో నిల్వ ఉంచిన సుమారు రూ.15 లక్షల విలువైన సామాగ్రి పూర్తిగా దగ్ధమైనట్లు సమాచారం.ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు.ప్రమాదానికి గల పూర్తి కారణాలు,నష్టం వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు..



జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో నిరక్ష్యం చేయద్దు

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్

చందుర్తి: ప్రభాతవార్త

జాతీ ఆరోగ్య కార్యక్రమాల అమలు విషయంలో నిరక్ష్యం చేస్తే చర్యలు తప్పవని రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్ అన్నారు. చందుర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆమె తనిఖీ చేశారు. ఆరోగ్య సేవలను, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రికార్డులు, రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు.ముఖ్యంగా మాతా శిశు ఆరోగ్య సేవలు. గర్భిణీ స్త్రీల ముందస్తు నమోదు, గర్భిణులకు అవసరమైన పరీక్షలు, ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రల పంపిణీ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.అలాగే నాన్ కమ్యూనికబుల్ డిసీజెస్ (విదిదీ) కార్యక్రమంలో భాగంగా ప్రజలందరికీ నిర్దేశిత లక్ష్యాల మేరకు స్క్రీనింగ్ నిర్వహించి, వ్యాధులు గుర్తించిన వారికి సకాలంలో చికిత్స అందిస్తూ నిరంతరం పరివేక్షణ చేయాలని ఆదేశించారు.టీబీ ముక్త్ భారత్ కార్యక్రమం కింద క్షయ వ్యాధి లక్షణాలున్న వారిని ముందుగానే గుర్తించి పరీక్షలు నిర్వహించాలని, వ్యాధి నిర్ధారణ అయిన వారికి వెంటనే చికిత్స ప్రారంభించి



చికిత్స పూర్తయ్యే వరకు పర్యవేక్షించాలని తెలిపారు.హెచ్ఐవీ/ఎయిడ్స్ నియంత్రణ కార్యక్రమంలో భాగంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ, అవసరమైన వారికి హెచ్ఐవీ పరీక్షలు నిర్వహించి, బాధితులకు క్రమం తప్పకుండా వైద్య సేవలు అందించాలని సూచించారు. జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమం కింద డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధుల నివారణకు పారిశుద్ధ్య కార్యక్రమాలు, దోమల నివారణ చర్యలు, యాంటీ లార్వల్ కార్యక్రమాలు చేపట్టాలని, ప్రతి మంగళవారం , శుక్రవారం డ్రై డే కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.ప్రభుత్వం అమలు చేస్తున్న అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను నిర్దేశించిన లక్ష్యాల మేరకు నాణ్యతతో అమలు చేయాలని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని డీఎంహెచ్ఓ సూచించారు.ఈ కార్యక్రమంలో చందుర్తి వైద్యాధికారి జీవన జ్యోతి, సిహెచ్ ఓ శశికళ

ఐదు రకాల పంటలు సాగు చేస్తూ.. ఆదర్శంగా నిలుస్తూ

పరిశీలించి అభినందించిన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్.

రుద్రంగి ప్రభాత వార్త

:రుద్రంగి మండలం మానాలలో ఉన్న నీటిని సద్వినియోగం చేసుకుంటూ ఐదు రకాల పంటలు సాగు చేస్తున్నా రైతుతూము గంగాధర్ విభిన్న రకాల పంటలు వేసి మంచి ఆదాయం వచ్చేలా ముందుకు సాగుతున్నారు. రైతు క్షేత్రస్థాయిలో జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించి రైతును అభినందించారు.రుద్రంగి మండలం మానాల గ్రామానికి చెందిన తూమ్ గంగాధర్ తన ఎకరం 20 గుంటల విస్తీర్ణంలో ఉన్న నీటిని సద్వినియోగం చేసుకుంటూ ఐదు రకాల పంటలు సాగు చేస్తున్నారు. పసుపు 20 గుంటలు, వెల్లుల్లి 10 గుంటలు, ఉల్లిగడ్డ 10 గుంటలు, మిర్చి 10 గుంటలు, కొత్తిమీర 10 గుంటల్లో సాగు చేస్తున్నారు. ఉన్న నీటిని పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకుంటూ ఆయా పంటలు సాగు చేస్తున్నారు.ఐదు రకాల పంటలు సాగు చేస్తున్నారు రైతుతూము గంగాధర్ వ్యవసాయ క్షేత్రాన్ని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మంగళవారం



పరిశీలించారు. ఈ సందర్భంగా పసుపు, వెల్లుల్లి ఇతర పంటలను పరిశీలించి పంట ఎన్ని రోజులకు కోతకు వస్తుంది ఎంత దిగుబడి వస్తుంది ఎక్కడ విక్రయిస్తారు ఎంత ఆదాయం వస్తుందో ఆరా తీశారు. పసుపు స్థానిక లేదా కోరుట్ల, మెట్ పల్లి, నిజామాబాద్ కేంద్రాలకు తరలించి అమ్ముతామని రైతు చెప్పారు. మిగతా పంటలకు స్థానికంగా మార్కెట్ సౌకర్యం ఉందని పేర్కొన్నారు.పరిశీలనలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా ప్రణాళిక శాఖ అధికారి సంపత్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి శరత్ బాబు, తహసీల్దార్ పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

30 ఏళ్ల నాటి పశువుల తొట్టి ధ్వంసం చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు

..ప్రభాత వార్త కోనరావుపేట

కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలో సుమారు 30 సంవత్సరాల క్రితం నిర్మించిన పశువుల నీటి తొట్టిని కొందరు వ్యక్తులు కూల్చివేయడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పశువుల దాహార్తిని తీర్చేందుకు ఉపయోగపడుతున్న తొట్టిని ధ్వంసం చేయడంపై గ్రామస్థులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో పశువులకు తాగునీరు అందించేందుకు గతంలో నిర్మించిన ఈ తొట్టిని కూల్చివేయడం వల్ల మూగజీవాలకు నీటి ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితి ఏర్పడిందని పేర్కొంటున్నారు. ప్రజా అవసరాల కోసం నిర్మించిన సౌకర్యాలను ధ్వంసం చేయడం సమంజసం కాదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ ఘటనపై గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎన్. రవి కోనరావుపేట ఎస్ఐకి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. పశువుల నీటి తొట్టిని ధ్వంసం చేసిన వారిని గుర్తించి విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని



ఫిర్యాదులో కోరారు.సర్పంచ్ మిర్యాల్ కార్ బాలాజీ ప్రభుత్వ ఆస్తి ధ్వంసం చేసిన వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ కు ఫిర్యాదు చేశారు.ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని తొట్టిని పునరుద్ధరించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ వెంట ఉపసర్పంచ్ వెలిశాల శ్రీనివాస్,తంగళపల్లి బుజ్జయ్య ఉన్నారు.

ఫిన్లాండ్ విద్యా పర్యటనకు చందుర్తి ప్రిన్సిపాల్ ఎంపిక

చందుర్తి: ప్రభాతవార్త

చందుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయలక్ష్మి తెలంగాణ ప్రభుత్వం ఎంపిక చేసిన 40 మంది బృందంలో ఫిన్లాండ్ విద్యా అధ్యయన పర్యటనకు ఎంపికయ్యారు. తెలంగాణ బోర్డ్ ఆఫ్ ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ తరఫున ఎంపికైన ఏకైక ప్రిన్సిపాల్‌గా గుర్తింపు పొందారు. ఐదు రోజుల పర్యటనలో భాగంగా తుర్కు, హెల్సింకి విశ్వవిద్యాలయాలను



సందర్శించి అక్కడి విద్యా ప్రమాణాలు, బోధనా పద్ధతులు, విద్యార్థుల నైపుణ్యాభివృద్ధిపై అధ్యయనం చేశారు. ఫిన్లాండ్‌లో పొందిన అనుభవాలను తెలంగాణ విద్యావ్యవస్థలో ప్రమాణాల మెరుగుదలకు వినియోగిస్తానని విజయలక్ష్మి తెలిపారు. ఆమెకు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేశారు.

కుల పెద్దలపై చర్యలు తీసుకోవాలి రజక సంఘం రాష్ట్ర అధ్యక్షులు సంపత్ డిమాండ్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలములోని రేపాక గ్రామ రజక కులానికి చెందిన లింగంపెల్లి నాగయ్యను కులం నుండి బహిష్కరించిన గ్రామ అధ్యక్షులు శ్రీనివాస్ మరియు కుల పెద్దలపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర అధ్యక్షులు పూసాల సంపత్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.సంఘానికి చెందిన 21గుంటల భూమిని శ్రీనివాస్ వాడుకుంటున్నాడని ప్రశ్నించినందుకు నాగయ్యను కుల బహిష్కరణ



చేయడం ఎంత వరకు సమంజసం అన్నారు.సమస్యలు తలెత్తి నప్పుడు రాజీ మార్గములో పరిష్కరించుకోవాలే తప్ప ఇలాంటి చర్యలకు పూనుకోవడం చట్ట రీత్యా నేరమని సూచించారు.కుల పెద్దలపై కఠిన చర్యలు చేపట్టి,ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా కుల పెద్దలు వ్యవహరించాలని సంపత్ డిమాండ్ చేశారు.

కేత్ బచావో అభియాన్ (సాగు భూముల సంరక్షణ) మరియు ఎల్‌నినో ప్రభావాలపై రైతులకు అవగాహన

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలంలోని మర్లపేట గ్రామంలో సాగు భూముల సంరక్షణ, ఎల్‌నినో ప్రభావాలు, వాతావరణ మార్పుల వల్ల వ్యవసాయ రంగంపై కలిగే ప్రభావాలు, రైతులు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై అవగాహన సమావేశం నిర్వహించారు.మండల తహశీల్దార్ మాట్లాడుతూ ఎల్‌నినో పరిస్థితుల వల్ల కొత్త బోర్లు వేయకూడదని, నీటిని, విద్యుత్తును ఆదా చేయాలని రైతులను కోరారు. ఎంపిడిఓ శ్రీధర్ మాట్లాడుతూ ఇంటింటికి ఇంకుడు గుంతలు తవ్వుకోవాలని సూచించారు.నీటి పారుదల శాఖ ఏఈఈ మాట్లాడుతూ చెరువులలో నీరు తక్కువ ఉన్నందున, మిడ్ మానేరు లో ఉన్న నీరు తాగు నీటికి వినియోగించేది ఉన్నందున, రైతులు తక్కువ కాలపరిమితి, తక్కువ నీటితో పండే పంటలు వేసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో తహశీల్దార్ షరీఫుద్దిన్ , మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీధర్ , మండల వ్యవసాయ అధికారి ప్రణీత, నీటి పారుదల శాఖ ఏఈఈ ప్రణీత్ , వ్యవసాయ విస్తరణ అధికారి జు హరీష్, గ్రామ కార్యదర్శి, రైతులు పాల్గొన్నారు.

వార్డుల అభివృద్ధికి రూ.4.20 కోట్లతో పనులు

వేములవాడ ప్రభాతవార్త:



ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సహకారంతో పట్టణంలోని వార్డుల్లో మౌలిక వసతుల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు తెలిపారు. 15వ వార్డు సంతోష్‌నగర్, 4వ వార్డు జంబిగద్దె ప్రాంతాల్లో నూతనంగా చేపట్టనున్న సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు.పట్టణంలోని వివిధ వార్డుల అభివృద్ధికి సుమారు రూ.4.20 కోట్లతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, పనులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ తోట రాజు, టీఓ అన్వేష్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

బ్యాంకులో విద్యార్థుల ప్రత్యక్ష పాఠం



ప్రభాత వార్త కోనరావుపేట

జడ్పీహెచ్ఎస్ కనగర్తి పాఠశాల విద్యార్థులు సోషల్ టీచర్ ఎ. కనకయ్య గారి ఆధ్వర్యంలో, గోలి రాధాకిషన్ తో కలిసి కనగర్తి బ్యాంక్ ఆఫ్ బరోడా శాఖను సందర్శించారు.“డబ్బు, బ్యాంకింగ్“ అనే అంశంపై విద్యార్థులకు ప్రత్యక్షంగా అవగాహన కల్పించేందుకు ఈ క్షేత్ర పర్యటననిర్వహించారు.బ్రాంచ్ మేనేజర్ రోహన్ కార్తీక్ విద్యార్థుల సందేహాలను నివృత్తి చేస్తూ బ్యాంకు పనితీరు, పొదుపు, ఖాతాలు, డిజిటల్ లావాదేవీల గురించి వివరించారు.ఈ సందర్భంగా సోషల్ టీచర్ కనకయ్య గారి ఎఫెక్టివ్ టీచింగ్ ను హెచ్ఎం గారు, సిబ్బందిఅభినందించారు.

సార్ ప్రక్రియపై కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోంది

ప్రభాత వార్త కోనరావుపేట ఓటర్ల జాబితా నుంచి 13.5 కోట్ల ఓట్లను తొలగించారంటూ కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ, ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారం కేవలం రాజకీయ లబ్ధి కోసమేనని బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్, మాజీ మండల అధ్యక్షులు గొట్టే రాంచంద్రం అన్నారు ఇది ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ఎలక్షన్ కమిషన్ చేపట్టిన ఓటర్ల జాబితా ప్రక్షాళన ప్రక్రియ అని స్పష్టం చేశారు. దొంగ ఓట్లను ఏరివేయడాన్ని ప్రతిపక్షాలు ఓట్లు మాయమయ్యాయని చిత్రీకరిస్తూ సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలుచేస్తున్నాయని విమర్శించారు. గత 22 ఏళ్ల కాలంలో దేశవ్యాప్తంగా మరణించిన దాదాపు 2.8 కోట్ల మంది వివరాలు ఓటర్ల జాబితాలో అలాగే ఉండిపోయాయన్నారు వారి పేర్లు తొలగించకపోతే చనిపోయిన వారు వచ్చి ఓట్లు వేస్తారా అనిఅన్నారు

ఇంటికో ఇంకుడు గుంత.. ప్రతి పొలానికీ కుంట

జలసిరి'తో ప్రతి వర్షపు చుక్కనూ ఒడిసి పట్టాలి
జిల్లా కలెక్టర్, చిత్రా మిశ్రా.ఇంకుడు గుంతల పరిశీలన

కరీంనగర్,ప్రభాతవార్త

ప్రతినిధి :ప్రతి ఇంటికీ ఇంకుడు గుంత, ప్రతి పొలానికీ పంటకుంట తవ్వడం ద్వారా భవిష్యత్తులో నీటి ఎద్దడిని నివారించవచ్చని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా సూచించారు. జలసిరి కార్యక్రమం ద్వారా ప్రతి నీటి చుక్కను ఒడిసి పట్టాలని అధికారులను ఆదేశించారు. కొత్తపల్లి మండలంలోని బద్దిపల్లిలో బిబి జి రాంజీ కార్యక్రమం ద్వారా నిర్మించిన కమ్యూనిటీ వ్యవసాయ ఇంకుడు గుంతను, నాగుల మల్యాల గ్రామంలో రైతు ఎడ్ల లత పొలం వద్ద నిర్మించిన పంట కుంటను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూగర్భ జలాల పెంపుదల, నీటి సంరక్షణ ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం జలసిరి కార్యక్రమాన్ని ప్రారంభించిందని తెలిపారు. జిల్లాలో ఈ కార్యక్రమం కింద గుంతల నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని అన్నారు. వర్షపు నీటిని ఒడిసిపట్టి భూగర్భ జలాలను పెంచడం ద్వారా భవిష్యత్తులో నీటి కరువు రాకుండా చూడవచ్చని అన్నారు. ఇందులో భాగంగా జిల్లాలో ఇండ్ల వద్ద ఇంకుడు గుంతలు, పంట పొలాల వద్ద పంట కుంటలు, ప్రభుత్వ భూముల్లో కమ్యూనిటీ వ్యవసాయ ఇంకుడు గుంతల నిర్మాణం శరవేగంగా సాగుతోందని తెలిపారు. బిబి జి రాంజీ కార్యక్రమం ద్వారా ఈ పనులు చేపడుతూ గ్రామీణ ప్రాంతాల్లో కూలీలకు పెద్ద ఎత్తున ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు. జలసిరి ద్వారా నీటి వనరులు పెంపొందించేందుకు, రైతులకు మరింత మేలు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఎల్ నినో నేపథ్యంలో జలసిరి కార్యక్రమం ద్వారా ఇంకుడు గుంతలు, పంట కుంటలు, బోరు బావుల రీఛార్జి పనులను చేపట్టామని, వీటిని నిర్మించుకునేందుకు రైతులు, ప్రజలు పెద్ద ఎత్తున ముందుకు రావాలని సూచించారు. సర్పంచులు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమం పై గ్రామస్తులకు విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు. గ్రామాల్లో నిర్మించే



కమ్యూనిటీ ఇంకుడు గుంతల్లో చేపల పెంపకాన్ని కూడా ప్రోత్సహిస్తామని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శ కొత్తపల్లి మండలం ఆసిఫ్ నగర్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సందర్శించారు. సిబ్బంది వివరాలు, వైద్య సేవలు, మందుల లభ్యతను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు కేంద్రానికి వస్తున్న రోగుల సంఖ్య, ఆరోగ్య పరీక్షల గురించి వైద్య సిబ్బందిని ప్రశ్నించారు. గ్రామస్తులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. తెలంగాణ మోడల్ స్కూల్, కేజీబీవీ సందర్శ కొత్తపల్లి మండలం ఎలగందుల గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్, కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయాన్ని కలెక్టర్ సందర్శించారు. పాఠశాలలో విద్యా ప్రమాణాలు, బాలికలకు కల్పిస్తున్న వసతులు, భోజన సదుపాయం తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. పక్కాభవనాలకు భూ కేటాయింపులు పూర్తి చేయాలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఇతర ప్రభుత్వ భవనాల నిర్మాణానికి పెండింగ్లో ఉన్న భూ సమస్యలను పరిష్కరించి భూ కేటాయింపు ప్రక్రియను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆర్డీవో, తహసిల్దార్, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో ఈ ప్రక్రియను వారం రోజుల్లోగా పూర్తి చేయాలని అన్నారు. అదేవిధంగా ఎలగందల్ మోడల్ స్కూల్, కేజీబీవీల్లో శానిటేషన్ మెరుగుపరచాలని అన్నారు. విద్యార్థుల కోసం కావలసిన అవసరాలు, సౌకర్యాలు, అవసరమైన మరమ్మతులకు సంబంధించి నివేదిక సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ఎంపీడీవో శ్రీనివాస్, ఎం ఏ ఓ సంతోష్, మండల ప్రత్యేక అధికారి రణధీర్ కుమార్, హార్టికల్చర్ ఆఫీసర్ స్వాతి, ఇంజనీర్ స్పందన, విద్యాశాఖ కోఆర్డినేటర్ మిల్కూరి శ్రీనివాస్, ఎంఏవో ఆనందం, ప్రిన్సిపాల్ లు రమాదేవి, కే శ్రీనివాస్, సర్పంచులు శ్రీనివాస్, అంజయ్య, చంద్రకళ, నిమ్మల అంజయ్య తదితరులు పాల్గొన్నారు

మహోజ్వల సాంస్కృతిక వారసత్వమే మన అస్తిత్వం

సామాజిక సమరసత దక్షి ణ ప్రాంత బాధ్యులు అప్పాల ప్రసాద్

కొత్తపల్లి ,ప్రభాతవార్త

వందేమాతర గీతం 150 ఏళ్ల స్వార్థ శత జయంతి ఉత్సవాల లో భాగంగా ప్రజ్ఞా భారతి కరీంనగర్ ఆధ్వర్యంలో స్థానిక రేకుర్తి లోని ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ లో నిర్వహించిన యువతరానికి నిత్య ప్రేరణా పథం 150 ఏళ్ల వందేమాతర గీతం" అనే అంశంపై ముఖ్య వక్తగా విచ్చేసిన సామాజిక సమరసత దక్షి ణ ప్రాంత బాధ్యులు అప్పాల ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నో వేల సంవత్సరాల ప్రాచీన సాంస్కృతిక చరిత్ర కలిగినటువంటిది భారతదేశమని ప్రపంచంలో అత్యంత ప్రాచీనమైన సాంస్కృతిక వికాసము సాంస్కృతిక చైతన్యం ఈ దేశపు ఆస్తి అని వేల సంవత్సరాలుగా ఈ దేశ సాంస్కృతిక మూలాలను విచ్ఛిన్నం చేయాలని చూస్తున్న విదేశీ కుట్రలను భరతమాత ఎప్పటికప్పుడు ఛేదిస్తూ తన అస్తిత్వాన్ని నిలుపుకుంటుందని వారు పేర్కొన్నారు..ఈ దేశంలో చెట్టు పుట్ట గుట్ట ప్రతిదీ పవిత్రమేనని రాయిలో రప్పలో చెట్టులో పుట్టలో ప్రతి దానిలో కూడా భగవంతుని దర్శించే అద్భుత మానవీయ వికాసం ఈ దేశానికి ఆత్మ అని వారు తెలిపారు..విదేశీ కుట్రల ఫలితంగా విచ్ఛిన్నకర శక్తుల ఫలితంగా ఈ దేశాన్ని విడగొట్టాలని ముక్కలు చేయాలని ఎన్నో ప్రయత్నాలు అనాదిగా జరుగుతున్నాయని తాత్కాలికంగా ఆ ప్రయత్నాలు ఫలించినట్టు కనిపిస్తాయని కానీ భారతీయ ఆత్మ నిరంతరం తన అస్తిత్వాన్ని నిలబెట్టుకుంటూ ముందుకు సాగుతుందని ఈ దేశం మీద ఎన్ని కుట్రలు సాగిన అవి చెల్లవని వారు పేర్కొన్నారు..భరతమాత పేరు తలుచుకుంటేనే ఒళ్ళు పులకరిస్తుందని అమ్మవారి సేవకై అణువణువు తపిస్తుందని అది ఈ మట్టిలోని మహిమ అని వారు తెలిపారు.. ఇందువల్లనే ఆనాటి నుంచి నేటి వరకు దేశ ప్రజల మధ్య చిచ్చుపెట్టి విడగొట్టాలనే ప్రయత్నాన్ని దేశమాత



ఎక్కడికక్కడ అడ్డుకున్నదని, భవిష్యత్తులో కూడా అడ్డుకుంటుందని దీనికంతటికీ కారణం మన మహోత్సవాలమైన సాంస్కృతిక వారసత్వ అస్తిత్వమేనని వారు తెలిపారు.ఈ అమోఘమైన సాంస్కృతిక వారసత్వ సంపద బంకించంద్రుని వందేమాతర గీతంగా రూపుదిద్దుకొని స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రతి భారతీయుని గుండెను రగిలించిన ఉద్యమ గీతం గా మారిందని వారు పేర్కొన్నారు..సుభాష్ చంద్రబోస్ ను ఆజాద్ హింద్ ఫౌజ్ స్థాపించే దిశగా ఈ గీతం ప్రేరేపణ చేసిందని, ఎందరో దేశభక్తులకు స్వాతంత్రోద్యమకారులకు వందేమాతర గీతం తారక మంత్రమై నిలిచిందని వారు పేర్కొన్నారు ఈ ఘనమైన వారసత్వ సంపదకు మనం వారసులమని గర్వంగా చెప్పుకోవాలని అందుకోసమే వందేమాతర పూర్తి గీతాన్ని నిరంతరం ఆలపిస్తూ ఆ భావాన్ని నరనరాన జీర్ణించుకోవాలని యువతకు వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వందేమాతర గీతం స్వార్ధశత జయంతి ఉత్సవ చైర్మన్ డాక్టర్ ఎడవల్లి విజయేంద్ర రెడ్డి, డాక్టర్ ఎల్. రాజభాస్కర్ రెడ్డి, సిఎ.డి.నిరంజనాచారి, ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ చైర్మన్ కొత్త సతీష్ రెడ్డి, ప్రజ్ఞాభారతి జిల్లా అధ్యక్షులు సముద్రాల నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి మందల నగేష్ రెడ్డి, జె.సత్యనారాయణ రెడ్డి, గాజుల రవీందర్, వెచ్చ మురళి, డి శ్రీనివాస్, ఎలగందుల సత్యనారాయణ, ఢిల్లీ డిఫెన్స్ అకాడమీ ప్రిన్సిపాల్ కొట్టె చంద్రశేఖర్, 2000 మందికి పైగా సైనిక విద్యార్థులు పాల్గొన్నారు.

సివిల్ సప్లైస్ కార్యాలయంలో విజిలెన్స్ తనిఖీలు

బాధితుడి ఫిర్యాదుతో ఆకస్మిక తనిఖీలు కీలక దస్త్రాలు స్వాధీనం.

కరీంనగర్, ప్రభాతవార్త

: జిల్లా పౌరసరఫరాల శాఖ కార్యాలయంలో మంగళవారం విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం చర్చనీయాంశంగా మారింది. ఓ బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు అధికారులు రంగంలోకి దిగి కార్యాలయంలో విస్తృతంగా సోదాలు చేపట్టారు.సీఐ పండరి నేతృత్వంలోని ప్రత్యేక బృందం ఈ తనిఖీల్లో పాల్గొంది.ఫిర్యాదుతో రంగంలోకి విజిలెన్స్ బృందంఒ బాధితుడి నుంచి అందిన ఫిర్యాదును పరిగణనలోకి తీసుకున్న విజిలెన్స్ అధికారులు పౌరసరఫరాల శాఖ కార్యాలయానికి చేరుకుని ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. కార్యాలయంలోని వివిధ విభాగాల్లో అందుబాటులో ఉన్న రికార్డులు, కీలక దస్త్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఫిర్యాదులో పేర్కొన్న అంశాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించే దిశగా అధికారులు చర్యలు చేపట్టినట్లు తెలిసింది.కీలక రికార్డులు స్వాధీనంతనిఖీల్లో భాగంగా పలు కీలక దస్త్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత రికార్డులను పరిశీలించడంతో పాటు, అవసరమైన సమాచారాన్ని కార్యాలయ సిబ్బంది, సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులోని అంశాలకు,



కార్యాలయంలోని రికార్డులకు మధ్య ఉన్న సంబంధాన్ని పరిశీలించే దిశగా తనిఖీలు సాగినట్లు సమాచారం. అయితే ఫిర్యాదులోని ఆరోపణలకు సంబంధించి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక నిర్ధారణ వెలువడలేదు.విచారణ అనంతరమే స్పష్టతనిఖీలు పూర్తయిన అనంతరం డీఎస్పీ వెంకటేశం సోదాలకు సంబంధించిన పూర్తి వివరాలను, స్వాధీనం చేసుకున్న దస్త్రాలను పరిశీలించిన తర్వాత వెల్లడిస్తామని తెలిపారు. తదుపరి విచారణలో మరిన్ని వివరాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది. విజిలెన్స్ అధికారుల ఆకస్మిక తనిఖీలతో పౌరసరఫరాల శాఖ కార్యాలయంలో కొంతసేపు సందడి నెలకొనగా, ఈ సోదాల వెనుక ఉన్న పూర్తి కారణాలు, ఫిర్యాదులోని అంశాలపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

శ్రీనివాస్ నగర్ గ్రామానికి రోడ్డు సౌకర్యం కల్పిస్తాం

ఎన్.హెచ్.563 , పిడి భరద్వాజ్..

మానకొండూర్, ప్రభాతవార్త :



మానకొండూరు మండలంలోని శ్రీనివాస్ నగర్ గ్రామ గ్రామంలోని ఎన్ హెచ్ 563 జాతీయ రహదారి ని పిడి భరద్వాజ్ మంగళవారం పరిశీలించారు. శ్రీనివాస్ నగర్ గ్రామ సర్పంచ్ ఎరుకల శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ మేకల మహేందర్, గ్రామస్తులు కలిసి ప్రజా సమస్యలపై ఎన్.హెచ్.563 పిడి భరద్వాజ్ కు ఇటీవల వినతి పత్రం అందజేశారు. దీంతో పిడి భరద్వాజ్ జాతీయ రహదారిని పరిశీలించి జాతీయ రహదారి శ్రీనివాస్ నగర్ కు అండర్పాస్ రోడ్డు నిర్మాణం కోసం తమ వంతు కృషి చేస్తాను హామీ ఇచ్చారు. అధికారి వెంట గ్రామ సర్పంచ్ గ్రామస్తులు పాల్గొన్నారు

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్టు



కొత్తపల్లి, ప్రభాతవార్త

కరీంనగర్ రేకుర్తి కి చెందిన మహమ్మద్ మున్న , మహమ్మద్ షారుక్ లు గత కొంతకాలంగా మహారాష్ట్ర తోపాటు ఇతర రాష్ట్రాల నుండి గంజాయిని తక్కువ ధరకు కొని కరీంనగర్ తీసుకు వచ్చి, చిన్న చిన్న ప్యాకెట్ల రూపంలో గంజాయి సేవిస్తున్న విద్యార్థులకు, ఇతరులకు అమ్ముతూ అక్రమార్జన చేస్తున్నారు. ఇదే క్రమంలో 15 రోజుల క్రితం మహారాష్ట్రలోని నాగపూర్ కి వెళ్లి గుర్తుతెలియని వ్యక్తుల వద్ద కిలో 20 వేల రూపాయల చొప్పున 2.2 కిలోల గంజాయి కొని, రేకుర్తికి తీసుకువచ్చి చిన్నచిన్న ప్యాకెట్లుగా తయారుచేసి కిలో గంజాయికి 50వేల రూపాయల చొప్పున అమ్మడానికి సిద్ధం చేసి గంజాయిని తీసుకొని రేకుర్తిలోని సమ్మక్క గద్దెల వద్ద కెనాల్ వద్ద అమ్మకానికి ప్రయత్నిస్తుండగా కొత్తపల్లి పోలీసుల కంటపడగా పోలీసులను పారిపోవడానికి ప్రయత్నించారు. అనుమానం వచ్చి వారిని పట్టుకుని, విచారించగా సంచిలో ఉన్న రెండు కిలోల గంజాయిని పట్టుకున్నారు. తదుపరి పంచుల సమక్షం లో పంచనామా నిర్వహించి వారి వద్ద నుండి గంజాయి సెల్ ఫోన్లు సీజ్ చేసి, కొత్తపల్లి పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు కొత్తపల్లి సీఐ బిల్లా కోటేశ్వర్ తెలిపినారు. గంజాయి విక్రయిస్తున్న వ్యక్తులను పట్టుకున్న ఎస్ఐ సాంబమూర్తిని హెడ్ కానిస్టేబుల్ హరి కేశవ్, పరశురాములు కానిస్టేబుల్ శ్రీనాథ్, వెంకటేష్, శ్రీనివాస్, శివ లను సిఐ అభినందించారు

ప్రభుత్వ పాఠశాలలో బోర్ మోటర్ కోసం ఎమ్మెల్యేకు వినతిపత్రం



బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయినపల్లి మండలం గుండనపల్లి లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు తాగునీటికి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ను గుండనపల్లి సర్పంచ్ కొప్పుల లావణ్య నాగేష్ కలిసి పాఠశాలకు బోరు మోటర్ తో పాటు పైప్ లైన్ మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి త్వరలోనే సమస్య పరిష్కరించేలా కృషి చేస్తానని తెలిపినట్లు సర్పంచ్ కొప్పుల లావణ్య నగేష్ తెలిపారు వినతిపత్రం ఇచ్చిన వారిలో గ్రామస్తులు రాధ అనిల్,కల్లూరి మోహన్ లు ఉన్నారు

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు చేపట్టాలి

ఎన్.హెచ్ తో పాటు అన్ని రహదారులపై ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి ప్రమాదాలకు దారితీస్తున్న కారణాలను విశ్లేషించాలి

గత మూడు నెలల ప్రమాదాలపై సమగ్ర విశ్లేషణతో వచ్చే వారం నివేదిక సమర్పించాలి

రోడ్డు భద్రత పనులకు అవసరమైన నిధుల అంచనాలు సిద్ధం చేయాలి

మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగమే ప్రమాదాలకు ప్రధాన కారణాలు

రోడ్డు ప్రమాద బాధితులకు సత్వర వైద్యఐ సేవలందించేందుకు ఎన్‌హెచ్‌ఏఐ ఆధ్వర్యంలో అంబులెన్స్ ప్రారంభం..

రోడ్డు భద్రత ప్రమాణాల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్





జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన అన్ని భద్రతా చర్యలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారులతో పాటు ఇతర రహదారులపై ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి, ప్రమాదాలకు దారితీస్తున్న కారణాలను విశ్లేషించి వాటి నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా రోడ్డు భద్రత కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా గత సమావేశం లో తీసుకున్న నిర్ణయాల అమలు, సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం చేపట్టాల్సిన చర్యలు, జాతీయ రహదారులపై రోడ్డు భద్రత మెరుగుదల పనుల పురోగతిపై సమీక్షించారు.జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ, జిల్లాలో సుమారు 600 కిలోమీటర్ల మేర రహదారులు ఉన్నాయని, వీటి పై గత నెల రోజుల్లో ఎన్ని ప్రమాదాలు జరిగాయి, ఏయే ప్రాంతాల్లో ఎక్కువగా ప్రమాదాలు చోటుచేసుకున్నాయి అనే వివరాలతో సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారులతో పాటు రాష్ట్ర రహదారులు, ఇతర రహదారులపై ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి, ప్రమాదాలకు కారణమవుతున్న అంశాలను విశ్లేషించాలన్నారు.ఇక పై జిల్లాలో ఎక్కడైనా రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే పోలీసు, జాతీయ రహదారుల సంస్థ, ఆర్ బి, పంచాయతీరాజ్ శాఖల అధికారులు సమన్వయం తో ప్రమాద స్థలాన్ని క్షేత్రస్థాయిలో సందర్శించాలని సూచించారు. ప్రమాదం జరగడానికి గల అసలు కారణాలను గుర్తించి, భవిష్యత్తు లో అదే ప్రాంతంలో మరో ప్రమాదం జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో స్పష్టమైన సూచనలతో నివేదిక రూపొందించాలని ఆదేశించారు.వచ్చే వారం, 10 రోజులలో మరోసారి రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహిస్తామని, అప్పటి లోగా ఆర్ బి, పంచాయతీరాజ్ శాఖల అధికారులు గత మూడు నెలల్లో జరిగిన రోడ్డు ప్రమాదాలపై సమగ్ర విశ్లేషణ నివేదిక సమర్పించాలని తెలిపారు. ప్రమాద ప్రాంతాల్లో చెట్ల కొమ్మలను తొలగించడం, అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు, రంబుల్ స్ట్రిప్స్, వేగ సూచిక బోర్డులు, హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయడం వంటి చర్యలను గుర్తించి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు.రోడ్డు భద్రత మెరుగుదల పనులకు అవసరమైన నిధుల అంచనాలను వెంటనే రూపొందించి, పనులు చేపట్టేందుకు ప్రతిపాదనలు సమర్పించాలని సూచించారు. జిల్లాలో జరిగే ప్రమాదాల్లో దాదాపు సగం జాతీయ రహదారులపైనే చోటుచేసుకుంటున్న నేపథ్యంలో ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.రోడ్డు ప్రమాదాల నివారణలో నిర్లక్ష్యం వహించకుండా అన్ని శాఖలు బాధ్యతాయుతంగా పనిచేయాలని, జాతీయ రహదారులపై తక్షణ చర్యలు చేపట్టకపోతే ఈ అంశాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి, బాధ్యతారాహిత్యంగా వ్యవహరించే వారిపై చర్యలు తీసుకునేలా చూస్తామని కలెక్టర్ హెచ్చరించారు.జాతీయ రహదారుల పై తాత్కాలిక మెరుగుదల పనులుజాతీయ రహదారుల పై నిర్వహణ, స్వల్పకాలిక మెరుగుదల పనులకు సంబంధించి టెండర్ ముగిసినందున త్వరలోనే నిర్వహణ పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ పనులను వేగవంతంగా చేపట్టి రహదారులపై ప్రయాణం సురక్షితంగా ఉండేలా చూడాలని కలెక్టర్ సూచించారు.ఈ పనుల్లో భాగంగా రహదారులపై రాత్రివేళల్లో కూడా స్పష్టంగా కనిపించేలా రిట్రో రిఫ్లెక్టివ్ హెచ్చరిక, తప్పనిసరి, సమాచార సూచిక బోర్డులు ఏర్పాటు చేయనున్నారు. మలు లోపుల వద్ద చెవ్రాన్ మార్కర్లు, అడ్డంకులు, ప్రమాద సూచిక మార్కర్లు, రిఫ్లెక్టివ్ బ్యాండ్లతో కూడిన రోడ్ డెలినేటర్లు ఏర్పాటు చేయనున్నారు.అదేవిధంగా థర్మోప్లాస్టిక్ పెయింటింగ్ తో లేన్ మార్కింగ్‌లు, సెంటర్ లైన్లు, రోడ్డు అంచుల గుర్తులు, ట్రాన్స్‌వర్స్ మార్కింగ్‌లు వేయడంతో పాటు వాహనదారులకు రాత్రి వేళల్లో రహదారి స్పష్టంగా కనిపించేలా రిఫ్లెక్టివ్ రోడ్ స్టడ్స్ ఏర్పాటు చేయనున్నారు.వేగ నియంత్రణకు ప్రత్యేక చర్యలు.ప్రమాదాలు జరిగే ప్రాంతాలు, బ్లాక్ స్పాట్లు, మలుపుల వద్ద వాహనాల వేగాన్ని నియంత్రించేందుకు అవసరమైన చోట స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని తెలిపారు. 5, 10, 15 మిల్లీమీటర్ల ప్రొఫైల్ తో స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు, గుర్తించిన ప్రాంతాల్లో సోలార్ ఆధారిత ఎల్ఈడీ బ్లింకర్ల ఏర్పాటు చేపట్టనున్నట్లు వివరించారు.ప్రమాద ప్రాంతాల్లో, బ్లాక్ స్పాట్ల వద్ద రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేయడంతో పాటు కొండగట్టు వద్ద ప్రమాదకర మలుపుల ప్రాంతాల్లో రంబుల్ స్ట్రిప్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాహనదారులు ముందుగానే అప్రమత్తమయ్యేలా హెచ్చరిక బోర్డులు, రిఫ్లెక్టర్లు ఏర్పాటు చేయాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు, రవాణా, జాతీయ రహదారుల అధికారులు సమన్వయంతో పనిచేయాలని, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్, సీట్‌బెల్ట్ ధరించకపోవడం వంటి నిబంధనల ఉల్లంఘనలపై నిరంతర తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.జాతీయ రహదారుల వెంట ఆక్రమణలను తొలగించడం, అనధికార పార్కింగ్‌ను నియంత్రించడం, నిఘా, పెట్రోలింగ్ వ్యవస్థను బలోపేతం చేయాలని తెలిపారు. విద్యాసంస్థలు, ఆసుపత్రులు, రద్దీ కూడళ్ల వద్ద ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాల అమలులో భాగంగా చేపట్టిన పనులన్నింటినీ నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని, ప్రతి 15 రోజులకు ఒకసారి రవాణా శాఖ, పోలీసు శాఖ, ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు సమావేశమై పురోగతిని సమీక్షించాలని కలెక్టర్ ఆదేశించారు.ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగం కారణంగా ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల్లో ఎక్కువగా గాయపడుతున్నారని, తలకు గాయాలు కావడం వల్ల మరణాల సంఖ్య పెరుగుతోందని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు, అతివేగ నియంత్రణ చర్యలను మరింత విస్తృతంగా చేపడుతున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలను సమర్థవంతంగా గుర్తించి నియంత్రించేందుకు ఏఐ ఆధారిత కెమెరాల ఏర్పాటు అవసరమని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో ఈ కెమెరాలను ఏర్పాటు చేయడం ద్వారా వాహనాల రాకపోకలను నిరంతరం పర్యవేక్షించడంతో పాటు నిబంధనలను ఉల్లంఘించే వాహనాలను గుర్తించి ఈచలాన్లు జారీ చేసే అవకాశం ఉంటుందని వివరించారు.అదేవిధంగా ట్రాఫిక్ విధులు నిర్వహించే సిబ్బందికి భద్రతా జాకెట్లు, బారికేడ్లు, హైబ్రిడ్ కెమెరాలు, హెల్మెట్లు అందుబాటులో ఉండేలా చూడాలని సూచించారు. ఎత్తైన ప్రదేశాల్లో ఏర్పాటు చేసే కెమెరాల ద్వారా రహదారులపై పక్షి దృష్టితో (బర్డ్ ఐ వ్యూ) విస్తృత ప్రాంతాన్ని పర్యవేక్షించి ట్రాఫిక్ ఉల్లంఘనలను మెరుగ్గా గుర్తించవచ్చని తెలిపారు. అనంతరం జాతీయ రహదారులపై జరిగే రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు సకాలంలో వైద్య సహాయం అందించేందుకు ఎన్‌హెచ్‌ఏఐ ఆధ్వర్యంలో అంబులెన్స్ సేవలను ప్రారంభించారు. ప్రమాదం జరిగిన వెంటనే బాధితులను సమీప ఆసుపత్రులకు తరలించి ప్రాణాలను కాపాడేలా అత్యవసర స్పందన వ్యవస్థను సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.జాతీయ రహదారులపై ఏవైనా సమస్యలు, అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు ఎన్‌హెచ్‌ఏఐ టోల్ ఫ్రీ నంబర్ 1033కు సమాచారం అందించాలని అధికారులు తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎన్. ప్రసునాంభా, ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు,

---

విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి

విషాదంలోనూ నేత్రదానం చేసిన కుటుంబ సభ్యులు!

సారంగాపూర్ ప్రభాత వార్త: జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం దోనూరు గ్రామానికి చెందిన సందుగు ధర్మయ్య విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. ఈ విషాద ఘటనలోనూ ఆయన కుమార్తె మానవత్వాన్ని చాటు కుంటూ తండ్రి నేత్రాలను దానం చేసేందుకు ముందుకు వచ్చారు.వివరాల్లోకి వెళితే.. భీమారెడ్డిగూడెం గ్రామానికి చెందిన మైనేని ప్రమీలకు తండ్రి అయిన ధర్మయ్య, కుటుంబ సభ్యులు ఎవరూ లేకపోవడంతో అప్పుడప్పుడు కుమార్తె ఇంటికి వచ్చి ఉంటూ వెళ్లేవాడు. ఈ క్రమంలో నవంబర్ 2న దోనూరు గ్రామం నుంచి కుమార్తె ఇంటికి వచ్చాడు. అదే రోజు మధ్యాహ్నం సుమారు 2:30 గంటల సమయంలో అల్లుడు నరేష్‌తో కలిసి వ్యవసాయ పొలానికి నీరు పెట్టేందుకు వెళ్లాడు. ఈ క్రమంలో మధ్యాహ్నం 3 గంటల ప్రాంతంలో వ్యవసాయ మోటార్ ఆన్ చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి కిందపడిపోయాడు.వెంటనే అల్లుడు నరేష్ ఫోన్ ద్వారా ప్రమీలకు సమాచారం అందించడంతో ఆమె హుటాహుటిన పొలం వద్దకు చేరుకుంది. అప్పటికే తండ్రి ధర్మయ్య మృతి చెందినట్లు గుర్తించారు. ఈ ఘటనపై తనకు ఎలాంటి అనుమానాలు లేవని కుమార్తె తెలిపింది.విషాదంలోనూ మానవత్వం..తండ్రి మరణంతో పుట్టెడు దుఃఖంలో ఉన్నప్పటికీ ప్రమీల తీసుకున్న నిర్ణయం పలువురి ప్రశంసలు అందుకుంది. తన తండ్రి నేత్రాలను ఇతరులకు చూపునిచ్చేందుకు ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రికి దానం చేసేందుకు ముందుకు వచ్చారు. తన తండ్రి మరణించినా ఆయన కళ్ల ద్వారా మరికొందరి జీవితాల్లో వెలుగులు నింపాలనే ఆమె నిర్ణయం మానవత్వానికి నిదర్శనంగా నిలిచింది. ఈ నేత్రదాన కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాస్, సారంగాపూర్ హెడ్ కానిస్టేబుల్ సురేష్ పాల్గొన్నారు.



జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆదేశాల మేరకు బాలుడి నీ పెంపుడు తల్లిదండ్రులకు అప్పగింత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల జిల్లాలో దత్తత తీసుకుని పెంచుకుంటున్న బాలుడికి సంబంధించి హైకోర్టు జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను పాటిస్తూ, జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ ఆదేశాల మేరకు బాలుడిని పెంపుడు తల్లిదండ్రులకు అధికారికంగా అప్పగించినట్లు జిల్లా యంత్రాంగం తెలిపింది.హైకోర్టు ఉత్తర్వులు వెలువడిన వెంటనే చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ద్వారా అవసరమైన న్యాయ,పరిపాలనాపరమైన ప్రక్రియలన్నింటినీ వేగవంతంగా పూర్తి చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ సూచనల మేరకు సోమవారం రాత్రి వేళ సీడబ్ల్యూసీ సమక్షంలో అధికారుల బృందం సదరు బాలుడిని పెంపుడు తల్లిదండ్రులకు సురక్షితంగా అప్పగించింది.న్యాయస్థాన ఆదేశాలు,చట్టపరమైన నిబంధనలకు కట్టుబడి అన్ని చర్యలను నిష్పక్షపాతంగా,సక్రమంగా పూర్తి చేయడం జరిగిందని జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ ఎ.భాస్కర్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.